# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక

ప్రచురణ:కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 03 సంచిక : 339 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08, ఆదివారం 25-01-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,




కాంగ్రెస్ పై ఫైర్.. జీవన్ రెడ్డికి ఎంపీ అరవింద్ సపోర్ట్ 2లో



రెడ్ బుక్‌లో జనసేన నేతల పేర్లు: శైలజానాథ్

## పార్టీలో చేరికలపై అధిష్ఠానానిదే తుది నిర్ణయం



- టీడీపీలో కోవర్టుల కలకలం.. చింతమనేని వ్యాఖ్యలతో రచ్చ
- ఏలూరు జిల్లా కూటమిలో కోవర్టులున్నారన్న చింతమనేని
- ఆయన వ్యాఖ్యలపై మంత్రి పార్థసారథి బహిరంగంగా స్పందన
- దెందులూరు నియోజకవర్గంలోని నేతల చేరికపైనే చింతమనేని అసంతృప్తి

తెలుగుదేశం పార్టీలో అంతర్గత విభేదాలు మరోసారి బయటపడ్డాయి. కూటమి పార్టీల్లో కోవర్టులున్నారంటూ మిగతా 2లో

పాఠశాలల్లో మౌలిక వసతులు, విద్యా వ్యవస్థలో లోకేశ్ మార్పులను కొనియాడిన జనసేనాని

ఐటీ రంగంలో ఉద్యోగాల కల్పనకు లోకేశ్ చేస్తున్న కృషిపై పవన్ హర్షం

దేశంలో ధర్మంపై దాడులు జరిగినప్పుడు.. ధర్మ వ్యతిరేక కార్యకలాపాలు జరిగినప్పుడు ధర్మం పక్షాన నిలిచిన నాయకుడు బాలాసాహెబ్ థాక్రే అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు.

బాలా సాహెబ్ థాక్రే వందో జయంతిని పురస్కరించుకొని ఆయనకు ఘన నివాళిని అర్పించారు.

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బాల్ థాక్రేను తలచుకుంటూ.. మరాఠాల ఆత్మగౌరవం కోసం, వారి ఉనికిని కాపాడటం కోసం శివసేనను స్థాపించారన్నారు.

తన జీవితాన్ని నమ్ముకున్న ప్రజలకు అంకితం చేసిన మహనీయుడు బాలా సాహెబ్ థాక్రే అని కొనియాడారు.సొంత కాళ్ళపై మరాఠాలు నిలబడేలా వారికి అండగా నిలిచారన్నారు.

అంతేకాకుండా ఉగ్రమూకల నుంచి హిందువులను రక్షించేందుకు సింహంలా గర్జించారన్నారు.

రాజ్యాంగబద్ధంగా, ప్రజాసేవే పరమావధిగా జనసేన ప్రయాణం

## అప్రతిహతంగా కొనసాగుతుంది

- ప్రజలను తన ఆలోచన ద్వారా చైతన్యపరిచారు
- వివాహేతర సంబంధాలు పార్టీపై రుద్దే ప్రయత్నం
- అన్ని వేళలా పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలి
- సంస్థ ప్రతిష్ఠను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరి

అన్ని వేళలా పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని, సంస్థ ప్రతిష్ఠను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరి దేనని పవన్ కల్యాణ్ సూచించారు



బాలా సాహెబ్ థాక్రే వందో జయంతిని పురస్కరించుకొని ఆయనకు ఘన నివాళిని అర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మిగతా 2లో

## ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ పై ప్రజల్ని తప్పుదోవ పట్టించారు



- ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ డ్రాఫ్ట్‌ను బీజేపీ ప్రభుత్వం తెచ్చిందని చెబుతున్న టీడీపీ నేతలు గతంలో వైఎస్సార్?సీపీని దూషించారని, ఇప్పుడు అదే చట్టంలో భాగమైన రీసర్వేను ఎలా అమలు చేస్తున్నారని, అంటే టీడీపీ వారంతా దొంగలేనా అంటూ మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు ధ్వజమెత్తారు.
- ల్యాండ్ టైట్లింగ్ విషయంలో టీడీపీ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించారని విమర్శించారు.

## అప్పుడు మేం అలస్కాను యూఎస్‌కు అమ్మేశాం: పుతిన్



గ్రీన్‌లాండ్‌ను ఎలాగైనా చేజిక్కించుకోవాలని చూస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఊహించని మద్దతు లభించింది.

గ్రీన్‌లాండ్‌ను ఎలాగైనా చేజిక్కించుకోవాలని చూస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఊహించని మద్దతు లభించింది. ఇప్పటివరకూ అమెరికా- గ్రీన్‌లాండ్ అంశంపై మిగతా 2లో

## మరో నాలుగైదేళ్ళల్లో ఉద్యోగాలు పోతాయి..బిల్ గేట్స్

ప్రపంచం చాలా మారిపోయింది. టెక్నాలజీ రోజురోజుకూ పెరిగిపోతోంది. ముఖ్యంగా ఏఐ వచ్చాక పరిస్థితులు అంతా తల్లకిందులు అయిపోయాయి.



ప్రపంచం చాలా మారిపోయింది. టెక్నాలజీ రోజురోజుకూ పెరిగిపోతోంది. ముఖ్యంగా ఏఐ వచ్చాక పరిస్థితులు అంతా తల్లకిందులు అయిపోయాయి. మిగతా 2లో

## కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకోండి



- అమరావతికి రాజధాని హోదా కల్పించడంలో కేంద్రం తాత్సారం చేస్తోందన్న షర్మిల
- రాష్ట్రానికి ప్రాజెక్టులు, నిధులు రావడం లేదని విమర్శ
- మోదీకి మద్దతుగా నిలవాల్సిన అవసరం ఏముందని ప్రశ్న

కేంద్ర ప్రభుత్వంపై ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల తీవ్ర విమర్శలు గుప్పించారు.

పుష్కరాల నాటికి పోలవరం పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం

దావోస్ పర్యటన ముగించుకుని నేరుగా ఎస్‌ఎల్బీసీ సమావేశానికి హాజరైన సీఎం

టిడ్కో ఇళ్ల రుణాలకు సంబంధించి సాంకేతిక సమస్యల పరిష్కారానికి చర్యలు

ఎంఎస?ంఈలకు ఊతమిస్తేనే అన్ని రంగాలు అభివృద్ధి చెందుతాయని వెల్లడి

డ్వాక్రా సంఘాల ఖాతాలపై విధిస్తున్న 15 రకాల ఛార్జీలను తగ్గించాలని సూచన

రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు రూ.10 కోట్లు విరాళమిచ్చిన యూనియన్ బ్యాంక్

2027లో జరగనున్న గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతిలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.

దేశ, విదేశాల నుంచి సుమారు 10 కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్న నేపథ్యంలో, ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

పుష్కరాల కంటే ముందే పోలవరం ప్రాజెక్టు పనులను పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

2027 గోదావరి పుష్కరాలు:

## ఇప్పటినుంచే సిద్ధం కావాలి

- మా వైపు నుంచి ప్రయత్నిస్తున్నాం... బ్యాంకర్లు కూడా సహకరించాలి
- 2027 గోదావరి పుష్కరాలపై సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష
- కొత్తగా 139 ఘాట్లు నిర్మించాలని ప్రణాళిక రూపకల్పన
- ఆరు జిల్లాల్లో ఘనంగా పుష్కరాల నిర్వహణకు ఏర్పాట్లు
- దాదాపు 10 కోట్ల మంది భక్తులు వస్తారని ప్రభుత్వ అంచనా



"టిడ్కో ఇళ్ల విషయంలో గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం వల్ల వేలాది మంది లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

2027లో జరగనున్న గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతిలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. దేశ, విదేశాల నుంచి సుమారు 10 కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్న నేపథ్యంలో, మిగతా 2లో

ఆ కోటరీని నమ్మితే జగన్

## ఎప్పటికీ అధికారంలోకి రాలేరు

- నేను రాజకీయాల నుండి తప్పుకోలేదు
- లిక్కర్ స్కాంలో ముగిసిన విజయసాయి రెడ్డి ఈడీ విచారణ
- అనంతరం మీడియాతో మాట్లాడిన విజయసాయి
- రాజకీయాల నుంచి తప్పుకోవడం లేదని స్పష్టం
- జగన్ చుట్టూ ఉన్న కోటరీ వల్లే పార్టీకి నష్టమంటూ వ్యాఖ్య
- తనపై చేసిన వ్యాఖ్యలను జగన్ వెనక్కి తీసుకోవాలని డిమాండ్



ఈడీ విచారణ తరవాత మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. లిక్కర్ స్కామ్ గురించి తనకు తెలియదని ఆ విషయాన్ని ఈడీకి చెప్పానన్నారు.వైసీపీలో మీది నెంబర్ 2 స్థానం మీకెందుకు తెలియదని ప్రశ్నించారని అన్నారు. దానికి స్వయానా జగన్ పార్టీలో నంబర్ 2 స్థానం చెప్పారని ఆ విషయాన్ని వారికి తెలిపానని అన్నారు. తనను ఎప్పుడూ నెంబర్ 2 స్థానంలో మిగతా 2లో

## కేరళలో మార్పు అనివార్యం.. అక్కడ బీజేపీ విజయం ఒక నగరంతో ప్రారంభమైంది



- గుజరాత్‌లోనూ బీజేపీ విజయం ఒక నగరం నుంచే ప్రారంభమైందన్న మోదీ
- కేరళలో ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్‌ల అవినీతిని అంతం చేస్తామన్న ప్రధాని
- కేరళ ప్రజలు అభివృద్ధి, సుపరిపాలన ఇచ్చే బీజేపీ వైపు చూడాలని వ్యాఖ్య మిగతా 2లో

జగన్ ఫొటోను తీసేయడం తప్ప

## కూటమి ప్రభుత్వం చేసిందేమీ లేదు

రూ.25 కోట్లు ఇస్తే అనగాని వైసీపీలోకి వచ్చేవారు

- చంద్రబాబు చేపట్టిన భూసర్వే ఓ దిక్కుమాలిన సర్వే అన్న పేర్ని నాని
- కూటమి ప్రభుత్వం ఒక్క కొత్త పాస్ బుక్ అయినా ఇచ్చిందా అని ప్రశ్న
- జగన్ చేపట్టిన సమగ్ర భూ సర్వేలో ఎలాంటి లోపాలు లేవని వ్యాఖ్య



మంత్రి అనగాని సత్యప్రసాద్ పై మాజీ మంత్రి పేర్ని నాని ఆగ్రహం వ్యక్తం చేశారు.పాస్ పుస్తకాల విషయంలో మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి అనగాని చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. మిగతా 2లో

## "రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే వారికి సమయం ఆదా చేయడమే అతిపెద్ద లాభం.

ఏపీలో సోషల్ మీడియా బ్యాన్‌పై స్టడీ చేస్తున్నాం: లోకేశ్

- 2035 నాటికి ఏపీ 'డే-జీరో రెడీ స్టేట్' గా గుర్తింపే లక్ష్యం:
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో ముందుకెళుతున్న ఏపీ
- 2035 నాటికి 'డే-జీరో రెడీ స్టేట్'గా మారడమే లక్ష్యం



దేశంలో సోషల్ మీడియా ఏ విధంగా రెచ్చిపోతోందో అందరికీ తెలిసిందే. మంచికి, హానికి కూడా ఈ మాధ్యమం ఉపయోగపడుతోంది. దీంతో సోషల్ మీడియాను బ్యాన్ చేయాలనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మిగతా 2లో

అఖండ భూమి

ఆదివారం 25-01-2026

## అప్పుడు మేం అలస్కాను యూఎస్‌కు అమ్మేశాం: పుతిన్

రష్యా వ్యతిరేకంగా మాట్లాడే అవకాశం ఉందని అంతా భావించినా ఆ దేశ అధ్యక్షుడు పుతిన్ మాత్రం..యూఎస్‌కే దాదాపు మద్దతు తెలిపాడు.జాతీయ భద్రతా మండలిలో పుతిన్ మాట్లాడుతూ.. 'గ్రీన్‌లాండ్ అంశం మాకు సంబంధం లేదు. అది యూఎస్-నాటోలు చూసుకుంటాయి. గ్రీన్‌లాండ్ మా జోక్యం ఉండదు. అది అసలు రష్యాకు సంబంధం లేని అంశం. ఆ విషయాన్ని నాటో ఆర్గనైజేషన్-అమెరికాలు చూసుకుంటాయి. గ్రీన్‌లాండ్‌పై మధ్యలో మేము దూరాల్సిన అవసరం లేదు.గ్రీన్‌లాండ్‌ను డెన్మార్క్ ఎప్పుడూ కాలనీగా చూస్తుంది. గ్రీన్‌లాండ్‌పై క్రూరత్వం ప్రదర్శించకపోయినా.. దానిపై డెన్మార్క్ కఠినంగా వ్యవహరిస్తూ ఉంటుంది. ఏది ఏమైనా.. ఏం జరిగినా గ్రీన్‌లాండ్ ఎపిసోడ్ అనేది మాకు అనవసరం. వాళ్ల వాళ్లు చూసుకుంటారు. మాకైతే సంబంధమే లేదు. 1917లో వర్జిన్ దీవుల్ని అమెరికాకు డెన్మార్క్ అమ్మేసింది. మేం కూడా అలస్కా(ప్రస్తుతం యూఎస్‌లో ఉన్న 49వ రాష్ట్రం) ను యూఎస్‌కు అమ్మేసాం. 1867లో సుమారు 7.2 మిలియన్ డాలర్లకు అలస్కాను అమ్మేశాం' అని పుతిన్ గతాన్ని గుర్తు చేసుకున్నారు.

## మరో నాలుగైదేళ్లల్లో ఉద్యోగాలు పోతాయి..బిల్ గేట్స్

అన్ని పనులూ ఏఐ చేసేస్తుండడంతో చాలా మందికి ఉద్యోగాలు పోతున్నాయి.ఇదే విషయాన్ని టెక్ అధిపతి, మైక్రోసాఫ్ట్ ఫౌండర్ బిల్ గేట్స్ కూడా హెచ్చరిస్తున్నారు. మరో నాలుగు, ఐదేళ్ళల్లో వైట్ కాలర్ జాబ్స్ అన్నీ పోతాయని చెబుతున్నారు. దావోస్లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక సమావేశాల సందర్భంగా ఆయన భారత్కు చెందిన జాతీయ మీడియాతో మాట్లాడారు. దీనిలో ఏఏఐకు సంబంధించి పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఊహించిన దానికంటే వేగంగా జాబ్ మార్కెట్ రూపాన్ని మార్చబోతోందని చెప్పారు. ఇప్పటికే సాఫ్ట్వేర్ డెవలప్మెంట్లో ప్రొడక్టివిటీ పెరిగిందని, లాజిస్టిక్స్, కాల్ సెంటర్స్లో ఏఐ లోయర్ స్కిల్ రోల్స్ను రీప్లేస్ చేస్తోందని బిల్ గేట్స్ అన్నారు. దీని వలన వైట్ కాలర్, బ్లూ కాలర్ జాబ్స్ కూడా పోతాయని చెప్పారు.ఏఐ ఇప్పటికే చాలా చేస్తోంది. దీని వలన వ్యాధుల నిర్ధారణ, నివారణ కూడా అవుతున్నాయి. అసలు విద్యా విధానంలోనే విప్లవాత్మక మార్పులు వస్తున్నాయి. ఇది ఎన్నో మార్పులకు దారి తీస్తుంది. ప్రభుత్వాలు దీనిని పట్టించుకోవడం లేదు. ఏఐపై సరైన నియంత్రణ లేకపోతే ఉద్యోగ వ్యవస్థలు, నియామక విధానాలు, ఆర్థిక సమానత్వంపై ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని బిల్ గేట్స్ అన్నారు. 'ది ఇయర్ అహెడ్' లేఖలోనూ బిల్ గేట్స్ ఇవే విషయాలను ఆయన ఉటంకించారు. ఇప్పటి వరకు చూసింది చాలా తక్కువ...కానీ త్వరలోనే ఊహించని పరిణామాలను ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరించారు. ఏఐ ఇప్పటికే సాఫ్ట్వేర్ డెవలప్మెంట్లో ప్రొడక్టివిటీ పెరిగిందని, లాజిస్టిక్స్, కాల్ సెంటర్స్లో ఏఐ లోయర్ స్కిల్ రోల్స్ను రీప్లేస్ చేస్తోందని అన్నారు. దీన్ని సవరించక పోతే సంపద కొద్ది మంది చేతుల్లోకి మాత్రమే వెళ్ళిపోతుందని బిల్ గేట్స్ హెచ్చరించారు. అసమానతలు తీవ్రతరం అయ్యే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. ఈ సవాళ్లను ఎదుర్కోవాలంటే సమిష్టి విధానాలు, అంతర్జాతీయ సహకారం అవసరమని తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకోండి

ఏపీకి ఆర్థికసాయం చేయడంలో, అమరావతికి రాజధాని హోదా కల్పించడంలో కేంద్రం తాత్సారం చేస్తోందని మండిపడ్డారు. రాష్ట్రానికి ఎంతో అన్యాయం జరుగుతోందని అన్నారు. కేంద్రాన్ని అభ్యర్థించడం కంటే... కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకోవడమే బెటర్ అని చెప్పారు.కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులు, నిధులు రావడం లేదని షర్మిల అన్నారు. ఇలాంటి సమయంలో ప్రధాని మోదీకి మద్దతుగా నిలవాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. రాష్ట్రానికి పూర్తిగా అన్యాయం జరగక ముందే కేంద్ర ప్రభుత్వంతో పోరాడాలని సూచించారు.పేద ప్రజల ఉపాధిని నిర్వీర్యం చేసే జాతీయ ఉపాధి హామీ కొత్త చట్టానికి మద్దతు ఇవ్వడం దారుణమని అన్నారు. కొత్త చట్టంతో రాష్ట్రాలపై పెను ఆర్థిక భారం పడుతుందని చెప్పారు.

## ఫోన్ ట్యాపింగ్ నేరం కాదు.. చట్టబద్ధమే

ఆరస్ ప్రవీణ్ కుమార్ చేసిన వ్యాఖ్యలు కొత్త చర్చకు దారితీశాయి. ఈ కేసులో భాగంగా బీఆరస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సిట్ విచారణకు హాజరైన నేపథ్యంలో ప్రవీణ్ కుమార్ స్పందిస్తూ.. ఫోన్ ట్యాపింగ్ అనేది నేరం కాదని, అది దేశ రక్షణ కోసం చేపట్టే చట్టబద్ధమైన ప్రక్రియ అని పేర్కొనడం కలకలం రేపుతోంది. మీడియాతో మాట్లాడిన ఆయన, ఈ అంశంపై తన అభిప్రాయాలను స్పష్టంగా వెల్లడించారు. "దేశ రక్షణ, ప్రజల భద్రత దృష్ట్యా పోలీసులు రహస్యంగా ఫోన్లను ట్యాప్ చేస్తారు. ఇది స్వాతంత్ర్యం రాకముందు నుంచే అమల్లో ఉన్న చట్టబద్ధమైన ప్రక్రియ. దేశ భద్రత కోసం ట్యాపింగ్ చేయవచ్చని గతంలో ప్రధానిగా ఉన్న మన్మోహన్ సింగ్ కూడా చెప్పారు" అని ప్రవీణ్ కుమార్ గుర్తుచేశారు. గతంలో ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి సైతం ట్యాపింగ్ తప్పు కాదని వ్యాఖ్యానించారని, మరి ఇప్పుడు ఆయనను ఎందుకు విచారించడం లేదని ఆయన సూటిగా ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ కేసును వాడుకుంటోందని ఆయన ఆరోపించారు.

## కేరళలో మార్పు అనివార్యం.. అక్కడ బీజేపీ విజయం ఒక నగరంతో ప్రారంభమైంది

గుజరాత్‌లో బీజేపీ విజయం ఒక నగరం నుంచి ప్రారంభమైందని, అదే తరహా విజయం కేరళలోనూ పునరావృతమవుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఇటీవల తిరువనంతపురం నగరంపాలక సంస్థ ఎన్నికల్లో బీజేపీ సాధించిన అద్భుత విజయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా తిరువనంతపురంలో నిర్వహించిన ర్యాలీలో ప్రసంగిస్తూ, కేరళలో మార్పు అనివార్యమని ఆయన జోస్యం చెప్పారు.కేరళలో అధికారంలో ఉన్న లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ (ఎల్‌డీఎఫ్), కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్)ల అవినీతిని అంతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలు రాష్ట్ర రాజకీయ పరిస్థితులను పూర్తిగా మార్చివేస్తాయని ఆయన అన్నారు. ఇప్పటివరకు కేవలం రెండు కూటములను మాత్రమే చూశారని ఎల్?డీఎఫ్, యూడీఎఫ్??లను ఉద్దేశించి విమర్శించారు.

## పార్టీలో చేరికలపై అధిష్ఠానానిదే తుది నిర్ణయం

దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు ఏలూరు జిల్లా రాజకీయాల్లో కలకలం రేపాయి. ఈ వ్యాఖ్యలపై మంత్రి కొలుసు పార్థసారథి అదే వేదికపై స్పందించడంతో పార్టీలో నెలకొన్న అసమ్మతి బహిర్గతమైంది. ఏలూరులో నిర్వహించిన టీడీపీ పార్లమెంటరీ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో చింతమనేని మాట్లాడారు. "ఏలూరు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో కూటమి పార్టీల్లో కొందరు కోవర్టులున్నారు. వారి కారణంగా భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తవచ్చు. ఇతర పార్టీల నుంచి వస్తున్న వారి విషయంలో అప్రమత్తంగా ఉండకపోతే నష్టపోవాల్సి వస్తుంది" అని ఆయన హెచ్చరించారు.చింతమనేని వ్యాఖ్యలపై అక్కడే ఉన్న మంత్రి పార్థసారథి వెంటనే స్పందించారు. "టీడీపీలో చేరాలనుకునే వారి విషయంలో పార్టీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుంది. అధినేత చంద్రబాబుదే తుది నిర్ణయం.

## ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ పై ప్రజల్ని తప్పుదోవ పట్టించారు

ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ డ్రాఫ్ట్‌ను బీజేపీ ప్రభుత్వం తెచ్చిందని చెబుతున్న టీడీపీ నేతలు గతంలో వైఎస్సార్?సీపీని దూషించారని, ఇప్పుడు అదే చట్టంలో భాగమైన రీసర్వేను ఎలా అమలు చేస్తున్నారని, అంటే టీడీపీ వారంతా దొంగలేనా అంటూ మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు ధ్వజమెత్తారు. ఆయన శ్రీకాకుళంలో విలేకరులతో మాట్లాడారు. ల్యాండ్ టైట్లింగ్ విషయంలో టీడీపీ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించారని విమర్శించారు. ఈ చట్టంపై 40 ఏళ్లుగా పరిశోధనలు జరుగుతున్నాయని, అనేక రిపోర్టులూ తెప్పించారని గుర్తు చేశారు. చివరిగా బీజేపీ ప్రభుత్వం నీతి ఆయోగ్?కి రిఫర్? చేసిందని, ఇవన్నీ అధ్యయనం తరువాత నీతి ఆయోగ్ ఒక డ్రాఫ్ట్ తయారు చేసిందన్నారు. అదే టైట్లింగ్? యాక్ట్? డ్రాఫ్ట్? అని వివరించారు. భూ వ్యవహారాలు రాష్ట్ర ప్రభుత్వ జాబితాలో ఉంటాయని, అందుకే దేశంలోని అన్ని అసెంబ్లీలకు ఈ మేరకు చట్టం చేయాలని పంపించారని వివరించారు.

## కాంగ్రెస్ పై ఫైర్.. జీవన్ రెడ్డికి ఎంపీ అరవింద్ సపోర్ట్

జగిత్యాల రాజకీయాలపై బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డిపై కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తున్న తీరు సరికాదని అభిప్రాయం వ్యక్తం చేశారు. జగిత్యాల రాజకీయాల్లో ఎవరు ఏ పార్టీలో ఉన్నారో అర్థం కావడం లేదని సెటైరికల్ కామెంట్స్ చేశారు.జిల్లా కేంద్రంలోని ఓ హోటల్‌లో ఎంపీ అరవింద్ మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ జరిగింది. ఫోన్ ట్యాపింగ్?కు సంబంధించి అనేక రుజువులు ఉన్నాయి. సంబంధిత వారిని అరెస్టు చేస్తారా లేదా అన్నది సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయంపై ఆధారపడి ఉంది. రేవంత్ రెడ్డి ప్యాకేజీకి అమ్ముడుపోతారా? లేక నిజాయితీగా పనిచేస్తారా? అన్నది కాంగ్రెస్ పార్టీనే తేల్చుకోవాలి అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.ఇదే సమయంలో జగిత్యాల రాజకీయాలపై స్పందిస్తూ..'జగిత్యాల రాజకీయాల్లో ఎవరు ఏ పార్టీలో ఉన్నారో అర్థం కావడం లేదు.

## రెడ్ బుక్‌లో జనసేన నేతల పేర్లు: శైలజానాథ్

రాష్ట్రంలో రెడ్‌బుక్ అరాచకాల వల్లే ఏపీకి పెట్టుబడులు రావడం లేదన్నారు మాజీ మంత్రి సాకే శైలజానాథ్. రెడ్‌బుక్‌లో జనసేన నేతల పేర్లు కూడా ఉన్నాయన్నారు. ఎల్లో మీడియా చంద్రబాబు, లోకేష్ భజన చేస్తున్నాయి అంటూ ఎద్దేవా చేశారు. సీఎం చంద్రబాబు అబద్ధాలను ప్రజలు గుర్తిస్తున్నారు అని చెప్పుకొచ్చారు.మాజీ మంత్రి సాకే శైలజానాథ్ తాజాగా మీడియాతో మాట్లాడుతూ..'ముఖ్యమంత్రి చంద్రబాబు దావోస్ వెళ్లి ఉత్తి చేతులతో తిరిగి వచ్చారు. చంద్రబాబు పరిస్థితి అప్పు చేసి పప్పు కూడు తిన్నట్లుగా ఉంది. స్పెషల్ ఫ్లైట్లలో వెళ్లి రావటం తప్ప చంద్రబాబు సాధించింది శూన్యం. చంద్రబాబు అబద్ధాలను ప్రజలు గుర్తిస్తున్నారు. ట్రంప్?తో ఫోటో కోసం చంద్రబాబు ప్రయత్నించారని సమాచారం. డబ్బా కొట్టుకునేందుకు మళ్లీ రెడీ అవుతున్నారు. అందరినీ ట్రంప్ భయపెడితే.. చంద్రబాబుతో ఫోటో దిగేందుకు ట్రంప్ భయపడ్డారట!

# 2027 గోదావరి పుష్కరాలు: ఇప్పటినుంచే సిద్ధం కావాలి

మా వైపు నుంచి ప్రయత్నిస్తున్నాం... బ్యాంకర్లు కూడా సహకరించాలి ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పుష్కరాల కంటే ముందే పోలవరం ప్రాజెక్టు పనులను పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.2027 జూన్ 26 నుంచి జూలై 7 వరకు 12 రోజుల పాటు ఈ పుష్కరాలు జరగనున్నాయి. గోదావరి నది ప్రవహించే పోలవరం, ఏలూరు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కోనసీమ, కాకినాడ జిల్లాల్లో పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. భక్తుల సౌకర్యార్థం ప్రస్తుతం ఉన్న 234 ఘాట్లతో పాటు కొత్తగా మరో 139 ఘాట్లను నిర్మించాలని నిర్ణయించారు. దీనితో మొత్తం 373 ఘాట్లను నదీ తీరం వెంబడి సుమారు 9918 మీటర్ల పొడవున అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.సమీక్షకు ముందు ముఖ్యమంత్రికి వేద పండితులు ఆశీర్వచనాలు అందించారు. తన హయాంలో మూడోసారి గోదావరి పుష్కరాలు నిర్వహించే అవకాశం రావడం తన అదృష్టమని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు.ఈ ఉన్నతస్థాయి సమావేశంలో మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, అనిత, నారాయణ, నిమ్మల రామానాయుడు, వాసంశెట్టి సుభాష్, కందుల దుర్గేష్, బీసీ జనార్ధన్ రెడ్డితో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.గోదావరి పుష్కరాల నిర్వహణపై ఏపీ సీఎం చంద్రబాబు అధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. వచ్చే ఏడాది జూన్ 26 నుండి జూలై 7 వరకు గోదావరి పుష్కరాలు నిర్వహించాలని తెలిపారు.ఇందుకోసం గోదావరి పరివాహక జిల్లాల్లో పుష్కారాల ఏర్పాట్లు చేయాలని అధికారులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. దేశ విదేశాల నుండి సుమారు 10 కోట్ల మంది భక్తులు స్నానం ఆచరిస్తారని అంచనా వేశారు.ఈ సమావేశంలో మంత్రులు ఆనం, అనిత, నారాయణ, నిమ్మల రామానాయుడు, వాసంశెట్టి సుభాష్, కందుల దుర్గేష్, బీసీ జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు. వీరితో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా సమావేశంలో హాజరయ్యారు. ఇదిలా ఉంటే ప్రతి 12ఏళ్లకు ఓసారి గోదావరి పుష్కరాలను నిర్వహిస్తారు. చివరిసారిగా 2015లో నిర్వహించగా బృహస్పతి సింహరాశిలోకి ప్రవేశించే సందర్భంగా 2027లో నిర్వహించనున్నారు. 12 రోజుల పాటు ఈ మహా ఉత్సవం జరగనుంది."టిడ్కో ఇళ్ల విషయంలో గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం వల్ల వేలాది మంది లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించి, పేదలకు అండగా నిలిచేందుకు మా ప్రభుత్వం తరఫున శాయశక్తులా ప్రయత్నిస్తున్నాం. లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేసే విషయంలో ఉన్న సాంకేతిక ఇబ్బందులను తొలగించేలా చర్యలు తీసుకుంటున్నాం. ఈ క్రమంలో బ్యాంకర్లు కూడా ఉదారంగా వ్యవహరించి మాకు సహకరించాలి..." అని ముఖ్యమంత్రి చంద్రబాబు బ్యాంకర్లకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించడమే తమ లక్ష్యమని, ఇందుకు బ్యాంకులు పూర్తి స్థాయిలో భాగస్వామ్యం కావాలని ఆయన ఆకాంక్షించారు.దావోస్ పర్యటనను విజయవంతంగా ముగించుకుని శుక్రవారం రాష్ట్రానికి చేరుకున్న ముఖ్యమంత్రి, ఏమాత్రం విశ్రాంతి తీసుకోకుండా నేరుగా సచివాలయంలో జరిగిన 233, 234వ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల (ఎస్ఎల్‌బీసీ) సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా 2025-26 వార్షిక రుణ ప్రణాళిక అమలు, ఎంఎస?ంఈలు, వ్యవసాయ రుణాల తీరుతెన్నులపై సుదీర్ఘంగా సమీక్షించారు.రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధించాలంటే సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు (ఎంఎసంఈ) బలోపేతం కావడం అత్యంత ఆవశ్యకమని సీఎం స్పష్టం చేశారు. అభివృద్ధి ఫలాలు సమాజంలోని అట్టడుగు వర్గాలకు చేరాలంటే ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాల్సిన బాధ్యత బ్యాంకర్లపై ఉందన్నారు."బలహీన వర్గాలకు చేయూతనిచ్చే ఎంఎస?ంఈలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వండి. వీటిని ప్రోత్సహిస్తే ప్రాథమిక రంగంతో పాటు పారిశ్రామిక, సేవా రంగాలు కూడా సమాంతరంగా అభివృద్ధి చెందుతాయి. పేద, ధనికుల మధ్య అంతరాలు తగ్గాలంటే బడుగు వర్గాలకు ఆర్థిక చేయూత అందాలి," అని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఇప్పటివరకు ఎంఎస?ంఈలకు రూ. 95,714 కోట్ల మేర రుణాలు జారీ చేసినట్లు బ్యాంకర్లు ఈ సందర్భంగా సీఎంకు వివరించారు.

నమ్మకమే పెట్టుబడి... బ్రాండింగే బలం

గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ గాడి తప్పిందని, విచ్చలవిడిగా అప్పులు తేవడం వల్ల వడ్డీ భారం పెరిగిందని సీఎం గుర్తు చేశారు. అయితే, ప్రస్తుతం తమ ప్రభుత్వంపై ఉన్న క్రెడిబిలిటీ కారణంగా తక్కువ వడ్డీలకే రుణాలు తెచ్చుకునే వెసులుబాటు కలిగిందన్నారు. "క్రెడిబిలిటీ, బ్రాండింగ్?కు మేం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. రాష్ట్రంలో రూ.2 లక్షల కోట్ల మేర రుణాలను రీ-షెడ్యూల్ చేసుకునే అవకాశం ఉంది. ఇప్పటి వరకు రూ.49 వేల కోట్ల రుణాలను రీ-షెడ్యూల్ చేయడం ద్వారా రూ.1108 కోట్ల మేర ఆదా చేసుకోగలిగాం," అని సీఎం వివరించారు. ప్రజలకు భరోసా ఇచ్చేలా పాలన సాగుతోందని, బ్యాంకర్లు కూడా అదే నమ్మకంతో ముందుకెళ్లాలని సూచించారు.వ్యవసాయ రంగానికి సంబంధించి ఇప్పటివరకు రూ. 2.96 లక్షల కోట్ల రుణాలు ఇచ్చినట్లు బ్యాంకర్లు వెల్లడించారు. అయితే, కౌలు రైతులకు, ప్రకృతి సేద్యానికి మరింత ప్రోత్సాహం అందించాలని సీఎం కోరారు. "డ్వాక్రా సంఘాలను బలోపేతం చేసిన విధంగానే, ఫార్మర్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్లను (ఫీూాం) తీర్చిదిద్దాలి. వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్ ప్రెన్యూయర్ విధానంతో ముందుకెళుతున్నాం.

# రాజ్యాంగబద్ధంగా, ప్రజాసేవే పరమావధిగా జనసేన ప్రయాణం అప్రతిహతంగా కొనసాగుతుంది

బాల్ థాక్రేను తలచుకుంటూ.. మరాఠాల ఆత్మగౌరవం కోసం, వారి ఉనికిని కాపాడటం కోసం శివసేనను స్థాపించారన్నారు. సొంత కాళ్ళపై మరాఠాలు నిలబడేలా వారికి అండగా నిలిచారన్నారు. అంతేకాకుండా ఉగ్రమూకల నుంచి హిందువులను రక్షించేందుకు సింహంలా గర్జించారన్నారు. తన జీవితాన్ని నమ్ముకున్న ప్రజలకు అంకితం చేసిన మహనీయుడు బాలా సాహెబ్ థాక్రే అని కొనియాడారు.కేవలం నాయకుడిగానే కాకుండా రచయితగా, కార్టూనిస్టుగా, జర్నలిస్టుగా ప్రజలను తన ఆలోచన ద్వారా చైతన్యపరిచారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఆత్మగౌరవాన్ని కాపాడుకునేలా, ప్రజల్లో ధైర్యాన్ని పెంచేలా, సంస్కృతి పరిరక్షణ వైపు ప్రజలను నడిపించేలా ఆయన ఉద్యమాన్ని రేకెత్తించారన్నారు. బెదురులేని గళం, రాజీలేని సిద్ధాంతం, దేశం పట్ల ఎనలేని భక్తిభావం ప్రతి తరానికి స్ఫూర్తిగా నిలిచిపోతోందని డిప్యూటీ సీఎం తెలిపారు. జనసేనపై ఎటువంటి దుష్ట శక్తుల దృష్టి సోకకుండా అప్రమత్తంగా కాపు కాస్తున్న జన సైనికులు, వీర మహిళలు, పార్టీ నాయకులు సర్వదా ప్రశంసనీయులని ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ అన్నారు.పార్టీకి చెందిన కొందరు నాయకులతో సమావేశమైన ఆయన, సంస్థాగత అంశాలపై కీలక దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ, ఇటీవల కాలంలో వ్యక్తుల మధ్య జరుగుతున్న ఘర్షణలు, ఆర్థిక లావాదేవీలు, మానసిక బలహీనతలు, వ్యక్తిగత కుల విభేదాలను జనసేనకు ఆపాదించేందుకు కిరాయి వక్తలు, కిరాయి మాధ్యమాలు కలిసి కుయుక్తులు పన్నుతున్నాయని ఆరోపించారు. ముఖ్యంగా వివాహేతర సంబంధాల వంటి అంశాలను కూడా పార్టీపై రుద్దే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఇటువంటి దుష్ప్రచారాలను తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. రాజ్యాంగబద్ధంగా, ప్రజాసేవే పరమావధిగా జనసేన ప్రయాణం అప్రతిహతంగా కొనసాగుతుందని తెలిపారు. ఈ ప్రయాణంలో తోడు నీడగా నిలుస్తున్న జనసేన శ్రేణులందరికీ తన కృతజ్ఞతలు తెలియజేశారు. అన్ని వేళలా పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని, సంస్థ ప్రతిష్ఠను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరి దేనని పవన్ కల్యాణ్ సూచించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆయనకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రగతి కోసం లోకేశ్ పడుతున్న తపనను, ఆయన విజన్?ను ప్రశంసిస్తూ సోషల్ మీడియా వేదికగా ఒక సందేశాన్ని పంచుకున్నారు.రాష్ట్ర విద్యా వ్యవస్థలో లోకేశ్ తీసుకువస్తున్న వినూత్న మార్పులు భావి తరాలకు ఎంతో ప్రయోజనకరంగా మారుతాయని పవన్ పేర్కొన్నారు. ముఖ్యంగా పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య సుహృద్భావ వాతావరణం నెలకొల్పేందుకు లోకేశ్ వేస్తున్న అడుగులు అభినందనీయమన్నారు. కేవలం విద్యారంగమే కాకుండా, ఐటీ మంత్రిగా రాష్ట్రంలో దిగ్గజ సంస్థల స్థాపనకు లోకేశ్ చేస్తున్న కృషి యువతకు కొత్త ఆశలు చిగురింపజేస్తోందని కొనియాడారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే దిశగా లోకేశ్ సిద్ధం చేసిన ప్రణాళికలు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతాయని పవన్ ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజా సేవలో లోకేశ్ నిరంతరం కొనసాగుతూ, నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, ఆయనకు మరింత శక్తిని ఇవ్వాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు పవన్ కల్యాణ్ తన సందేశంలో పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో వీరిద్దరి మధ్య ఉన్న ఈ సాన్నిహిత్యం, పరస్పర గౌరవం రాష్ట్ర రాజకీయాల్లో ఒక సానుకూల వాతావరణాన్ని ప్రతిబింబిస్తోంది.తారకరామారావు అన్నారు. ఈ కేసులో సిట్ విచారణ బయల్దేరే ముందు తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యేలు, కీలక నేతలతో భేటీ అయ్యారాయన. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభుత్వం రాజకీయ డ్రామా ఆడుతోంది. ఉద్యమంలోంచి పుట్టిన పార్టీ బీఆర్ఎస్. ఎన్నికేసులు పెట్టినా భయపడకుండా పోరాడిన నాయకత్వం మా పార్టీది. రాష్ట్రం కోసం రాజీలేని పోరాటాలు చేశాం. అనుక్షణం ప్రజలు, రాష్ట్రం కోసమే పని చేశాం. ఇవ్వని హామీలను కూడా నెరవేర్చిన ఘనత కేసీఆర్‌ది. కావాలనే బురద చల్లడం, హింసించడం మేం ఏనాడూ చేయలేదు. మేం ఎప్పుడూ టైం పాస్ కార్యక్రమాలు చేయలేదు అని కేటీఆర్ అన్నారు. పిచ్చోడి చేతిలో రాయిలా.. అసమర్థుడి జీవన యాత్రలా కాంగ్రెస్ పాలన ఉంది. ఒక్కో రోజు ఒక్కో డ్రామాతో నెట్టుకొస్తున్నారు. మేం ఎప్పుడూ తప్పుడు పనులు చేయలేదు. అక్రమ, అనైతిక పనులు చేయలేదు. అయినా నాపై తీవ్ర వ్యక్తిత్వ హననం చేస్తున్నారు. ఇందుకు ఎవరు బాధ్యులు రేవంతా అధికారులా. నేను డ్రగ్స్ తీసుకుంటానని.. హీరోయిన్లతో సంబంధాలు ఉన్నాయని దిక్కుమాలిన వార్తలు రాయిస్తున్నారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా పదేళ్లపాటు రాష్ట్రం కోసం చిత్తశుద్ధితో పని చేశా. ప్రభుత్వం పోలీసులు కలిసి గత రెండేళ్లుగా.. అంతులేని కథలా ఫోన్? ట్యాపింగ్? కేసును నడిపిస్తున్నారు. ఎంక్వైరీలకు భయపడేది లేదు. ఈ కేసుతో నాకేం సంబంధం లేదు. అయినా పిలిస్తే 10సార్లు విచారణకు వెళ్తా.. సింగరేణిలో వేల కోట్ల కుంభకోణం జరిగిందని హరీష్‌రావు చెప్పారు.

# జగన్ ఫొటోను తీసేయడం తప్ప కూటమి ప్రభుత్వం చేసిందేమీ లేదు

విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ అనగాని సత్య ప్రసాద్ మంత్రిగా ఉండటం తమ ఖర్మ అని విమర్శించారు. మంత్రి హోదాలో యోగ్యుడిగా అనగాని ప్రవర్తించాలన్నారు. మంత్రి అనగాని సంస్కారం మరిచి మాట్లాడుతున్నారన్నారు. జగన్‌పై అవాకులు చవాకులు పేలుతున్నారని పేర్ని నాని మండిపడ్డారు."ఒంట్లో రుగ్మత ఉంటే ఇంట్లో డాక్టర్లు సరిపోయే అవకాశం ఉంటుంది. ఒంట్లో కాకుండా మెదడులోనూ, భావజాలంలోనూ సంస్కారంలోనో ఉన్మత్తత ఉంటే తగ్గించుకునేదానికి ప్రత్యేకమైన ఆస్పత్రులు ఉంటాయి. మనమధ్యే ఉంటూ మన మీదెక్కి ఏలుతున్న ఇలాంటి ఉన్మత్తులకున్న రుగ్మతలను త్వరగా తగ్గించాలని ఆ భగవంతుడిని కోరుకుంటున్నా. రూ. 25 కోట్లు ఇస్తే అనగాని సత్యప్రసాద్ తమ పార్టీలోకి వచ్చేస్తానని అప్పట్లో చెప్పారు. ఇందుకు జగన్ ఒప్పుకోలేదు. ఒప్పుకుని ఉంటే ఈరోజు నా పక్కన ఉండేవారు. అదృష్టం బాగుండి అనగాని మంత్రి అయ్యారు." అని పేర్ని నాని ఎద్దేవా చేశారు.చంద్రబాబు చేపట్టిన భూ సర్వే దిక్కుమాలిన సర్వే అంటూ వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో రైతులకు ఏ ఒక్క సమస్యనైనా పరిష్కరించిందా అని ప్రశ్నించారు. జగన్ హయాంలో చేపట్టిన సమగ్ర భూ సర్వేనే ఇప్పుడు చంద్రబాబు అనుసరిస్తున్నారని అన్నారు. తాడేపల్లిలో మీడియాతో మాట్లాడిన పేర్ని నాని.. జగన్ హయాంలో ఇచ్చిన పాస్?బుక్?లపై మంత్రి అనగాని పచ్చి అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చాక సర్వే చేసి ఒక్క కొత్త పాస్?బుక్ అయినా ఇచ్చిందా అని ప్రశ్నించారు. జగన్ హయాంలో ఇచ్చిన పాస్?బుక్?లను తీసుకుని, కేవలం అందులో ఉన్న జగన్ ఫొటోను తీసేయడమే తప్ప ప్రభుత్వం చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. రెవెన్యూ మంత్రికి రెవెన్యూ వ్యవస్థపై కనీస అవగాహన ఉందా అని నిలదీశారు. 1995లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి రైతుల ఇబ్బందులపై ఎప్పుడైనా ఆలోచన చేశారా అని ప్రశ్నించారు. తక్కెళ్లపల్లిలో కూటమి ప్రభుత్వం ప్రారంభించిన సర్వే ఎందుకు ముందుకు సాగడం లేదని నిలదీశారు. జగన్ చేపట్టిన సమగ్ర భూ సర్వేలో ఎలాంటి లోపాలు లేవని, ఆ సర్వేనే ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఫాలో అవుతోందని అన్నారు.జగన్ హయాంలో ఆరు వేల గ్రామాల్లో సమగ్ర భూ సర్వే పూర్తయిందని గుర్తు చేశారు. ఆ సర్వేకు ఉపయోగించిన పరికరాలే ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వం వినియోగిస్తోందని తెలిపారు. సర్వే ఆఫ్ ఇండియా, రెవెన్యూ శాఖ కలిసి ఏపీలో ఆధునిక సాంకేతికతతో భూ సమగ్ర సర్వే నిర్వహించిందన్నారు. డ్రోన్ ఫ్లై డేటా, ఓఆర్?ఐ కాపీలు, శాటిలైట్ లింక్ వంటి అత్యాధునిక సాంకేతికతతో జగన్ ప్రభుత్వం చేపట్టిన భూ సర్వే ప్రపంచంలోనే అద్భుతమైనదని పేర్ని నాని స్పష్టం చేశారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఇటీవల తిరువనంతపురం నగరంపాలక సంస్థ ఎన్నికల్లో బీజేపీ సాధించిన అద్భుత విజయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా తిరువనంతపురంలో నిర్వహించిన ర్యాలీలో ప్రసంగిస్తూ, కేరళలో మార్పు అనివార్యమని ఆయన జోస్యం చెప్పారు.కేరళలో అధికారంలో ఉన్న లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ (ఎల్‌డీఎఫ్), కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్)ల అవినీతిని అంతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

# "రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే వారికి సమయం ఆదా చేయడమే అతిపెద్ద లాభం.

కానీ సోషల్ మీడియాను బ్యాన్ చేస్తున్నట్లు ప్రకటించిన ఓ రాష్ట్రంలో తీవ్ర పరిణామాలు ఎదురయ్యాయి. ఈ నేపథ్యంలో సోషల్ మీడియా బ్యాన్‌పై భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ముఖ్యంగా యువత మాత్రం సోషల్ మీడియా ఉండాల్సిందేనని అంటున్నారు. పెద్ద వయసు వారు సోషల్ మీడియా కంటెంట్లపై నిబంధనలు ఉండాలని డిమాండ్ చేస్తున్నారు. మరీ ముఖ్యంగా చిన్న పిల్లల విషయంలో మాత్రం సోషల్ మీడియాపై నిషేధించాల్సిందేనని అన్ని వర్గాల నుంచి డిమాండ్ వినిపిస్తోంది. ప్రస్తుతం ఆస్ట్రేలియాలో మాత్రం చిన్న పిల్లలు సోషల్ మీడియాను వినియోగించకూడదనే నిబంధనను అక్కడి ప్రభుత్వం కఠినంగా అమలు చేస్తోంది. దీంతో ఈ అంశంపై మన దేశం లోనూ కొన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేస్తున్నాయి. ఏపీ ప్రభుత్వం సైతం ఈ బాటలోనే నడుస్తోంది.

సోషల్ మీడియా బ్యాన్‌పై...

అయితే ఈ అంశంపై దావోస్‌లో ఉన్న మంత్రి నారా లోకేశ్ స్పందించారు. రాష్ట్రంలో సోషల్ మీడియా బ్యాన్‌పై స్టడీ చేస్తున్నామని ఆయన తెలిపారు. ఆస్ట్రేలియాలో 16 ఏళ్లలోపు పిల్లలు సోషల్ మీడియాను వినియోగించడం నిషేధమని తెలిపారు. ఈ మేరకు ఏపీలో కూడా అమలు చేసేందుకు స్టడీ చేస్తున్నామని పేర్కొన్నారు. ఒక నిర్దిష్ట వయస్సుకంటే తక్కువ ఉన్నవారు ఇలాంటి ప్లాట్‌ఫామ్‌లో ఉండకూడదని మంత్రి నారా లోకేశ్ అభిప్రాయం వ్యక్తం చేశారు.ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సు వేదికగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తమ పారిశ్రామిక విధానంలో సరికొత్త అధ్యాయాన్ని ఆవిష్కరించింది. 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' నుంచి 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' వైపు అడుగులు వేస్తున్నామని, పెట్టుబడులను వారాల వ్యవధిలోనే కార్యరూపంలోకి తెచ్చేలా 2035 నాటికి రాష్ట్రాన్ని 'డే-జీరో రెడీ స్టేట్'గా తీర్చిదిద్దడమే లక్ష్యమని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. నమ్మకం, వేగం అనే రెండు అంశాలు ఏపీని కీలక పెట్టుబడుల గమ్యస్థానంగా మారుస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.దావోస్‌లో జరిగిన 'ద ఫాస్ట్ లేన్: ఇన్వెస్టింగ్ ఎట్ ది స్పీడ్ ఆఫ్ గ్రోత్' అనే అంశంపై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే వారికి సమయం ఆదా చేయడమే అతిపెద్ద లాభం. ఇదే రాష్ట్రానికి ఆర్థిక పోటీలో ఆధిక్యతను ఇస్తోంది. దీనికోసం రాష్ట్ర పెట్టుబడి ప్రోత్సాహక మండలి ప్రతినెలా సమావేశమై ప్రాజెక్టుల పురోగతిని సమీక్షించడంతో పాటు, అంతర్గత సమస్యలను పరిష్కరిస్తోంది. భూమి, యుటిలిటీస్, పర్యావరణ అనుమతుల వంటి అంశాల్లో వరుస అనుమతులకు బదులుగా ప్యారలల్ ప్రాసెసింగ్‌ను ప్రవేశపెట్టడం ద్వారా ప్రాజెక్టులు ప్రారంభించే సమయాన్ని గణనీయంగా తగ్గించాం" అని వివరించారు.

'డే-జీరో రెడీ స్టేట్' అంటే...!

2035 నాటికి ఆంధ్రప్రదేశ్?ను 'డే-జీరో రెడీ స్టేట్'గా గుర్తింపు పొందేలా చేయడమే తమ లక్ష్యమని లోకేశ్ పునరుద్ఘాటించారు. అంటే, పెట్టుబడి నిర్ణయం తీసుకున్న కొన్ని వారాల్లోనే క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభమయ్యేలా వ్యవస్థను సిద్ధం చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో నిర్ణయాలు వ్యక్తుల ఇష్టానుసారం కాకుండా, పటిష్టమైన వ్యవస్థ ఆధారంగా జరుగుతాయని హామీ ఇచ్చారు. రియల్ టైం డేటాతో పనిచేసే యూనిఫైడ్ డిజిటల్ గవర్నెన్స్ ద్వారా జాప్యాన్ని ముందుగానే గుర్తించి, అవరోధాలను తొలగిస్తున్నామని వివరించారు.

# ఆ కోటరీని నమ్మితే జగన్ ఎప్పటికీ అధికారంలోకి రాలేరు

చూడలేదని కానీ మీడియా, వైసీపీ సోషల్ మీడియా పదే పదే ఇప్పుడు నంబర్ 2 స్థానంలో ఉన్నానని ప్రచారం చేస్తోందన్నారు. కేసుల విషయంలో అయితే నంబర్ 2 లాభాల్లో అయితే వంద స్థానాల వరకు కూడా ఉండనని అన్నారు.2018 వరకు తాను జగన్ మనసులో నంబర్ 2 స్థానంలో ఉన్నానని కానీ అధికారంలోకి వచ్చాక కోటరీ కారణంగా సైడ్ అవుతూ వచ్చానని అన్నారు. ఎన్టీఆర్ ను చంద్రబాబు వెన్నుపోటు పొడిచినట్టు తాను జగన్ ను వెన్నుపోటు పొడుస్తానని ఆయనలో అభద్రతా భావాన్ని కల్పించారన్నారు. కూటమి విడిపోతేనే మళ్లీ జగన్ అధికారంలోకి వస్తారని అన్నారు. రాజకీయాల నుండి నేను ఇంకా తప్పుకోలేదని వ్యాఖ్యానించారు.ఈ నెల 25 తరవాత రాజకీయ రంగ ప్రవేశం ఉంటుందని చెప్పారు. అంతే కాకుండా మోడీ ఉత్తమ ప్రధాని అని కొనియాడారు. ఆహ్వానం అందితే బీజేపీలోకి వెళ్లేందుకు ఆలోచిస్తానని అన్నారు. చంద్రబాబు ప్రభుత్వం దుష్ట ప్రభుత్వం అని తనకు సంబంధం లేని కేసుల్లో ఇరికిస్తోందని అన్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని జగన్ కూడా 20 ఏళ్లు అధికారంలో ఉంటానని అనుకున్నారని చెప్పారు. చంద్రబాబు కూడా 25ఏళ్లు అధికారంలో ఉంటానని అనుకుంటున్నారని చెప్పారు. కూటమి ఇలానే ఉంటే జగన్ అధికారంలోకి రారు అంటూ వ్యాఖ్యానించారు.ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్ ఆరోపణల నేపథ్యంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణకు హాజరైన వైసీపీ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి, అనంతరం మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. తన రాజకీయ భవిష్యత్తుపై కీలక ప్రకటన చేయడంతో పాటు, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చుట్టూ ఉన్న కోటరీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వారి వల్లే పార్టీకి ఈ దుస్థితి దాపురించిందని, ఆ కోటరీ మాటలు నమ్మితే జగన్ మళ్లీ అధికారంలోకి రావడం అసాధ్యమని తేల్చిచెప్పారు.గత ఏడాది రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించిన విజయసాయి రెడ్డి, ఆ నిర్ణయంపై యూ-టర్న్ తీసుకున్నారు. తాను రాజకీయాల నుంచి తప్పుకోవడం లేదని, జూన్ తర్వాత తన రాజకీయ భవిష్యత్ ప్రణాళికలను వెల్లడిస్తానని స్పష్టం చేశారు. లిక్కర్ స్కామ్ విచారణలో భాగంగా ఈడీ అధికారులు తనను ప్రశ్నించారని, అయితే అసలు ఏపీలో లిక్కర్ స్కామ్ జరిగిందని తాను భావించడం లేదని అధికారులకు చెప్పినట్లు వెల్లడించారు. మిథున్ రెడ్డి కోరిక మేరకు శ్రీధర్ రెడ్డి కంపెనీకి సిఫారసు చేసిన మాట వాస్తవమేనని, కానీ రూ.100 కోట్లు ఏర్పాటు చేయాలని జగన్ తనతో ఎన్నడూ చెప్పలేదని ఆయన కుండబద్దలు కొట్టారు.ఈ సందర్భంగా జగన్ చుట్టూ ఉన్న కోటరీపై విజయసాయి రెడ్డి తీవ్ర ఆగ్రహం, ఆవేదన వ్యక్తం చేశారు. "జగన్ చుట్టూ ఉన్న కోటరీ పెట్టే వేధింపులు, అవమానాలు తట్టుకోలేకపోయాను. ఆ కోటరీయే నన్ను పొగబెట్టి నెమ్మదిగా పార్టీ నుంచి బయటకు పంపించింది. కోటరీలోని కొందరు ఇప్పటికీ తింటూనే ఉన్నారు. జగన్ జైలులో ఉన్నప్పుడు పార్టీని అంటిపెట్టుకుని ఉన్న నాకు ఇప్పుడు గౌరవం లేకుండా పోయింది. తాను 'నంబర్ 2' అనే మాట వాస్తవమేనని, కానీ, కేవలం తనపై కేసులు వచ్చినప్పుడు, వాటిని ఎదుర్కోవడానికి మాత్రమే తనను నంబర్ 2గా ప్రచారం చేశారని వాపోయారు. కానీ లాభాలు పంచుకోవడంలో మాత్రం తన స్థానం వంద తర్వాతనే అని అన్నారు. ఇక 'ప్రలో భాలకు లొంగిపోయారు' అంటూ జగన్ చేసిన వ్యాఖ్యలు తనను తీవ్రంగా బాధించాయని, ఆ వ్యాఖ్యలను జగన్ వెనక్కి తీసుకుంటేనే తదుపరి ఆలోచన ఉంటుందని షరతు విధించారు.

# ఏపీ రాజకీయాల్లో నూతన శకం నారా లోకేశ్ నాయకత్వం

సేకరణ....!

డాక్టర్ గ్లోరి యానెట్ సౌపాటి

బాపట్ల పార్లమెంట్ అధికార ప్రతినిధి తెలుగుదేశం పార్టి

**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ జనవరి 24 (అఖండ భూమి న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో నూతన శకం మొదలైంది సాంకేతిక రంగంలోనే కాదు ప్రజా సంక్షేమంలోనూ కూటమి సర్కార్ సరికొత్త చరిత్ర లిఖించబడుతోంది అని డాక్టర్ గ్లోరి యానెట్ సౌపాటి బాపట్ల పార్లమెంట్ తెలుగుదేశం పార్టి అధికార ప్రతినిధి తెలిపారు ఈ సందర్భంగా డాక్టర్ గ్లోరి మాట్లాడుతూ ఏ రంగమైనా తాను ముందుండి నడిపించగల సమర్థుడిని నాయకుడిగా ఏపీ ప్రజానీకం ఎన్నుకుంది. ఆ నాయకుడి వారసుడిగా తండ్రికి తగిన తనయుడిగా నిరూపించుకుంటున్నారు ఏపీ కేబినెట్ మంత్రి నారా లోకేశ్ అన్నారు రాజకీయ యవనికపై నూతన శకాన్ని ఆవిష్కరిస్తూసాంకేతికతను పరిపాలనకు జోడిస్తూ ప్రజా సంక్షేమాన్ని కొత్త పుంతలు తొక్కిస్తున్నారు మంత్రి నారా లోకేశ్ తండ్రి మార్గదర్శనంలో రాజకీయ పాఠాలు నేర్చుకున్న ఆయన తన ప్రతిభ నైపుణ్యం ప్రజల పట్ల తనకున్న సేవా భావం ద్వారా ప్రజాప్రతినిధిగా ఎన్నికయ్యారు. తండ్రి నాయకత్వంలోని ఏపీ మంత్రి వర్గంలో కీలక బాధ్యతలను చేపట్టారు మొదటి పర్యాయం 2017-2019 వరకు పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా తన ముందు చూపును నిరూపించుకున్నారు. 12 జూన్ 2024 నుంచి రాష్ట్ర ఐటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ మంత్రిగా కేవలం రాష్ట్రంలోనే కాకుండా ప్రపంచ వేదికలపై తన సత్తాను చాటుతూ ఏపీ బ్రాండ్ ను బలపరుస్తున్నారు మంత్రి నారా లోకేశ్ కేవలం సీఎం చంద్రబాబు నాయుడు వారసుడిగానే కాదు.. విజన్ ఉన్న పాలకుడిగా, అంకిభావం కలిగిన ప్రజాసేవకుడిగా, పరిపాలనపై పట్టున్న పాలకుడిగా అనేక విజయాలను సాధిస్తున్నారు. ఏపీ అభివృద్ధి పట్ల తనకున్న నిబద్ధతను ఎప్పటికప్పుడు చాటుకుంటూ ప్రజల ఆదరాభిమానాలను చూరగొంటున్నారు.

### ఓటమి నుంచి గెలుపు వరకు

2019లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ అనూహ్యంగా ఓటమిని చవి చూసింది. టీడీపీ పార్టీ ప్రజాతీర్పును గౌరవిస్తూ ప్రజల పక్షాన నిలిచింది ప్రస్తుతం సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో టీడీపీ ముందుకు సాగింది. అయితే నాటి వైసీపీ ప్రభుత్వ ఆగడాలు మితిమీరిపోయాయి. గత ప్రభుత్వంలోని మంత్రులు, ప్రజాప్రతినిధులు ప్రజలను వేధింపులకు గురి చేశారు. టీడీపీ కార్యకర్తలు, నాయకులపై కక్ష కట్టారు. ఏకంగా చంద్రబాబు నాయుడును, ఆయన సతీమణిని టార్గెట్ చేశారు ఆయన్ను జైలు పాటు చేసి ఎంతో వేధించారు అదంతా చూస్తున్న మంత్రి నారా లోకేశ్ ఒక్కసారిగా దూకుడును పెంచారు తండ్రికి అండగా నిలవడమే కాకుండా పార్టీ బాధ్యతలను తన భుజాన వేసుకున్నారు 2019 తరువాత యువగళం పాదయాత్ర నిర్వహించిన ఏపీ అంతటా తిరికి ప్రజలకు మరింత చేరువయ్యారు. వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలనుతీరును ప్రజల్లో ఎండగట్టడమే కాకుండా ప్రజాస్వామ్యాన్ని గౌరవించి దేశ భద్రతకు పెద్దపీట వేసే పార్టీలతో టీడీపీ కూటమిని ఏర్పాటు చేయడంలో కీలకంగా వ్యవహరించారు. 2024లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ పార్టీ బంపర్ మెజారిటీతో గెలవడానికి అనితరసాధ్యమైన కృషి చేశారు.

### చారిత్రక మైలురాయి...

2019 ఎన్నికల అనంతరం మంత్రి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఏపీ రాజకీయ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచింది. దాదాపు 4,000 కిలోమీటర్ల మేర సాగిన ఈ యాత్ర ద్వారా ఆయన సామాన్యుల కష్టాలను కళ్లారా చూశారు. గడపగడపకూ వెళ్లి నిరుద్యోగులు, రైతులు, మహిళల సమస్యలను తెలుసుకుని వారికి తాను ఉన్నాననే భరోసానిచ్చారు. ఈ యాత్రే 2024 ఎన్నికల్లో కూటమి విజయానికి బలమైన పునాది వేసిందని కూటమి నేతలే కాదు ప్రజలు కూడా గొంతెత్తి చాటుతారనడంలో ఆశ్చర్యం లేదు. ముఖ్యంగా మంగళగిరి నియోజకవర్గంలో 91,000 పైచిలుకు మెజారిటీతో విజయం సాధించి, తనపై ఉన్న విమర్శలకు మాటలతో కాకుండా చేతలతో సమాధానం చెప్పారు మంత్రి నారా లోకేశ్.

### సాంకేతిక విప్లవం ఐటీ హబ్?గా ఏపీ.......

గతంలో ఐటీ శాఖ మంత్రిగా ఉన్న సమయంలోనే విశాఖపట్నంను ఐటీ డెస్టినేషన్?గా మార్చడంలో లోకేష్ సఫలమయ్యారు. ప్రస్తుతం ఆయన నేతృత్వంలో ఏపీ మళ్లీ పెట్టుబడుల స్వర్గధామంగా మారుతోందనడం అతిశయోక్తి కాదు. సీఐఐ సదస్సును విజయవంతం చేయడంలోనూ, తాజాగా దావోస్ లో ప్రముఖ సంస్థల ప్రతినిధులు, యాజమాన్యాలతో చర్చలు జరిపి ఏపీలో పెట్టుబడులకు ఒప్పందాలను సాధించడంలోనూ మంత్రి లోకేశ్ పోషిస్తున్న పాత్ర ఎనలేనిదనే చెప్పాలి. అమరావతిని క్వాంటమ్ క్యాపిటల్ గా మార్చేందుకు ఎనలేని కృషి చేస్తున్నారు. గూగుల్, మెటా, విప్రో, ఇన్ఫోసిస్ కాగ్నిజెంట్, మైక్రోసాఫ్ట్ వంటి గ్లోబల్ టెక్ సంస్థలు ఏపీలో పెట్టుబడికి ఆసక్తి చూపుతున్నాయంటే అందుకు కారణం మంత్రి నారా లోకేశ్ పరిచయం చేసిన స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నినాదమే అని చెప్పుకోవాలి అంతేకాకుండా అమరావతిలో దేశంలోనే అత్యుత్తమ ఏఐ యూనివర్సిటీ స్థాపన దిశగా అడుగులు వేస్తున్నారు. ఆర?ంజీ గ్రూప్ వంటి సంస్థలు పెట్టుబడులకు ముందుకు వస్తున్నాయంటే అది ఆ సంస్థకు మంత్రి నారా లోకేశ్ కల్పించిన నమ్మకం. కేవలం పెట్టుబడులను రప్పించడమే కాదు రాబోయే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పని చేస్తున్నారు.

### పంచాయితీరాజ్ మంత్రిగా విజయాలు...

2017 నుంచి 2019 సంవత్సరం నారా లోకేశ్ ఏపీ పంచాయితీరాజ్ మంత్రిగా పనిచేశారు. తన పదవి బాధ్యతలకు వన్నె తెచ్చేలా ఆయన ఎన్నో విజయాలను సాధించారు. దేశంలోనే తొలిసారిగా ఏపీలోని గ్రామాల్లో ఎల?డీ వీధి దీపాలను ఏర్పాటు చేసి రికార్డు సృష్టించారు. 23వేల కిలోమీటర్లకు పైగా గ్రామీణ రహదారులను అభివృద్ధి చేసి చూపించారు. అంతటితో ఆగకుండా పల్లెల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచారు.

### రియల్ టైమ్ గవర్నెన్స్ కు ఆద్యులు....

ఏపీలో రియల్ టైమ్ గవర్నెన్స్ కు మంత్రి నారా లోకేశ్ బీజం వేశారు. మొన్నటికి మొన్న మొంథా తుఫాను సమయంలో వీలైనంత తక్కువ నష్టం కలిగేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోగలిగిందంటే దానికి కారణంగా రియల్ టైమ్ గవరట?్నన్స్ అనే చెప్పుకోవాలి. సీఎం చంద్రబాబు నాయుడుతో కలిసి తుఫాను పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేశారు నారా లోకేశ్. అంతేకాకుండా నష్ట నివారణ చర్యలు, సహాయక చర్యలను నిరంతరం పర్యవేక్షిస్తూ తండ్రికి తగ్గ తనయుడు అనిపించుకున్నారు. అంతేకాకుండా పాలనను డిజిటలైజ్ చేస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య దూరాన్ని తగ్గిస్తున్నారు. అందుకోసం వాట్సాప్ గవర్నెన్స్ ను మన మిత్ర పేరిట డెవలప్ చేశారు. దాని ద్వారా 160కి పైగా ప్రభుత్వ సేవలను అందిస్తున్నారు. వాటర్ ట్యాంకర్లకు జియో ట్యాగింగ్, డ్రోన్ల ద్వారా భూముల సర్వే వంటి వినూత్న ప్రయోగాలు నారా లోకేశ్ పాలనా దక్షతకు నిదర్శనంగా చెప్పుకోవచ్చు



### విద్యా రంగంలో సంస్కరణలు.......

చదవడం అంటే కేవలం పుస్తకాల్లో ఉన్నది నేర్చుకోవడం కాదు.. భవిష్యత్తును నిర్మించగలిగే విధంగా విద్యను అభ్యసించడం అని విశ్వసిస్తారు మంత్రి నారా లోకేశ్. అందుకే కేవలం డిగ్రీలకే పరిమితం కాకుండా యువత పరిశ్రమలకు తగిన నైపుణ్యం నేర్చుకొని ఉపాధి పొందాలని ఆకాంక్షించారు. అనుకున్నట్లుగానే స్కిల్ డెవలప్మెంట్ కు పెద్దపీట వేస్తున్నారు. కేవలం ఉద్యోగాలు, ఉపాధి, వ్యాపారాలకే పరిమితం కాకుండా విద్యార్థులు భవిష్యత్తులో రాజకీయాల్లోనూ రాణించేలా మాక్ అసెంబ్లీని నిర్వహించి చరిత్ర సృష్టించారు. డిజిటల్ విద్యా విధానాన్ని పాఠశాల స్థాయి నుంచే అందుబాటులోకి తీసుకొచ్చారు అంతేకాకుండా నాణ్యమైన విద్య అందించాలనే సంకల్పంతో డీఎస్సీ ద్వారా వేలాది టీచర్ పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. తద్వారా నిరుద్యోగుల కలను సాకారం చేయడమే కాకుండా, విద్యా వ్యవస్థనూ బలోపేతం చేశారు. తల్లిదండ్రులను కూడా విద్యా వ్యవస్థలో భాగం చేస్తూ మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ లను నిర్వహించి దేశానికే ఏపీని ఆదర్శంగా నిలుపుతున్నారు

### ప్రజా దర్బార్ తో అభయం....

ప్రజలకు ప్రభుత్వానికి మధ్య దూరాన్ని తగ్గించి.. ప్రజా సమస్యలను తక్షణం పరిష్కరించేందుకు మంత్రి నారా లోకేశ్ ప్రజా దర్బార్ ను పరిచయం చేశారు. కేవలం తాను మాత్రమే కాకుండా ప్రతి శాసనసభ్యుడు, లోక్ సభ సభ్యుడు ప్రజా దర్బార్ నిర్వహించేలా చర్యలు తీసుకున్నారుతద్వారా ప్రతిరోజూ వేలాది మంది బాధితులు ప్రజాప్రతినిధులను నేరుగా కలిసి వారి వినతులను ఇచ్చే ఆస్కారం కల్పించారు. తాను కూడా వినతులను పరిశీలించడమే కాకుండా అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు జారీ చేసి ప్రజలకు ప్రభుత్వం పట్ల విశ్వాసాన్ని పెంచుతున్నారు

### ప్రతిష్టాత్మక అవార్డులు....

నారా లోకేశ్ పనితీరుకు గుర్తింపుగా ఎన్నో అవార్డులు ఆయనను వెతుక్కుంటూ వచ్చాయి. వాటిల్లో మచ్చుకు స్కోచ్ పర్సన్ ఆఫ్ ది ఇయర్ ఒకటి. గవర్నెన్స్ లో అత్యుత్తమ సామర్థ్యాన్ని ప్రదర్శించినందుకు గానూ ఈ అవార్డును



లోకేశ్ 2018లో అందుకున్నారు. అదే ఏడాది బిజినెస్ వరల్డ్ డిజిటల్ లీడర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు కూడా మంత్రి నారా లోకేశ్ ను వరించింది. వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ కు చెందిన నెట్వర్క్ ఆఫ్ గ్లోబల్ ఫ్యూచర్ కౌన్సిల్స్ లో చోటు దక్కించుకున్న ఏకైక భారతీయ రాజకీయ నాయకుడు మంత్రి నారా లోకేశ్ మాత్రమే అనడంలో ఎటువంటి సందేహం లేదు.

### జెడ్-జెడ్ నాయకుడిగా.

వినే ఓర్పు.. సమస్యను తీర్చే నేర్పు ఉన్న నాయకుడిగా నారా లోకేశ్ కు యువతలో క్రేజ్ ఉంది. విద్యార్థుల వికాసానికి, నిరుద్యోగుల ఆకాంక్షలను నెరవేర్చడానికి ఆయన చేస్తున్న కృషిని అనునిత్యం అభినందిస్తోందని ఏపీ యువత. అందుకే దేశ విదేశాల్లో ఉన్నవారు కూడా తమ నాయకుడిగా ఆయన్ను చూస్తున్నారు. జెడ్-జెడ్ నాయకుడయ్యే అన్ని డైనమిక్ లక్షణాలు ఆయనలో ఉన్నాయని అంటున్నారు. అందుకే తమ ఆకాంక్షలను, ఆశయాలను నెరవేర్చే నాయకుడిగా నారా లోకేశ్ ను ముందు వరుసలో ఉంచుతున్నారు.

### స్వర్ణాంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా...

సీఎం చంద్రబాబు నాయుడు విజన్ 2047 లక్ష్య సాధనే ధ్యేయంగా మంత్రి నారా లోకేశ్ ముందుకు సాగుతున్నారు. 2047 నాటికి ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యంగా లోకేశ్ పని చేస్తున్నారు. తండ్రి అయిన సీఎం చంద్రబాబు నాయుడి అనుభవం, మంత్రిగా ఉన్న లోకేశ్ ఆధునిక ఆలోచనలు తోడైతే స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణం సుసాధ్యమని ప్రజలు బలంగా విశ్వసిస్తున్నారు. మంగళగిరి మట్టి నుంచి దావోస్ వేదికల వరకు లోకేశ్ ప్రస్థానం కేవలం ఒక వ్యక్తి ఎదుగుదల కాదు, అది ఒక రాష్ట్రం మళ్లీ పుంజుకుంటున్న తీరుకు ప్రతిరూపం అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

సేకరణ
డాక్టర్ గ్లోరి యానెట్ సౌపాటి పార్లమెంట్ అధికార ప్రతినిధి
తెలుగుదేశం పార్టి
బాపట్ల పార్లమెంట్

## భీష్మ ఏకాదశికి ముస్తాబైన ఆలమూరు జనార్ధన స్వామివారి రథం



**ఆలమూరు, జనవరి 24(అఖండ భూమి న్యూస్):**నవ జనార్ధన ఆలయాల్లో అత్యంత ప్రముఖమైన ఆలమూరు శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ జనార్ధన స్వామి వారి కళ్యాణ మహోత్సవం, రథోత్సవానికి ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయి. మండలంలోని అత్యంత ప్రఖ్యాతి చెందిన, భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చే రథోత్సవం కావున అందుకు తగినన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు.నూతన రంగులతో అందంగా స్వామివారి రథాన్ని తీర్చిదిద్దారు. రథోత్సవానికి జరుగుతున్న ఏర్పాట్లను శనివారం ఆలమూరు ఎంపీడీవో ఏ రాజు పరిశీలించారు. కళ్యాణ మహోత్సవ, రథోత్సవాలకు ఆహ్వానం పలుకుతూ ఆలయ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు, సభ్యులు ప్రముఖులందరికీ ఆహ్వాన పత్రికలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు అంగర భగవానాచార్యులు, ఖండవల్లి ప్రభాకరాచార్యులు, అయినవిల్లి శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

## జనవరి 26 న పొన్నూరులో జరగబోవు మాల మహా సభను విజయవంతం చేయండి: త్రిపురాంతకం అంబేద్కర్ యూత్



**త్రిపురాంతకం జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** మాల మహాసభ మాల మహానాడు ఆధ్వర్యంలో పొన్నూరులో రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సభ 26-01-2026 సోమవారం జరగబోవు భారీ బహిరంగ సభకు ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పెదపూడి విజయ్ కుమార్ ఎస్సీ కమిషన్ మెంబర్ డాక్టర్ పాకనాటి గౌతమ్ రాజు మాల మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు మల్లెల వెంకట్రావు మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గొల్ల అరుణ్ కుమార్ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు గోదా జాన్ పాల్ ఇంకా మరి కొంతమంది పెద్దలు ఈ మీటింగ్ నకు ముఖ్య అతిథులుగా విచ్చేయుచున్నారు కావున మన త్రిపురాంతకం అంబేద్కర్ కాలనీ నుంచి యూత్ భారీగా తరలి వెళ్లి మద్దతు తెలుపటం మన హక్కు మరియు మన బాధ్యత అని అంబేద్కర్ యూత్ మీడియా సమావేశంలో తెలిపారు

## నందికొట్కూరు పట్టణం మున్సిపాలిటీ వార్డులలో పర్యటించిన కమిషనర్ జి. వెంకటరామిరెడ్డి



**నందికొట్కూరు జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు మున్సిపాలిటీ పట్టణం కమిషనర్ జి.వెంకటరామిరెడ్డి ఈ రోజు ఉదయం 5.00 గంటల నుండి శానిటేషన్ లో భాగంగా హాస్పటల్ రోడ్డు, చైతన్య స్కూల్ ప్రక్కన నూతనంగా డ్రైవ్ వేస్తుండగా పరిశీలించడం జరిగింది. అనంతరం విద్యానగర్ ఏరియాలోని అన్ని లైన్స్ తిరిగి అక్కడ ఉన్న సమస్యలు కాలనీవాసులను అడిగి తెలుసుకున్న కమిషనర్ వాటిని త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం అక్కడ ఉన్న హాస్టల్ ను సందర్శించి వార్డెన్ ద్వారా అక్కడ ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో 11వవార్డుఇంచార్జ్ రజినికుమార్ రెడ్డి, సచివాలయం సిబ్బంది, శానిటేషన్ వర్కర్స్, మునిసిపల్ సిబ్బంది, పాల్గొన్నారు

## స్వచ్ఛ.. స్వర్ణాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు జీవిత లక్ష్యం : ప్రత్తిపాటి

ప్రభుత్వానికి ప్రజలు సహకరిస్తేనే స్వచ్ఛాంధ్ర సాకారమవుతుంది

బహిరంగ ప్రదేశాల్లో మలమూత్ర విసర్జనను కట్టడి చేయండి

మున్సిపల్ అధికారులు, స్థానిక కూటమినాయకులు, ప్రజలతో కలిసి స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర ర్యాలీలో పాల్గొన్న మాజీమంత్రి ప్రత్తిపాటి





**చిలకలూరిపేట జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** స్వచ్ఛాంధ్ర : స్వర్ణాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు జీవిత లక్ష్యమని, నాయకుడి ఆలోచనల సాకారం ప్రజలందరి బాధ్యతని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు స్పష్టంచేశారు. శనివారం పట్టణంలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర -- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆయన ప్రజలు, పారిశుధ్య కార్మికులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారిని ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వ లక్ష్యాల సాధనకు ప్రజలు తప్పనిసరిగా సహకరించాలని, బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తే అంతిమంగా అందరూ నష్టపోతారని ప్రత్తిపాటి తెలిపారు. పట్టణంలో బహిరంగ మల,మూత్ర విసర్జన జరగకుండా మున్సిపల్ సిబ్బంది, స్థానిక కౌన్సిలర్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. చెత్తతో నిండి, దుర్గంధం వెదజల్లే వీధుల పరిశుభ్రతతపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు. ఎప్పటికప్పుడు ప్రజలకు తగు సూచనలు చేస్తూ, వారిని కూడా శుభ్రతలో భాగస్వాములను చేయాలని ప్రత్తిపాటి సూచించారు. ఆరుబయట మలమూత్ర విసర్జన చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, వారిలో మార్పువచ్చేలా వినూత్నంగా ప్రచారం చేపట్టాలని ఎమ్మెల్యే మున్సిపల్ యంత్రాంగాన్ని ఆదేశించారు. అవసరమైతే ప్రజాసేవను ఇష్టపడే బాధ్యతాయుత వ్యక్తులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో ప్రత్యేక కమిటీలు ఏర్పాటుచేసి, పట్టణ అపరిశుభ్రతపై ప్రజల్లో చైతన్యం కలిగించాలన్నారు. స్థానిక వెంకటేశ్వర స్వామి దేవాలయం, ఆర్యవైశ్య కల్యాణ మండపం వెనుక అపరిశుభ్రంగా ఉన్న బజార్ లో రూ.2లక్షల నిధులతో కాంక్రీట్ వేయించి, రంగులద్ది, మొక్కలు ఏర్పాటుచేసిన ఆలయ కమిటీ సభ్యుల్ని ప్రత్తిపాటి అభినందించారు. పట్టణంలో అదేవిధంగా అపరిశుభ్రంగా ఉన్న వీధులసమస్యను మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, టీడీపీ నాయకులు మురకొండ మల్లిబాబు, కొత్త కోటేశ్వరరావు, కనమర్లపూడి రమేష్, తోట బ్రహ్మస్వాములు, కొండా వీరయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు బేరింగ్ మౌలాలి, జంగా సుజాత, కంచర్ల కరుణ, కునలా ప్రమీల, తెలుగు మహిళా నాయకులు, కూటమి నాయకులు, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నందికొట్కూరు లో ఘనంగా 16 వ జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమం




రాజనీతి శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో....

**నందికొట్కూరు జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ఎఫ?సి ప్రిన్సిపల్ రంగముని అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ ప్రతి భారతీయ పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకోవాలని మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉందని వివరించారు. అనంతరం వైస్ ప్రిన్సిపల్ పి.రవి మాట్లాడుతూ దేశ భవిత యువతపై ఆధారపడి ఉందని యువత రాజకీయ ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని మరియు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. అనంతరం ఐక్యుఎసి కోఆర్డినేటర్ డాక్టర్ బి పరిమిలాదేవి ప్రసంగిస్తూ దేశ భవిత యువతపై ఆధారపడి ఉందని యువత అప్రమత్తంగా ఉండి తమ ఓటు హక్కును ఎన్నికలలో నిజాయితీగా వినియోగించు కొన్ని మంచి ప్రభుత్వాలను ఏర్పాటు చేయడానికి కృషి చేయాలని కోరారు. అనంతరం ప్రోగ్రాం కన్వీనర్ డాక్టర్ ఆర్ రఘుపతి రెడ్డి మాట్లాడుతూ 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ ఓటు వజ్రాయుధం లాంటిదని, బుల్లెట్ కన్నా బ్యాలెట్ ఎంతో శక్తివంతమైనదని వివరిస్తూ ఓటరు ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా మంచి నాయకులను ఎన్నుకొని దేశాభివృద్ధికి తోడ్పడాలని వివరించారు. అనంతరం డాక్టర్ ఎం అన్వర్ హుస్సేన్, సి భాస్కర్ మరియు కే ఖాజా హుస్సేన్ లు ప్రసంగిస్తూ యువత తమ ఓటు హక్కును ఎన్నికల్లో వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని విజయవంతం చేయడానికి దోహదపడాలని తెలియజేశారు. అనంతరం ఎస్సే రైటింగ్ మరియు ఎలుక్యూషన్ కాంపిటీషన్లో గెలుపొందిన విజేతలకు కళాశాల ప్రిన్సిపల్ చేతులమీదుగా బహుమతులను అందజేశారు. అనంతరం ప్రోగ్రాం కన్వీనర్ అధ్యాపకులు మరియు విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. అధ్యాపకులు మరియు విద్యార్థులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని విజయవంతం చేశారు.

## రోడ్డు నిర్మాణం పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్



**కాకినాడ జిల్లా కిర్లంపూడి, జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** రోడ్డు నిర్మాణం పనుల్లో పూర్తి నాణ్యతా ప్రమాణాలు పాటించాలని జిల్లా టిడిపి అధ్యక్షులు,జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్ అన్నారు. గత కొంతకాలంగా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టక ప్రజలు పడుతున్న అవస్థలను చూచి ఎట్టకేలకు జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ పాలకవర్గ సభ్యులు జ్యోతుల నెహ్రూ చొరవతో నిర్మిస్తున్న వీరవరం,రాజుపాలెం తారు రోడ్డు పనులను జ్యోతుల నవీన్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ కుమార్ మాట్లాడుతూ గత కొంతకాలంగా రోడ్డు నిర్మాణ పనులు నిలిచిపోవడంతో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కృషి వల్ల వీరవరం రాజుపాలెం తారు రోడ్డు పనులను చేపట్టడం జరిగిందన్నారు. రోడ్డు నిర్మాణం పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అధికారులను, కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట రవి, ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరంరెడ్డి కాశీబాబు, వీరవరం సొసైటీ చైర్మన్ తోట గాంధీ, గంధం ఈశ్వరరావు, వీరవరం టీడీపీ పార్టీ ప్రెసిడెంట్ గొల్లపల్లి సూరిబాబు,రాజుపాలెం టీడీపీ నాయకులు గొడే దొరబాబు, బొదిరెడ్ల సుబ్బారావు. గణేసుల లక్ష్మణరావు, వీరవరం కూటమి యూత్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటుదాం భవిష్యత్తుకి భద్రత కల్పిద్దాం

ఎంపీడీవో అద్దూరి శ్రీనివాసరావు

డిప్యూటీ ఎంపీడీవో పద్మావతి

మొక్కలు నాటండి భవిష్యత్తుకి భద్రత కల్పిద్దాం అని కర్లపాలెం

ఎంపీడీవో అద్దూరి శ్రీనివాసరావు

డిప్యూటీ ఎంపీడీవో పద్మావతి అన్నారు



**రిపోర్టర్ వినయ్ జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** కర్లపాలెం మండల పరిషత్ కార్యాలయం వద్ద శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర పై విద్యార్థిని విద్యార్థులకు పుర ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తు భద్రంగా ఉండాలంటే పరిసరాలును పరిశుభ్రంగా ఉంచుకోవాలని మొక్కలు నాటాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో పద్మావతి , మండల విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎన్ విజయ శ్రీ, స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి విజయశ్రీ, హెల్త్ సిబ్బంది ఉపాధ్యాయులు ఇన కొల్లు పోలీసు రావు వీర జ్యోతి సుబ్బారెడ్డి అంగన్వాడి కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు

# రైతు నేత అప్పల రాజును వెంటనే విడుదల చేయాలని

సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సభ్యులు ఎం నాగేశ్వరావు డిమాండ్ చేశారు.

**నందికొట్కూరు జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు పట్టణంలో సుంకులమ్మ గుడి ఎదురుగా భరత్ కాంప్లెక్స్ ఆవరణలో శనివారం గోడపత్రికలను సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.నాగేశ్వరావు జిల్లాకమిటీ సభ్యులుగంధం నాగముణి, పగిడాలమండల కన్వీనర్ పి.ఫకీర్ సాహెబ్,బంగ్లా మండలం కన్వీనర్ ఎం.కరుణ,సిపిఎం నాయకులు టి గోపాలకృష్ణ, టి ఓబులేష్,ఎస్ ఉస్మాన్ భాషక్ ఈశ్వరమ్మ,సి నాగన్న, సాజిదాబీ, లక్ష్మిదేవమ్మ, వీరమ్మ తదితరులు పాల్గొని విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం 2013 చట్టానికి భిన్నంగా రైతుల భూములను బలవంతంగా సారవంతమైన లక్షలాది ఎకరాల భూములను పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్పొరేట్ శక్తుల కోసం లాక్కుంటున్నారని



వారు ఆరోపించారు. మత్స్య కార్మికుల కోసం రైతుల కోసం అండగా నిలబడిన రైతు సంఘం నాయకుడు అప్పలరాజు పై పిడి చట్టం కేసు నమోదు చేసి జైల్లో పెట్టడం విచారకరమన్నారు.అన్యాయంగా అరెస్టు చేసిన అప్పలరాజును వెంటనే విడుదల చేయాలని బలవంతపు భూసేకరణ ఆపాలని లేనియెడల ఆందోళన ఉధృతం చేస్తామనివారు హెచ్చరించారు. ప్రభుత్వ భూములను పెట్టుబడిదారులకు ఎకరా భూమి 99 పైసలకు తాకట్టు పెట్టడం అంటే ఇది రాష్ట్రాన్ని తాకట్టు పెట్టడంతప్ప మరోటి కాదన్నారు. నిజంగా లోకేష్ కి పెట్టుబడిదారులకు ఊడిగం చేయాలనుకుంటే లోకేష్ వారి కుటుంబ సభ్యులపై ఉన్న ఆస్తులను 99 పైసలకే ఇవ్వాలని వారి డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆస్తులు ప్రజల ఆస్తులని అవి ప్రజల అవసరాల కోసం మాత్రమే ఉపయోగించాలని వారు తెలిపారు. బంగ్లా మండలం తంగడంచ ఫారం భూములను 2014లో అధికారంలోకి వచ్చిన సందర్భంగా చంద్రబాబు నాయుడు1628 ఎకరాల సారవంతమైన భూములను అంబుజాకు, జైన్ పరిశ్రమకు అప్పజెప్పారు ఈ ప్రాంతంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని మోసం చేసి భూమిని పెట్టుబడుదారులకు అప్పజెప్పడం జరిగిందని 11 సంవత్సరాల అవుతున్న ఒక్కరికి ఉద్యోగాలు వచ్చిన లేదని ఇలాంటి రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు లక్షలాది ఎకరాల భూములను పెట్టుబడిదారులకు ధారాదత్తం చేస్తున్నారని వారు ఆరోపించారు ప్రజల తరపున రైతుల తరపున పోరాడుతున్న అప్పలరాజును పీడీ యాక్ట్ పెట్టి జైల్లో పెట్టడం విచారకరమని వారు తెలిపారు.

# నంద్యాల గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ గ్రౌండ్ నందు గణతంత్ర దినోత్సవ వేడుకల కొరకు నిర్వహించిన పోలీస్ కవాతు రిహార్సల్స్ ను పరిశీలించిననంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్. ఐపీఎస్

**నందికొట్కూరు జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల పట్టణ కేంద్రంలోని గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ గ్రౌండ్ నందు గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణనలో భాగంగా కొరకు పోలీస్ కవాతును నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్.ఐపీఎస్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టర్ మంజునాథ్ పెరేడ్ కమాండర్ గా వ్యవహరిస్తూ పోలీస్ కవాతు రిహార్సల్స్ నిర్వహించారు.ముందుగా పెరేడ్ కమాండర్ జిల్లాఎస్పీకి గౌరవ వందనం సమర్పించి, కవాతు పరిశీలన కొరకు ఆహ్వానించగా, ఎస్పీ పరేడ్ కవాతు పరిశీలన వాహనంలో పర్యటించి కవాతులో ఉన్న బలగాలను పరిశీలించి తిరిగి వేదిక వద్దక చేరుకొనగా, అనంతరం అతిధిగారి ప్రసంగం ముగిసిన అనంతరం ద్వితీయ పరేడ్ కమాండర్ పరేడ్ మార్చింగ్ నిర్వహించినారు.ఆద్యంతం సాగిన ఈ కవాతు రిహార్సల్స్ లో పోలీస్ అధికారులు, ఏ ఆర్ పోలీసులు,సివిల్పోలీసులు,హోంగార్డ్సద సిబ్బంది,ఎన్.సి.సివిధ్యార్థులు,స్కౌట్ విద్యార్థులు, పోలీస్ బ్యాండ్ వారి ప్రదర్శన కన్నుల పండుగగా ఉందని, ది.26.01.2026 తేది సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలలో నిర్వహించు కవాతు ఇంకా అద్భుతంగా నిర్వహించాలనిజిల్లాఎస్పీ కొన్ని సూచనలు తెలియజేశారు. అనంతరం పోలీసు జాగిలాలు “హాని,మార్షల్ “ గ్రౌండ్ నందు చేసిన విన్యాసాలు చూపరులను మంత్రముగ్దులను చేసింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిలు, పాఠశాల విద్యార్థులు హాజరవుతున్ననేపథ్యంలో ప్రతిష్టమైన భద్రతా చర్యలు తీసుకొని, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయంగా చేసుకుంటూ,గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లాపోలీస్ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ తో పాటు నంద్యాల సబ్ డివిజన?ఎస్ పిఎం.జావళి ఐపీఎస్, రిజర్వు ఇన్స్పెక్టర్లు బాబు,మంజునాథ్,సురేష్ బాబు ఆర?స?లు ఉమామహేశ్వర



రెడ్డి,మనోహర్ లు పాల్గొన్నారు.

# ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం నుంచి కేసి కెనాల్ కు సాగునీరు విడుదల

నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.

**నందికొట్కూరు జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా, నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల మండలం ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం నాలుగు గేట్ల ద్వారా 1000 క్యూసెక్కులు, మల్యాల పంపు హౌస్ రెండు మోటార్ల ద్వారా 600 క్యూసెక్కులు, మొత్తం 1600 క్యూసెక్కుల నీరు కేసీ కెనాల్ ఆయకట్టు రైతులకు నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ప్రత్యేక చొరవతో శనివారం సాగునీరు విడుదల చేయడం జరిగిందనీ నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. గత డిసెంబర్ 2వ తేదీ నంద్యాల జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ఇరిగేషన్ అడ్వైజరీ బోర్డు సమావేశంలో అందుబాటులో ఉన్న నీటి నిల్వలు, వివిధ



ప్రాజెక్టుల నిర్వహణ పరిస్థితి,ఈ రబీ సాగుకు అవసరమైన నీటి లభ్యతపై సమగ్రంగా చర్చించి,ఈ జనవరి 15 తరువాత కే.సి.కెనాల్?కు నీరు అందుబాటులో ఉండదని స్పష్టమైన నిర్ణయం ప్రభుత్వం తీసుకోవడం జరిగిందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. తుంగభద్ర డ్యాంలో గేట్లకు చేపట్టిన అత్యవసర మరమ్మత్తుల కారణంగా డ్యాం నుండి నీటి విడుదల పరిమితమై, అందుబాటులో ఉన్న నీటి పరిమాణం గణనీయంగా తగ్గిపోయిందనీ,ఈ సాంకేతిక పరిస్థితుల నేపథ్యంలోనే నీటి సరఫరా విషయంలో కొంత జాప్యం జరిగిందన్నారు.ఈ ఏడాది ఖరీఫ్ లో కే.సి. కెనాల్ పరిధిలోని మొత్తం ఆయకట్టు ఒక పంటకు పూర్తి సాగు నీరు అందించడం జరిగిందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. రబీ పంటను కాపాడుకునేందుకు ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని, అవాస్తవ ప్రచారం రైతులు నమ్మవద్దని ఎంపీ బైరెడ్డి శబరి విజ్ఞప్తి చేశారు.

# రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని అధికారులకు సూచించిన ఎమ్మెల్యే తాడిపర్తి చంద్రశేఖర్

**త్రిపురాంతకం జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం మండలంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సమావేశపు హాలు నందు అన్ని శాఖల అధికారులతో సర్వసభ్య సమావేశం ఎంపీపీ ఆళ్ల సుబ్బమ్మ అధ్యక్షతన శనివారం ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే తాడిపర్తి చంద్రశేఖర్ హాజరయ్యారు ఈ సమావేశంలో ఆయన అధికారులను గ్రామాల అభివృద్ధికి గ్రామాలలోని సర్పంచులను ఎంపీటీసీలను సవినయంగా కలుపుకొని అభివృద్ధి దిశగా అడుగులు వేయాలని వారికి సూచించారు పలువురు సర్పంచులు ఉచితంగా పనులు చేపట్టి వాటికి బిల్లును మార్చుకునే విధంగా తీర్మానాలు ఇవ్వాలని పలువురు సర్పంచులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారని ముందుగా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులను గ్రామాల అభివృద్ధికి వెచ్చించాలి కానీ పనులు చేయకుండా బిల్లులు మార్చడం సరికాదని ఎంపీడీవో రాజ్ కుమార్ కు సూచించారు అదేవిధంగా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు గ్రామాలలో ఎంపీటీసీ సర్పంచులను కలుపుకొని మెడికల్ క్యాంపులు నిర్వహించి క్యాన్సరు కిడ్నీ లాంటి వ్యాధులపై గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన వారిని కోరారు ఎన?స్పి అధికారులు ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రమైన త్రిపురాంతకేశ్వర మరియు బాల త్రిపుర సుందరి దేవి ఆలయాలకు మహాశివరాత్రి ఉత్సవాల లో భాగంగా భక్తులు భారీగా హాజరయ్యేందుకు నాగార్జునసాగర్ ప్రధాన కాలువపై అదనపు బ్రిడ్జిని నిర్మించేందుకు ప్రభుత్వానికి నివేదికలు పంపాలని అదేవిధంగా మహాశివరాత్రి ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఎన?స్పి అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆళ్ల ఆంజనేయ రెడ్డి త్రిపురాంతకం సర్పంచ్ పొన్న. వెంకట లక్ష్మి తాసిల్దార్ చీరాల కృష్ణమోహన్ ఎంపీడీవో జి రాజ్ కుమార్ అన్ని శాఖల అధికారులు సర్పంచులు ఎంపీటీసీలు ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది




పాల్గొన్నారు

# నందికొట్కూరు మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా స్వచ్ఛ ఆంధ్ర.. స్వర్ణాంధ్ర పై అవగాహన కార్యక్రమం

నందికొట్కూరు మున్సిపాలిటీ కమిషనర్ జి. వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో....



**నందికొట్కూరు జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** నందికోట్కూరు పురపాలక సంఘం రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ నెల థీమ్ అయినటువంటి జీరో గ్యాప్ శానిటేషన్ వ్యక్తిగత పరిశుభ్రత మరియు వ్యక్తిగత టాయిలెట్ల నిర్వహణ అనే అంశంపై స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా మునిసిపల్ ఆఫీసు నుండి పాత బస్టాండు వరకు మెగా క్లీనింగ్ డ్రైవ్ చేపట్టి రోడ్ మీద చెత్త మొత్తం క్లియరెన్స్ మరియు ప్లాస్టిక్ చెత్తను క్లియర్ చేయడం జరిగింది. అనంతరం మునిసిపల్ కార్యాలయంలొ వ్యక్తిగత పరిశుభ్రత, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్వహణ,ప్రతి సంవత్సరానికి సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్, కమ్యూనిటీ టాయిలెట్ల వినియోగం మరియు బహిరంగ మలమూత్ర విసర్జన నిషేధంపై బ్యానర్లు, స్లోగన్లతో అవగాహన కార్యక్రమం నిర్వహించి, ప్రతిజ్ఞ చేపట్టడం జరిగింది.వార్డ్ శానిటేషన్ సెక్రేటరిలు తమ పరిధిలోని ఉన్నటువంటి విద్యా సంస్థలలోని విద్యార్థులకు వారి ప్రదానపాధ్యాల వారి ఆధ్వర్యంలో వ్యక్తిగత పరిశుభ్రత, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్వహణ,ప్రతి సంవత్సరానికి సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్, కమ్యూనిటీ టాయిలెట్ల వినియోగం మరియు బహిరంగ మలమూత్ర విసర్జన నిషేధంపై బ్యానర్ల,స్లోగన్లతో అవగాహన కార్యక్రమం నిర్వహించి,ప్రతిజ్ఞ చేపట్టడం. చేపట్టడమైనది. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, విద్యార్థి,విద్యార్థినీలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# గిరిజన చైతన్య యాత్ర సభ

**కర్లపాలెం రిపోర్టర్ వినయ్ జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** ఎస్ టి ఎస్ సి వర్గాల సమస్య పరిష్కరణకు మాజీ ఎస్సీ ఎస్టి కమిషనర్ శంకర్ నాయక్ గారు కర్లపాలెం మండలంలోని యానాది సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అయినటువంటి యాకసిరి నరసింహారావు గారిని కలిసి సమస్యలను తెలుసుకున్నారు రేపు జరగబోయే ఎస్సీ ఎస్టీ ల సమస్యల పరిష్కరణ సభలకు హాజరు కావలసిందిగా ఆహ్వానించారు.



# శ్రీ భాషితలో వసంత పంచమి వేడుకలు

-సరస్వతి దేవికి పోలపల్లి సుందర్ ప్రత్యేక పూజలు..

-చిన్నారులకు అక్షరాభ్యాసం..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, ఆర్మూర్ పట్టణం 23వ వార్డులోని శ్రీ భాషిత పాఠశాలలో వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ భక్తిశ్రద్ధలతో, సరస్వతీ దేవికి పూజలు చేశారు. చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించి, చదువుపై శ్రద్ధ, జ్ఞాపకశక్తి పెరగాలని పూజలు నిర్వహించారు. అనంతరం పోలపల్లి సుందర్ మాట్లాడుతూ సరస్వతి దేవి పుట్టినరోజు నాడు వసంత పంచమి జరుపుకుంటామని, వసంత పంచమి విద్యార్థుల జీవితంలో జ్ఞాన ప్రకాశానికి ప్రతీక అని, అక్షరాభ్యాసం ద్వారా చిన్నారుల విద్య ప్రస్థానానికి శుభారంభం జరుగుతుందన్నారు. భక్తిని చదువుతో జోడించినప్పుడే విద్యభ్యాసం పరిపూర్ణమవుతుందని తెలిపారు. ఈనెల 23 నుండి వచ్చే నెల 10వ తేదీ వరకు అడ్మిషన్ తీసుకున్న విద్యార్థులకు కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ ప్రత్యేక బహుమతులను ఇస్తామని ప్రకటించారు. ఇట్టి అవకాశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ వేడుకల్లో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సూరారంలో మెయిన్ రోడ్డు లో ఉన్న ట్రాన్స్ ఫార్మర్ షిఫ్ట్ చేయాలని విజ్ఞప్తి

కోలా రవీందర్ ముదిరాజ్

**కుత్బుల్లాపూర్ జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** ఎకుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం మెయిన్ రోడ్డు లో ఉన్న ట్రాన్స్ ఫార్మర్ను తొలగించాలని ఏఈ వీరేశం కు, డిఈ శ్రీనివాస్ కు స్థానిక కార్పొరేటర్ కు, సామాజిక, పర్యవరణ ప్రేమికుడు, కొలా రవీందరు ముదిరాజ్ వినతిపత్రం ఇచ్చారు. కాలనీ కి వందలాది భారీ వాహనాలు తిరుగు తాయని,దీని వల్ల ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయని గతంలో దీనికి ఒక లారీ కూడా తగిలిన ఆనవాళ్లను అధికారులకు చూపించారు. స్థానికులు అందరూ కలిసి ఏఈ, డీఈ లకు వివరించారు. త్వరలోనే దాన్ని పైకి, ప్రక్కకు, మార్చే విధంగా ఆలోచన చేస్తానని ఆయన హామీఇచ్చారు. సమస్యను గత 5 సంవత్సరాలనుండి ప్రజావాణి లో కుడా వినతి పత్రం ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు కృష్ణారెడ్డి, రాజు, హుస్సేన్, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# నందికొట్కూరు మున్సిపాలిటీ నూతన రెవెన్యూ ఆఫీసర్ గా బి. బాబు బాధ్యతలు

**నందికొట్కూరు జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు మున్సిపాలిటీ నూతనంగా రెవిన్యూ ఆఫీసర్ గా బి. బాబు బాధ్యతలు చేపట్టడం జరిగింది. ఈయన నరసరావుపేట మున్సిపాలిటీ నుండి ఇక్కడికి రావడం జరిగింది. ఇక్కడ పనిచేస్తున్న రెవెన్యూ ఆఫీసర్ మధుబాబు ప్రొద్దుటూరు మున్సిపాలిటీకి బదిలీ కావడం జరిగింది.



# హెచ్ సి స్వామికి ఏఎస్ఐ గా పదోన్నతి



**ఆలమూరు, జనవరి 24(అఖండ భూమి న్యూస్):** ఆలమూరు పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న డిఎస్ స్వామి కి ఏఎస్ఐ గా పదోన్నతి లభించింది. ఇటీవల ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో పనిచేస్తున్న హెచ్సీలకు పదోన్నతులు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో స్వామికి ఏఎస?గా పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. స్వామి గత కొద్దికాలంగా రావులపాలెం రూరల్ సర్కిల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఏఎస?గా పదోన్నతి పొందిన డిఎస్ స్వామిని రావులపాలెం రూరల్ సీఐ సిహెచ్ విద్యాసాగర్ ఆలమూరు ఎస్సై జి నరేష్ తో పాటు పలువురు సిబ్బంది అభినందించారు.

# నందికొట్కూరు రూరల్ లో స్వచ్ఛ రథాన్ని ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన... ఎమ్మెల్యే గిత్త.జయసూర్య

ప్లాస్టిక్ వ్యర్థాల నిర్మూలన లక్ష్యంగా విన్నూతన కార్యక్రమం..

**నందికొట్కూరు జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** ప్లాస్టిక్ వ్యర్థాల నిర్మూలనతో పాటు పేదల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే గిత్త. జయసూర్య తెలిపారు. నందికొట్కూరు మండలం బిజినవేముల గ్రామంలో శనివారం స్వచ్ఛ రథాన్ని ఆయన అధికారికంగా



ప్రారంభించారు ఈ సందర్భంగా నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త. జయ సూర్య మాట్లాడుతూ ఇంటి వద్ద నుంచే ప్లాస్టిక్ తదితర వ్యర్థాలను సేకరించి వాటికి బదులుగా నిత్యావసర సరుకులు అందించే విధంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. ప్రత్యేక వాహనం ప్రతి ఇంటికి వెళ్లి వ్యర్థాలను సేకరిస్తుందని, గ్రామీణ ప్రజలు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో స్వచ్ఛత పెరిగి ప్రజలకు ఆర్థిక ప్రయోజనం కలుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రవి యాదవ్, టిడిపి మండల కన్వీనర్ సురేంద్రనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాద మృతుడి కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం



**వేల్పనూరు, శ్రీశైలం జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** వేల్పనూరు,మహానంది మండలం తమడపల్లె గ్రామంలో ఇటీవల విద్యుత్ ఘాతంతో మరణించిన కోళ్ల శేషాద్రి కుటుంబానికి శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి గారు అండగా నిలిచారు. ఇటీవల విద్యుత్ ఘాతంతో కోళ్ల శేషాద్రి మరణించగా.. గ్రామస్థులు ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి దృష్టికి తీసుకురావడంతో స్పందించిన ఎమ్మెల్యే మృతుడి కుటుంబానికి విద్యుత్ శాఖ తరఫున రూ.5, లక్షల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయించారు. ఈమేరకు శనివారం వేల్పనూరు ఆయన స్వగృహం,నందు వారి కుటుంబ సభ్యులకు అందజేసి వారినిఓదార్చి కుటుంబానికి,అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏ.ఈ ప్రభాకర్ రెడ్డి, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు శివశంకర్ చౌదరి, నాయకులు జనార్ధన్ రెడ్డి, క్రాంతి కుమార్ యాదవ్ తదితరులు ఉన్నారు.

# రజక విద్యా సేవా సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ సలహాదారుగా పొనుగుపాటి శ్రీనివాసరావు నియామకం

**మార్కాపురం జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** రజక విద్యా సేవా సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ సలహాదారుగా పొనుగుపాటి శ్రీనివాసరావు ను నియమించినట్లు అధ్యకులు దేవలూటి శంకర్ శనివారం ఆయన కృష్ణ జిల్లా పర్యటనలో ఒక ప్రకటనలో తెలిపారు..పొనుగుపాటి శ్రీనివాసరావు గత కొన్ని సంవత్సరాలుగా మన రజక కమ్యూనిటీకి చెందినవారికి , మన రజక పేద విద్యార్థిని విద్యార్థులు కు ప్రత్యేక స్కాలర్ షిప్ ప్రతిభ గల ళి మెరిట్ రి వారికి కార్యక్రమాలు చేస్తున్నారు , వివిధ పోటీ పరీక్షలు రాస్తున్న మన రజక విద్యార్థిని , విద్యార్థులకు మంచి గైడెన్స్ ఇస్తూ వారికి చదువు పరంగా సహకారం అందిస్తువస్తున్నారూ శ్రీనివాసరావు మాట్లాడుతూ నాకు పెద్ద బాధ్యతను తను అప్పగించిన అధ్యకులు దేవలూటి శంకర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేశారు. భవిషత్ లో మరిన్ని విద్యా పరమైన మంచి మంచి కార్యక్రమాలు చేస్తాను అని శ్రీనివాస్ తెలిపారు..



# కే.సీ కెనాల్ కు మార్చి ఆఖరి వరకు రైతుల పంట పొలాలకు నీటిని విడుదల చేయాలి

సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో తాలూకా నాయకులు లింగాల. శ్రీనివాసులు డిమాండ్..



**నందికొట్కూరు జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా జూపాడు బంగ్లా మండలంలోని రైతులు వేసిన. వరి,మినుము,కంది, మొక్కజొన్న,శనగ,పంటలను చూసి కె.సి కెనాల్ లో శనివారం రోజు నీటిని పరిశీలించిన అనంతరం. తాలూకా నాయకులు లింగాల. శ్రీనివాసులు,మండల కార్యదర్శి టి.నరసింహులు,వి.ఏసన్న,ఎస్ బిబి,మీడియాతోమాట్లాడుతూ కర్నూలు కడప కే.సీ కెనాల్, తుంగభద్ర డ్యామ్,శ్రీశైలం ప్రాజెక్టులో పుష్కలంగా నీళ్లు ఉన్న కే.సి కెనాల్ కు సాగునీళు బంద్ చేయడం వల్లసాగు నీళ్లు లేక కెనాల్ క్రింద సాగుచేసిన వర్రీ, మొక్కజొన్న, మినుము, కంది,పంటలు మగ్గిపోతున్నాయి.రైతుల ఆందోళనలకు స్పందించని ప్రజా ప్రతినిధులు మరియు అధికార యంత్రాంగం నాలుగు రోజుల్లో కే.సికి సాగునీళ్లు అందకపోతే కె. సి.కెనాల్ క్రింద సాగు చేసిన పంటల పరిస్థితి ప్రశ్నార్థకమే.అందువల్ల తక్షణమే కె. సి. కెనాలకు నీటిని విడుదల చేయాలని లేకపోతే రైతులతో కలిసి కే.సీ కెనాల్ కార్యాలయాన్నిముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎం వెంకటస్వామి,డి సోమప్ప, శ్రీరాములు, చాంద్ బాషా,ఎస్ ముర్తుజాబి, ఆశభి,అంబర్, భాష తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణ నంది అవార్డుకు డాక్టర్ దేశెట్టి శ్రీనివాసులు ఎంపిక

25 ఏళ్ల సేవలకు గుర్తింపు -- హైదరాబాద్ లో అవార్డు ప్రదానం.

**నందికొట్కూరు జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణానికి చెందిన డాక్టర్ దేశెట్టి శ్రీనివాసులు స్వర్ణ నంది అవార్డుకు ఎంపికయ్యారు. హైదరాబాదులోని రుద్ర హెల్పింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డైరెక్టర్ పి. శ్రీనివాసరావు కళాకారులు, సమాజ సేవకుల ప్రతిభను గుర్తించి ఈ అవార్డులను ప్రదానం చేస్తున్నారు. గత 25 సంవత్సరాలుగా సమాజ సేవలో నిరంతరంగా కృషి చేస్తూ, చిత్రలేఖనంలో విద్యార్థులకు శిక్షణ అందించి 350 మందికిపైగా రాష్ట్ర, జాతీయ స్థాయిలో అవార్డులు సాధించేలా చేసినందుకు ఈ గౌరవం లభించింది. అలాగే 23 సార్లు రక్తదానం చేయడం, 15కి పైగా సినిమాల్లో నటించడం, టీవీ సీరియల్స్?లో పాత్రలు పోషించడం, రాజకీయ రంగంలో సేవలందించడం వంటి విశేష సేవలను కమిటీ గుర్తించింది. ఈ స్వర్ణ నంది అవార్డును జనవరి 25న ఆదివారం హైదరాబాదులోని సత్యసాయి నిగమ్, అమీర్?పేట్?లో డాక్టర్ శ్రీనివాసులు స్వీకరించనున్నారు. గతంలో ఆయనకు 55కు పైగా జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి అవార్డులు లభించడం విశేషం.



అఖండ భూమి

ఆదివారం 25-01-2026

## దోమకొండలో పెన్షన్లు పంపిణీ పరిశీలించిన మాజీ జెడ్పీటిసి తీగల తిరుమల గౌడ్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని దుబ్బ బంగ్లాలో శనివారం పెన్షన్ పంపిణీ ప్రక్రియను మాజీ జెడ్పీటిసి తీగల తిరుమల గౌడ్ పరిశీలించారు. ఏడుగురు సిబ్బందితో పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయించారు. దోమకొండలో 3258 పింఛన్లు వివిధ గ్రామాలలో 7245 మండలం మొత్తం కలిపి పింఛన్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పోస్ట్ మాస్టార్ సురేష్ కు, గడి కోట ట్రస్ట్ చైర్మన్ బాబ్జి, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. మహిళలకు, వృద్ధులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పెన్షన్ ప్రక్రియను కొనసాగించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

## సౌత్ క్యాంపస్ లో స్వదేశీ 2ఖ రన్ ...

స్వదేశీ వస్తువుల వినియోగం వల్ల దేశం సురక్షితంగా ఉంటుంది.

డాక్టర్ ఆర్ సుధాకర్ గౌడ్ ..





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ విశ్వవిద్యాలయం దక్షిణ ప్రాంగణంలో యువజన వారోత్సవాల్లో భాగంగా స్వదేశీ 2ఎ రన్ ను ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి దక్షిణ ప్రాంగణ ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ సుధాకర్ గౌడ్, ఎన?స?స్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ అంజయ్య , డాక్టర్ హరిత ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ. దేశం సురక్షితంగా ఉండాలంటే యువత శారీరకంగా, మానసికంగా, ఆరోగ్యపరంగా దృఢంగా ఉండాలన్నారు. మన జీవితంలో వాకింగ్ మరియు యోగ భాగం కావాలన్నారు. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అంజయ్య స్వదేశీ భావన అనేది మన జీవితంలో భాగం కావాలన్నారు. 2 ఎ రన్ సమన్వయకర్త డాక్టర్ ఎస్ నారాయణ గుప్తా మాట్లాడుతూ మనం వాడే వస్తువులు , వ్యాపారాలలో స్థానిక స్వదేశీ ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వడం వల్ల స్వాలంబన గా దశగా తీర్చిదిద్ద పడుతుందని , యువతకు నూతన ఉపాధి అవకాశాలు లభిస్తాయి అన్నారు. ప్రతి ఇల్లు స్వదేశీ, ప్రతి యువకుడు స్వదేశీ భావనను కలిగి ఉండి విదేశీ ఉత్పత్తులకు బదులు స్వదేశీ ఉత్పత్తులను వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ డాక్టర్ జి సునీత, డాక్టర్ మోహన్ బాబు, డాక్టర్ సబిత, డాక్టర్ ప్రతిజ్ఞ, డాక్టర్ నాగరాజు, ఏ పి ఆర్ ఓ డాక్టర్ సరిత, డాక్టర్ రమాదేవి, డాక్టర్ నిరంజన్, శ్రీకాంత్, డాక్టర్ పోతన్న, డాక్టర్ సునీల్, డాక్టర్ కనకయ్య విద్యార్థులు పాల్గొన్నారు.

## జనగణన-2027 లెక్కలపై బిగ్ అప్డేట్...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** భారత జనగణన-2027 ప్రక్రియలో కీలక ముందడుగు పడింది. మొదటి దశ (ఏప్రిల్ 1 నుంచి సెప్టెంబర్ 30) అయిన 'గృహాల జాబితా- గృహ గణన' కోసం అడిగే ప్రశ్నలతో కూడిన నోటిఫికేషన్ను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. మొదటి దశలో భాగంగా 33 ప్రశ్నలను అడగనున్నారు. ఇంటి యజమాని వివరాలు, ఇంటి నిర్మాణం, అందుబాటులో ఉన్న సౌకర్యాలతో పాటు కొత్తగా ఇంటర్నెట్ సౌకర్యం, స్మార్ట్ఫోన్, వాహనాలు, ఆహార ధాన్యాల వినియోగం వంటి అంశాలను చేర్చారు.

## విద్యార్థులు ఆత్మవిశ్వాసం, నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి...

టిల్ స్కాలర్ స్కూల్లో రేడియో హౌస ను సందర్శించిన ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ...







**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి పట్టణంలోని లిటిల్ స్కాలర్ స్కూల్?లో ఏర్పాటు చేసిన రేడియో హౌస్?ను ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గారు ఈరోజు సందర్శించారు. ఈ సందర్భంగా రేడియో హౌస్?లోని విద్యార్థులు నిర్వహించిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన పాల్గొని, విద్యార్థులకు ప్రోత్సాహకరమైన సందేశాలు అందించారు. ఈ సందర్భంగా షబ్బీర్ ఆలీ గారు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, మాట్లాడే నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు పెంపొందించడంలో ఇలాంటి రేడియో హౌస్ కార్యక్రమాలు ఎంతో కీలకమని మహమ్మద్ అలీ షబ్బీర్ గారు పేర్కొన్నారు. పుస్తకాల చదువుతో పాటు ప్రాక్టికల్ నాలెడ్జ్ కూడా అవసరమని, చిన్న వయసులోనే మీడియా పరిజ్ఞానం అలవర్చుకోవడం భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. టిల్ స్కాలర్ స్కూల్?లో విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం యాజమాన్యం, ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయమని ప్రశంసించారు. ఈ దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని, లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమశిక్షణతో కష్టపడి చదవాలని విద్యార్థులకు ఆయన సూచించారు. చివరిగా విద్యార్థులను ఆయన ఆత్మీయంగా అభినందించి, ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## నగర భద్రతకు పటిష్ట చర్యలు

30 సీసీ కెమెరాలు ప్రారంభించిన ఎమ్మెల్యే యెన్నం







**మహబూబ్ నగర్. జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** మహబూబ్?నగర్ నగర భద్రతను మరింత పటిష్టం చేసే దిశగా కీలక అడుగు పడింది. ముడా నిధుల ద్వారా నగరంలో ఏర్పాటు చేసిన 30 సీసీ కెమెరాలను మహబూబ్?నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు, శాంతి భద్రతలను కట్టుదిట్టం చేసేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ బి. జానకి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డీఎస్పీ వెంకటేశ్వర్లు పాల్గొని భద్రతా ఏర్పాట్లపై వివరించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ రామాంజనేయులు రెడ్డి, శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయ సుందరీకరణ కమిటీ అధ్యక్షుడు పోల శ్రీనివాసులు హాజరయ్యారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘు, దేవేందర్ నాయక్, తిరుపతి నాయక్?తో పాటు పోలీసు, మున్సిపల్ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ 2010 ప్రకారం తప్పనిసరి రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ ..





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా అధికారుల సముదాయం (ఐడిసిసి), కామారెడ్డిలో జిల్లా కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్ ఆశిష్ సంగ్వన్, ఐఏఎస్ అధ్యక్షతన శనివారం క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ -- 2010 అమలుపై ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు డాక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు తప్పనిసరిగా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ -- 2010 ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ చేయకుండా నిర్వహిస్తున్న ఆసుపత్రులపై ఫైన్, పెనాల్టీలు విధిస్తూ నోటీసులు జారీ చేయాలని డీఎంహెచ? ఆదేశించారు. అలాగే అన్?రిజిస్టర్డ్ ఆసుపత్రుల నివేదికలను డీఆర? కమిటీకి సమర్పించి, జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ ఆమోదం మేరకు చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. డాక్టర్లు, పారామెడికల్ సిబ్బంది ఆసుపత్రికి వచ్చిన రోగుల వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని, రోగులకు సరైన చికిత్స అందించాలని సూచించారు. రోగుల నుంచి వసూలు చేసే ఫీజులు రిజిస్ట్రేషన్ సమయంలో డీఆర? కమిటీకి సమర్పించిన ప్రైస్ లిస్ట్ , ప్రొసీజర్?ల ప్రకారమే వసూలు చేయాలని ఆదేశించారు. అనుమతి పొందిన ఆసుపత్రుల్లో డాక్టర్లు లేదా సిబ్బంది మార్పులు జరిగితే వాటిని తప్పనిసరిగా జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీకి తెలియజేయాలని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ, సమాజంలో డాక్టర్లకు ఉన్న గౌరవాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని, మానవతా దృక్పథంతో రోగులకు సేవలందించాలని, ఫీజుల విషయంలో స్పష్టత పాటించాలని సూచించారు. డాక్టర్లకు ఏవైనా సమస్యలు ఉంటే ఐఎంఏ అసోసియేషన్ ద్వారా జిల్లా కలెక్టర్?కు ప్రతినిధిత్వం అందించవచ్చని తెలిపారు. డీఎంహెచ? డాక్టర్ విద్యా మేడం మాట్లాడుతూ, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ -- 2010 ప్రకారం నిబంధనలు ఉల్లంఘించిన ఆసుపత్రులపై రూ.50,000 నుండి రూ.5 లక్షల వరకు జరిమానా విధించడంతో పాటు, అవసరమైతే సీజ్ చేయడం, క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రతినెల డీఎంహెచ? కార్యాలయానికి స్కానింగ్ రిపోర్టులు, సి-సెక్షన్ రిపోర్టులు, అబార్షన్ రిపోర్టులు తదితర అవసరమైన నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. సమావేశంలో కొన్ని ఆసుపత్రుల యాజమాన్యాలు, తామే రిపోర్టర్లమని చెప్పుకొని పత్రికలు, యూట్యూబ్ చానళ్ల పేరుతో కొందరు ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. ఏ ఆసుపత్రికి సంబంధించిన విషయాలు ప్రచురించే ముందు ఆసుపత్రి యాజమాన్యం లేదా డాక్టర్ల వివరణ తీసుకున్న తర్వాతే ప్రచురించాలని కోరారు. ఈ సమావేశంలో శిరీష (పీఓ--డీఆర?), డాక్టర్ వెంకట్ స్వామి, డెమో వేణుగోపాల్, చలపతి (హెచ్?ఓ) తదితర అధికారులు, ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు డాక్టర్లు పాల్గొన్నారు.

## కొమ్మిరెడ్డి పల్లి గ్రామ సభలో ప్రజల సమస్యలపై విస్తృత చర్చ



ఇందిరమ్మ ఇండ్ల సమస్యలపై కమిటీ చర్చ, ప్రభుత్వం దృష్టి సారిస్తుంది

**గండీడ్. జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** కొంరెడ్డి పల్లి గ్రామంలో గ్రామాభివృద్ధి లక్ష్యంగా నిర్వహించిన గ్రామ సభ ఈ గ్రామానికి ఒక ముఖ్య సంఘటనగా నిలిచింది. ఈ సభకు గ్రామ సర్పంచ్ దొంగల సుజాత, ఉపసర్పంచ్ జంగాల భీమయ్య, గ్రామ కార్యదర్శి రాంచందర్, వివిధ శాఖల అధికారులు, అలాగే పెద్ద సంఖ్యలో గ్రామస్తులు హాజరయ్యారు.గ్రామ సౌకర్యాలపై ప్రజల చింతలు గ్రామస్తులు తాగునీటి సమస్య, రోడ్ల మరమ్మతులు, డ్రైనేజీ సదుపాయాలు, వీధి దీపాల నిర్వహణ, పారిశుధ్య పరిస్థితులు, పింఛన్లు, రేషన్ కార్డులు, ఉపాధి హామీ పనులు తదితర సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి సమస్యను దశలవారీగా పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చారు.

**ఇందిరమ్మ ఇండ్ల సమస్యలు, కమిటీ చర్చ**

ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన సౌకర్యాలు, సరైన పంపిణీ, నిర్వహణ అంశాలను గ్రామస్తులు చర్చించారు. ఈ సమస్యలపై ఇందిరమ్మ కమిటీ సభ్యులు కూడా చర్చలో పాల్గొన్నారు. సమస్యలు సమయానికి పరిష్కరించబడేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు.

**సంక్షేమ పథకాల వివరాలు**

ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై రాంచందర్ వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పొందేందుకు అవసరమైన పత్రాలను సమర్పించాలని సూచించారు

**పారిశుధ్యం, గ్రామం స్వచ్ఛత**

గ్రామ సభలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి కుటుంబం సహకరించాలని, చెత్తను ఎక్కడికక్కడ వేయకుండా నిర్దేశిత ప్రదేశాల్లోనే వేసుకోవాలని అధికారులు సూచించారు.

**గ్రామస్తుల కృతజ్ఞతలు**

చివరగా గ్రామస్తులు దొంగల సుజాత, జంగాల భీమయ్య, రాంచందర్. వార్డ్ సభ్యులు మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని నిర్ణయంతో సభ ముగిసింది.

## కామారెడ్డిని అభివృద్ధే షబ్బీర్ అలీగా నా ధ్యేయం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు

మొహమ్మద్ అలీ షబ్బీర్..

రూ. 65.80 కోట్లతో అమృత్ 2.0 పనులకు

షబ్బీర్ అలీ శంకుస్థాపన







**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి పట్టణ ప్రజల తాగునీటి కష్టాలను తీర్చి, మౌలిక సదుపాయాలను మెరుగుపరచడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. కామారెడ్డి పట్టణంలో అమృత్ 2.0 (అమృత్ 2.0) పథకం కింద రూ. 65 కోట్ల 80 లక్షల వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఆయన ఘనంగా శంకుస్థాపన చేశారు. తాగునీటి సౌకర్యం కోసం భారీ కేటాయింపులు పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో పెరిగిన జనాభాకు అనుగుణంగా తాగునీటి సరఫరాను మెరుగుపరిచేందుకు నాలుగు నూతన భారీ వాటర్ ట్యాంకుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఇస్లాంపుర కాలనీ: 5 లక్షల లీటర్ల సామర్థ్యం (రూ. 1.02 కోట్లు) టిల్ స్కాలర్ స్కూల్ ప్రాంతం: 5 లక్షల లీటర్ల సామర్థ్యం (రూ. 1.03 కోట్లు) గ్రీన్ సిటీ కాలనీ: 5 లక్షల లీటర్ల సామర్థ్యం (రూ. 1.02 కోట్లు) డ్రైవర్స్ కాలనీ: 5 లక్షల లీటర్ల సామర్థ్యం (రూ. 1.02 కోట్లు) వీటితో పాటు పట్టణంలోని వికాస్ నగర్ మరియు లింగాపూర్ వార్డులలో సిసి రోడ్ల నిర్మాణ పనులను కూడా ఆయన ప్రారంభించారు. అభివృద్దే చరిత్రలో నిలుస్తుంది: షబ్బీర్ అలీ ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో షబ్బీర్ అలీ గారు మాట్లాడుతూ ప్రభుత్వాలు వస్తుంటాయి, పోతుంటాయి.. మనుషులు కూడా శాశ్వతం కాదు. కానీ మనం చేసే అభివృద్ధి పనులు మాత్రమే కలకాలం నిలిచిపోతాయి. ప్రజల అవసరాలను గుర్తించి పని చేసినప్పుడే మన పేరు చరిత్ర పుటల్లో నిలుస్తుంది. రాజకీయం అనేది నీతిగా, నిజాయితీగా ఉండాలని, ప్రజల గుండెల్లో చోటు సంపాదించుకోవడమే అసలైన విజయమని ఆయన పేర్కొన్నారు. నేను ఎప్పుడూ కుల మత రాజకీయాలకు దూరంగా ఉంటాను. అభివృద్ధి విషయంలో వివక్షకు తావు లేదు. అందరికీ సమానమైన ఫలాలు అందాలన్నదే నా ఆకాంక్ష" అని స్పష్టం చేశారు. అభివృద్దే నా గుర్తింపు: కామారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని, కేవలం మాటలతో కాకుండా పనులతోనే ప్రజల మెప్పు పొందుతానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు మరియు పెద్ద సంఖ్యలో పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజా బాటలో భాగంగా తిరుమల కాలనీలో పర్యటించిన టీఎస్ ఈపిడిసిఎల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఆపరేషన్) భీమా నాయక్



విద్యుత్ పంపిణీలో ఉన్న సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని అధికారులకు ఆదేశం

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించిన సూపరింటెండెంట్ ఇంజనీర్



**మహబూబ్ నగర్. జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా విద్యుత్? వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారానికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నామని మహబూబ్ నగర్ జిల్లా టీఎస్ ఈపిడిసిఎల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఆపరేషన్) భీమా నాయక్ తెలిపారు.. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని తిరుమల కాలనీలో ప్రజా బాటలో పాల్గొన్నారు... ఈ సందర్భంగా కాలనీవాసులు విద్యుత్ పంపిణీలో ఎదుర్కొంటున్న సమస్యలను రాజు దృష్టికి తీసుకువచ్చారు.. ముఖ్యంగా కాలనీలో తక్కువ వోల్టేజ్, వేలాడే తీగలు గురించి ఆయనకు వివరించారు.. వెంటనే స్పందించిన భీమా నాయక్ తక్కువ ఓల్టేజ్ సమస్యను పరిష్కరించేందుకు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడంతో పాటు వేలాడే తీగలను సరి చేయాలని సిబ్బందిని ఆదేశించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికల (గ్రీవెన్స్) ద్వారా ఫిర్యాదులను వెంటనే పరిష్కరిస్తున్నామని తెలిపారు..వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని వెల్లడించారు.. గ్రామాలలో సింగిల్-ఫేజ్ ట్రాన్స్?ఫార్మర్ల వద్ద ఎర్తింగ్ కేవలం +× ఫ్లాట్ స్ట్రిప్స్?తో ఉండాలని ఒకవేళ అవి +× వైర్?తో ఉంటే ప్రమాదం సంభవించే అవకాశం ఉన్నందున జాగ్రత్తగా ఉండాలంటే తెలిపారు..ఏదైనా తక్కువ వోల్టేజ్ సమస్యలు లేదా ఓవర్?లోడ్ అయిన సింగిల్-ఫేజ్ ట్రాన్స్?ఫార్మర్లు ఉంటే దయచేసి తమ సిబ్బందికి తెలియజేయాలని సూచించారు గ్రామాలలో పాఠశాలలు మరియు హాస్టళ్ల సమీపంలోని డిపార్ట్?మెంట్ స్తంభాలపై ఏదైనా వదులుగా ఉన్న లైన్లు లేదా స్టే వైర్లు ఉండి, వాటిని మా సిబ్బంది సరిగ్గా పర్యవేక్షించకపోయినా లేదా నిర్వహించకపోయినా నేరుగా ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేయాలని విధుల్లో అలసత్వం ఉన్న వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు విద్యుత్ భద్రతకు సంబంధించిన ప్రమాదాలను నివారించడానికి, డిపార్ట్?మెంట్ సిబ్బందికి తెలియజేయకుండా ఎలాంటి అనధికారిక పనులు చేపట్టవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## గురుకుల ప్రవేశాల దరఖాస్తులకు సవరణ అవకాశం



**మహబూబ్ నగర్, జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ గురుకుల విద్యాలయాల్లో TGCET--2026 విద్యాసంవత్సరానికి సంబంధించి 5వ తరగతి, అలాగే 6, 7, 8, 9 తరగతుల్లో ప్రవేశాల కోసం ఆన్?లైన్?లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు కీలక సూచన వెలువడింది. దరఖాస్తుల్లో ఏవైనా పొరపాట్లు ఉన్నట్లయితే వాటిని సరిచేసుకునేందుకు జనవరి 21 నుంచి 25 వరకు అవకాశం కల్పించినట్లు ၁+ుఔఖ=జీజ (బాలికలు), మహబూబ్?నగర్ ప్రిన్సిపల్ ఆర్. వాణి సరళ తెలిపారు. అలాగే, కొత్తగా దరఖాస్తు చేసుకునేందుకు చివరి తేదీని కూడా జనవరి 25 వరకు పొడిగించినట్లు వెల్లడించారు. ఈ అవకాశాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## ఆసుపత్రిలో పటేల్ శ్రీనివాస్ రెడ్డికి ఎమ్మెల్యే యెన్నం పరామర్శ



**మహబూబ్ నగర్, జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పటేల్ శ్రీనివాస్ రెడ్డి హృద్రోగ సమస్యతో మహబూబ్?నగర్ నగరంలోని ఎస్వీఎస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న మహబూబ్?నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆసుపత్రికి చేరుకుని పటేల్ శ్రీనివాస్ రెడ్డిని పరామర్శించారు. అనంతరం వైద్యులను అడిగి ఆయన ఆరోగ్య పరిస్థితిని వివరంగా తెలుసుకున్నారు. వైద్యులు సూచించిన చికిత్సలు, అవసరమైన జాగ్రత్తలను క్రమం తప్పకుండా పాటించాలని ఎమ్మెల్యే సూచించారు. అదేవిధంగా, ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కానిస్టేబుల్ సుధాకర్ కుమారుడు మణికంఠను కూడా ఎమ్మెల్యే పరామర్శించి, అతని ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పటేల్ శ్రీనివాస్ రెడ్డి, మణికంఠ ఇద్దరూ త్వరగా పూర్తిగా కోలుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు మైత్రి యాదయ్య, సందీప్, శ్యాం తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయ బాలికల దినోత్సవం: బాలికలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా






వికారాబాద్, జనవరి 24 (అఖండ భూమి న్యూస్ ): జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని వికారాబాద్ కొత్తగాడి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ఒ కాలేజీలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థినులను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ, నేటి సమాజంలో బాలికలు అన్ని రంగాల్లో ప్రతిభ చాటుతూ ముందంజలో ఉన్నారని అన్నారు. ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే ప్రతిభతో పాటు ఆత్మవిశ్వాసం, పట్టుదల, నిరంతర కృషి అవసరమని స్పష్టం చేశారు. "విద్య అనేది బాలికలు ధరించే అత్యంత శక్తివంతమైన ఆభరణం. అదే భవిష్యత్తును మార్చే ఆయుధం" అని పేర్కొన్నారు. ప్రతి బాలిక స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగుతూ ఎదురయ్యే అడ్డంకులను ధైర్యంగా ఎదుర్కొని విజయం సాధించాలని ఆకాంక్షించారు. బాలికల భద్రత, రక్షణ అంశాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించిన ఎస్పీ, అన్యాయం జరిగితే మౌనంగా ఉండటం నేరస్తులను ప్రోత్సహించినట్లేనని హెచ్చరించారు. ఎలాంటి వేధింపులు ఎదురైనా వెంటనే 100 డయల్ చేయాలని లేదా షీ టీమ్ వాట్సాప్ నంబర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. జిల్లాలో షీ టీమ్స్ నిరంతరం నిఘా ఉంచుతూ బాలికలు, మహిళల భద్రత కోసం పనిచేస్తున్నాయని తెలిపారు. సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని, అపరిచితులతో వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా షీ టీమ్ అధికారులు, కళాజాత బృందం బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, మహిళా భద్రతకు సంబంధించిన చట్టాలు, అత్యవసర పరిస్థితుల్లో పోలీసులను ఎలా సంప్రదించాలనే అంశాలపై ప్రదర్శనల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ఉమెన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సరోజా, ఆనుఖ ఇన్స్పెక్టర్ అన్వార్ పాషా, పాఠశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, ఎం.వి.ఎఫ్ ఫౌండేషన్ అధికారులు, జిల్లా షీ టీమ్ సిబ్బంది, కళాజాత బృందం సభ్యులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## వచ్చే 10 రోజులలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఆస్తి పన్ను, నీటి పన్ను కలెక్షన్ లలో పురోగతి తీసుకొని రావాలి

జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



కర్నూలు, జనవరి 24 (అఖండ భూమి న్యూస్) : వచ్చే 10 రోజులలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఆస్తి పన్ను, నీటి పన్ను కలెక్షన్ లలో పురోగతి తీసుకొని రావాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి కర్నూలు, ఎమ్మిగనూరు, ఆదోని, గూడూరు మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు.. శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో కర్నూలు, ఎమ్మిగనూరు, ఆదోని, గూడూరు మున్సిపల్ పరిధిలో చేపడుతున్న పురోగతి పనుల పై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆస్తి పన్ను, నీటి పన్ను కలెక్షన్ లో పురోగతి తీసుకొని రావడంతో పాటు ట్రేడ్ లైసెన్స్ లో కూడా మరింత పురోగతి తీసుకొని వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు.. భవన నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడంలో పురోగతి తీసుకొని రావడంతో పాటు పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. అదే విధంగా పెండింగ్ లో ఉన్న లే అవుట్ పర్మిషన్ లను కూడా త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. పన్నుల వసూలులో గణనీయమైన మెరుగుదల ఉండాలని, ముఖ్యంగా ఆస్తి పన్ను మరియు నీటి పన్నుపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు.. సమావేశంలో కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, ఆదోని, గూడూరు మున్సిపల్ కమిషనర్ లు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా సమిష్టి కృషి చేయాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి




కర్నూలు, జనవరి, 24 (అఖండ భూమి న్యూస్) : పదవ తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో పదవ తరగతి పరీక్షల ఫలితాల మెరుగుదల లక్ష్యంగా రూపొందించిన వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలుపై జిల్లా, మండల స్థాయి విద్యా శాఖ అధికారులు, మెంటార్ లుగా నియమించిన జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.....పదవ తరగతి ఉత్తీర్ణత లో రాష్ట్రంలో కర్నూలు జిల్లాను ముందుకు తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం 72 శాతం పురోగతి సాధించిందని, దీనితో తృప్తి చెందకుండా ఇంకా కష్టపడి, మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. వలస వెళ్లిన విద్యార్థులను తిరిగి రప్పించి,వారి స్కూల్ లో చేర్పిస్తున్నామని తెలిపారు. ఏ ఒక్క విద్యార్థి ఫెయిల్ కాకూడదు అనే లక్ష్యంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఎంఈవో లు, మెంటార్లు గా నియమించిన అధికారులు వారానికి ఒకటి, రెండు సార్లు స్కూళ్లకు వెళ్ళి, సమీక్ష చేయాలన్నారు. బలహీన సబ్జెక్టుల పై ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, ఫైనింగ్ స్టార్స్ సంఖ్య మరింత పెరగాలన్నారు..ఏ సబ్జెక్ట్ లో బలహీనంగా ఉంటే, ఆ అంశంపై దృష్టి పెట్టి, విద్యార్థి అభివృద్ధి చెందేలా చూడాలన్నారు. సబ్జెక్ట్ టీచర్ల తో మాట్లాడాలన్నారు. టీచర్లు, విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలిస్తూ ఉండాలన్నారు. ఆదోని మండలంలో 224 మంది విద్యార్థుల అధికంగా గైర్హాజరు అవుతున్నారని, దీనిపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే కోసిగి, మంత్రాలయం, కౌతాళం, కర్నూలు అర్బన్, కోడుమూరు మండలాల్లో కూడా విద్యార్థుల గైర్హాజరు ఎక్కువగా ఉన్నందున, విద్యార్థుల హాజరును పెంచి, వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా కార్యాచరణ రూపొందించుకుని అమలు చేయాలన్నారు. పెద్ద కడుబూరు మండలం అన్నింటిలో వెనుకబడి ఉందని, పురోగతి సాధించాలని ఎంఈవో లను ఆదేశించారు. గోనెగండ్ల మండలంలో షైనింగ్ స్టార్స్ సంఖ్య ఎక్కువగా ఉందని, మంచి ఫలితాలు వస్తున్నాయని, అక్కడ అమలు చేస్తున్న ఉత్తమ పద్ధతులను అన్ని మండలాల ఎంఈఓలు, ఉపాధ్యాయులు అనుసరించాలని సూచించారు. గత పదవ తరగతి ఫలితాల్లో బీసీ వెల్ఫేర్ పాఠశాలలు 96 శాతం, జిల్లా పరిషత్, ప్రభుత్వ పాఠశాలలు, మోడల్ స్కూల్స్, కేజీబీవీ లు అన్నీ 90 శాతం పైగా ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్లిప్ టెస్టుల మార్కులను ప్రతిరోజు విశ్లేషించి, తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులపై మరుసటి రోజు సంబంధిత ఉపాధ్యాయులతో చర్చలు జరిపి, మంచి మార్కులు సాధించేలా కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మధ్యాహ్న భోజనం నాణ్యతతో, రుచిగా ఉండాలని, ఫిర్యాదులు వస్తే చర్యలుతప్పవని కలెక్టర్ హెచ్చరించారు. అందరి సమిష్టి కృషితో జిల్లాలో వంద శాతం ఉత్తీర్ణత సాధించి, రాష్ట్ర స్థాయిలో కర్నూలు జిల్లాను ముందు వరుసలో నిలపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పిలుపునిచ్చారు.



### జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలలో 90 శాతం ఉత్తీర్ణత రావాలి

ఇంటర్మీడియట్ విద్యార్థుల 70 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు గురించి మాట్లాడుతూ చదువుతో పాటు మానసిక ధైర్యాన్ని, భరోసాను ఇవ్వడం చాలా ముఖ్యమని కలెక్టర్ ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్ కళాశాల వారిని ఆదేశించారు.. పరీక్షలకు తక్కువ సమయం ఉన్నందున, కొత్త విషయాలు కంటే పాత ప్రశ్న పత్రాలను ప్రాక్టీస్ బాగా చేయించాలన్నారు. చదువు ఒక్కటే కాదు, విద్యార్థుల మానసిక ఆరోగ్యం కూడా చాలా ముఖ్యమని వారికి మనం ఉన్నామనే భరోసా ఇవ్వాలన్నారు..విద్యార్థులు కష్టపడి చదివితే విజయం దక్కుతుందన్నారు..గణితం (మ్యాథ్స్) వంటి కష్టమైన సబ్జెక్టుల కోసం ప్రతిరోజు అదనంగా రెండు గంటలు ప్రాక్టీస్ చేయించాలన్నారు. అనంతరం మిడ్ డే మీల్స్ స్టీరింగ్ ఒ మానిటరింగ్ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల్లో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం విద్యార్థుల తల్లితండ్రుల నుండి సానుకూల స్పందనలో పురోగతి తీసుకొని రావాలని కలెక్టర్ మండల విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, డి ఈ ఒ సుధాకర్, సర్వ శిక్ష అభియాన్ పి.ఓ. లోక్ రాజ్, ఇంటర్మీడియట్ ఆర్ఐఓ లాలప్ప, మండల విద్యా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ అత్యాచార కేసుల్లో బాధితుల బంధువులకు, వారసులకు పీఓఏ (POA) యాక్ట్ కింద ప్రభుత్వ ఉద్యోగాలు

జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



కర్నూలు, జనవరి 24 (అఖండ భూమి న్యూస్) : ఎస్సీ, ఎస్టీ అత్యాచార కేసుల్లో బాధితుల బంధువులకు, వారసులకు పీఓఏ (పిఓఏ) యాక్ట్ కింద 7 మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు.. శనివారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ఎస్సీ, ఎస్టీ అత్యాచార కేసుల్లో బాధితుల బంధువులకు, వారసులకు పీఓఏ యాక్ట్ కింద 7 మందికి కలెక్టర్ ప్రభుత్వ ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గవర్నమెంట్ ఐ టి ఐ కళాశాలలో ఒక్కరికి, ఐసిడిఎస్ లో 2, సాంఘిక సంక్షేమ శాఖ లో 2, వ్యవసాయ శాఖ లో 1, పబ్లిక్ హెల్త్ లో 1 మొత్తం 7 మందికి అర్హతను బట్టి జూనియర్ అసిస్టెంట్, ఆఫీస్ సబార్డినేట్, కుక్, వాచ్మెన్ లుగా ఉద్యోగాలు ఇవ్వామని కలెక్టర్ తెలిపారు. అనంతరం కలెక్టర్ అభ్యర్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు..ఇది మంచి అవకాశం అని, ఉద్యోగాలు పొందిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ సూచించారు. ఉద్యోగాలు పొందిన వారంతా మండల, డివిజన్, జిల్లా స్థాయి అధికారులుగా ఎదిగే అవకాశం ఉందని, ఇప్పటినుంచే అన్ని అంశాలను నేర్చుకుని, కెరీర్ ను డెవలప్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.. కార్యక్రమంలో ఏఓ శివరాముడు, తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన పార్టీ కార్యకర్త కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి పరామర్శ





రంపచోడవరంనియోజకవర్గం, జనవరి 24 (అఖండ భూమి న్యూస్): పోలవరం జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం,రాజవొమ్మంగి మండలం ఏబీ కాలనీ గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పసగదుగుల సూర్యప్రసాద్ ఇటీవల మృతి చెందారు. ఈ విషాద వార్త తెలుసుకున్న గౌరవ మాజీ ఎమ్మెల్యే మరియు రంపచోడవరం నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి నాగులపల్లి ధనలక్ష్మి వారి నివాసానికి వెళ్లి, మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబానికి ధైర్యం చెప్పిన నాగులపల్లి ధనలక్ష్మి, ఆర్థిక సహాయంతో పాటు వంద కిలోల బియ్యాన్ని అందజేశారు. పార్టీకి అంకితభావంతో పనిచేసిన కార్యకర్త కుటుంబానికి అండగా నిలవడం పార్టీ బాధ్యత అని పేర్కొన్నారు. కష్టకాలంలో పార్టీ ఎల్లప్పుడూ వారి వెంట ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు గోము వెంకటలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి రామకృష్ణ, జడ్డంగి గ్రామ సర్పంచ్ మురళి, నాయకులు దాట్ల వెంకటేశ్ రాజు, అమీనాబాద్ గ్రామ సర్పంచ్ కిండం వెంకటలక్ష్మి, తారా జాన్ బాబు, అజ్జ బాబు, ఆద్య రమేష్, శేషగిరి, ముంగారి నాని సురేష్, కొప్పిశెట్టి దుర్గ, పోసిన అప్పారావు, మంగ వినోద్, కర్ర చిన్న రాజు తదితరులు పాల్గొన్నారు. మృతుడి కుటుంబానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు సంఘీభావం ప్రకటిస్తూ అండగా నిలిచారు.

# విద్యా వైద్యం అందించటంలో రాంకీ ఫౌండేషన్ నిరంతర సేవలు భేష్



ఎంపీపీ రమేష్ బాబు సి ఐ శ్రీనివాసరావు లు అభినందనలు.

కొయ్యూరు, అల్లూరి జిల్లా జనవరి 24 (అఖండ భూమి న్యూస్): మండల పరిధిలో మారుమూల గిరిజన గ్రామాల్లో సైతం వ్యవసాయం, తాగునీటి సౌకర్యం, విద్యా, వైద్యం అందిస్తూ సేవలందిస్తున్న రాంకీ ఫౌండేషన్ తరఫున సేవలు ప్రశంసనీయం అని కొయ్యూరు మండలంలో ఏ ఒక్క సంస్థ చేయలేని సర్వీస్ రాంకీ ఫౌండేషన్ అందించి ఆదుకోవటం పట్ల ఎంపీపీ బదిరెడ్డి రమేష్ బాబు, టీడీపీ మండల అధ్యక్షులు కాకారి చంద్రరావు తో పాటు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు ఎస్ ఐ కిషోర్ వర్మ లు కొనియాడారు. కొయ్యూరు మండలం రాజేంద్రపాలెం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో 300మంది బాలికలకు శనివారం దుప్పట్లు, బెడ్ షీట్స్ పంపిణీ చేయగా కారకపాడు ఏ పి ఆర్ కళాశాల దోమ తెరలు, నేట్లు, బెడ్ షీట్స్, దుప్పట్లు ను రాంకీ ఫౌండేషన్ సి ఎస్ ఆర్ డిప్యూటీ హెడ్ శ్రీకాంత్, ఎంపీపీ రమేష్ బాబు, సి ఐ శ్రీనివాసరావు, ఎస్ ఐ కిషోర్ వర్మ, హెచ్ ఎం గోపాల్, మేనేజర్ హరికృష్ణ తదితరుల చేతుల మీదుగా దాదాపు 500 మంది విద్యార్థులకు వీటిని పంపిణీ చేసారు.ఈ సందర్భంగా సి ఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విద్యార్థులచే మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా, మహిళా రక్షణ, సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు వంటి వాటిపై భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాంకీ ఫౌండేషన్ డిప్యూటీ హెడ్ శ్రీకాంత్ మాట్లాడుతూ తమ సంస్థ చే చేపట్టే సామాజిక కార్యక్రమాలను సి డి ఎఫ్ లక్ష్యాలను వాటి అమలు విధానం పై వివరించారు. సి ఐ మాట్లాడుతూ విద్యా ప్రాధాన్యత మత్తు పదార్థాల వ్యతిరేక మరియు కెరీర్ మార్గదర్శనం వంటి వాటిపై, రోడ్డు భద్రత , రోడ్డు ప్రమాదాల నివారణ నియమాలపై పిల్లలకు అవగాహన కల్పించారు. ఎస్ ఐ కిషోర్ వర్మ మాట్లాడుతూ యువత సామాజిక బాధ్యత ధూమపానాలపై అవగాహన, మహిళా రక్షణ చట్టాలపై విద్యార్థులకు కౌన్సిలింగ్ కల్పించారు.ఈ రాంకీ ఫౌండేషన్ తరఫున నిర్వహించిన కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల హెచ్ ఎం గోపాల్, మెడిన్ ఇంగువ సత్యవతి, రాంకీ ఫౌండేషన్ మేనేజర్ హరికృష్ణ, సిబ్బంది శ్రీనివాస్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## కేసీ కెనాల్ రైతులతో నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి. రాజశేఖర్ రెడ్డి



నందికొట్కూరు జనవరి 24 (అఖండ భూమి న్యూస్): రబీ పంటకు సాగు నీరు విడుదల చేసి కాపాడాలని కేసి కెనాల్ రైతులు శనివారం నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని, నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి. రాజశేఖర్రెడ్డి కలిచారు. బైరెడ్డి ఇంటి వద్ద కేసి కెనాల్ ఆయకట్టు రైతులు సాగునీరు విడుదల చేయించాలని నినాదాలు చేశారు. రైతులకు మద్దతుగా మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి. రాజశేఖర్రెడ్డి కూడా గొంతుకలిపి నినాదాలు చేశారు.తక్షణ కేసి కెనాల్ రైతుల విన్నపాన్ని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి. రాజశేఖర్రెడ్డి లు రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి వెంటనే స్పందించి ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం, మల్యాల పంపు హౌస్ ద్వారా1600 క్యూసెక్కుల నీరు కేసీ కెనాల్ కు జనవరి అధికారులు శనివారం విడుదల చేశారు.దీంతో కేసీ కెనాల్ రైతులు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిమ్మ, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. కేసీ కెనాల్ కు నీరు విడుదల చేయించిన రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు,నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి. శబరికి, బైరెడ్డి. రాజశేఖర్రెడ్డికి లు రైతులు ధన్యవాదాలు తెలిపారు.

## మహిళా డిగ్రీ కళాశాలలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం.



కొయ్యూరు, అల్లూరి జిల్లా జనవరి 24 (అఖండ భూమి న్యూస్): కొయ్యూరు మండలం మర్రి పాలెం మహిళా డిగ్రీ కళాశాలలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా జీరో గ్యాప్ శానిటేషన్ ఆంధ్ర ప్రోగ్రాం నిర్వహించారు. ఈ మేరకు శనివారం స్థానిక కళాశాల ఆవరణలో పూర్తి స్థాయి పరిశుభ్రత ను విద్యార్థినీలు నిర్వహించారు. ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడానికి ప్రతి విద్యార్థి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె సుధా ఆధ్వర్యంలో పరిశుభ్రత అందరి బాధ్యత అని సమాజానికి ఆదర్శంగా నిలవాలని తెలిపారు. ఐబిఎం మరింత మలినాలపై వచ్చే వ్యక్తిగత ఆరోగ్యం మరియు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎ ఎస్ ఎ కో - ఆర్డినేటర్ డాక్టర్ డిసి హెచ్ రాజబాబు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సంగుపాలెం కాలువ పూడిక పనులు పూర్తి రైతుల వర్షం

బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ





జనవరి 24 (అఖండ భూమి న్యూస్): బాపట్ల జిల్లా పిట్లవాని పాలెం మండలంలోని సంగుపాలెం గ్రామ రైతులు ఇటీవల సంగుపాలెం లో ప్రధాన రహదారి మరమ్మతులు చేస్తుండగా పంటకాలువ పూడికతో నిండిపోయి తూర్పు వైపు పొలాలలు నీటితో మునిగిపోయినవి ఇది తెలుసుకుని శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ సూచనల ప్రకారం రహదారుల భవనముల విభాగం బాపట్ల డివిజనల్ ఇంజనీర్ ఆదేశాలతో శనివారం కాలువ పూడిక తీసి మరమ్మతులు చేసి నీరు పారుదల చేయటంతో సుమారు 50 మంది రైతులు ఈ సందర్భంగా శాసనసభ్యులు వర్మ కి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదములు తెలుపుతూ అందుకు సహకరించిన డాక్టర్ గ్లోరి కి డివిజనల్ ఇంజనీర్ గారికి కృతజ్ఞతలు తెలిపారు రైతులు హర్షం వ్యక్తం చేశారు

# ఈనెల 30 వరకు న్యాయవాదులు కోర్టు విధులు బహిష్కరణ



పత్తికొండ జనవరి 24 (అఖండ భూమి న్యూస్): కోర్టులో అరిష్టు చేసి న్యాయస్థానాన్ని అవమానించిన ఎస్ఐపై చర్య లు తీసుకోవాలని కోరుతూ ఆందోళన నిరసన ఈ నెల 30వ తేదీ వరకు కొన సాగుతుందని పత్తికొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మధుబాబు, సీని యర్ న్యాయవాదులు కారన్న, ఎల్లారెడ్డి, సురేష్, సత్యనారాయణ తెలిపారు. శనివారం పత్తికొండ బార్‌అసోసియేషన్ కార్యాలయంలో న్యాయవాదుల సమా వేశం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం డిసెంబర్ 24వ తేదీన పత్తికొండ కోర్టులో లొంగి పోయేందుకు వచ్చిన ముద్దాయి శివన్న ను పిప్పిగిరి, పత్తికొండ ఎస్సైలు సతీష్ కుమార్,విజయ్ కుమార్ లక్కుని వెళ్ల డంతో పాటు న్యాయవాదిని దురుసు గా ప్రవర్తించడంతో అన్ని బార్ అసోసి యేషన్ ల ఆధ్వర్యంలో నిరసన,ధర్నా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నా రు. ప్రభుత్వం ఎస్ఐపై పూర్తిస్థాయిలో చర్యలు తీసుకునేంతవరకు ఈ నెల 30 వరకు కోర్టు విధులను బహిష్కరించి నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలి పారు.ఈ కార్యక్రమంలో సీనియర్, జూ నియర్ న్యాయవాదులు తగ్గలి శ్రీనివా సరెడ్డి,మల్లికార్జున,కృష్ణయ్య, రంగస్వా మి,నారాయణ స్వామి,నాగేష్, నరసిం హచారి,మహేష్,నరసింహులు, దామో దరాచారి,రంగన్న,శ్రీకాంత్ రెడ్డి, నెట్టేక ల్లు,నాగభూషణం రెడ్డి,రవి,మూరాక్ నబి,వంపాపతి, జటంగిరాజు, శ్రీనివా సరెడ్డి, సర్వారావు, మునయ్య, సుధా కృష్ణ,వీరస్వామి,వాసుదేవ, రాజశేఖర్, మధు,సాంబ,నాగరాజు,రాజాక్, వీరేష్ పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 4వతేదీన శ్రీశ్రీశ్రీ మస్తానయ్య స్వామి ఉరుసు మహోత్సవం.

-157 సంవత్సరాలు నుండి గ్రామ పెద్ద ల సమక్షంలో నిర్వహించ బడుతుంది.



పత్తికొండ జనవరి 24 (అఖండ భూమి న్యూస్): పత్తికొండ మండల పరిధిలోని నకడొడ్డి గ్రామంలో శ్రీశ్రీశ్రీ మస్తానయ్య స్వామి ఉరుసు మహోత్సవం గ్రామ పె ద్దలు,ప్రజల సమక్షంలో 157 సంవత్సరాలుగా నిర్వహించ బడుతుందని గ్రా మ పెద్దలు ప్రజలు అన్నారు.మస్తాన య్యస్వామి వారిని కొలిచిన వారికి కొం గు బంగారమై తలచిన వారికి ఇలవే ల్పుగా వెలుగొందుచున్నారని గ్రామ ప్ర జల నమ్మకం శనివారం గ్రామ పెద్దలు తెలిపారు ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ ఫిబ్రవరి 3,4 తేదీన గం ధం 4,ఉరుసు 5 న జియారత్ లను తే దీలో ఘనంగా జరుగుతుందని వారు అన్నారు ఉరుసుకు వివిధ రాష్ట్రాల నుండి జిల్లాల నుండి భక్తులు తండోప తాండాలుగా పాల్గొంటారని తెలిపారు ఉరుసు మహోత్సవానికి వచ్చే ప్రయాణి కులకు అన్నదా నం నకడొడ్డి గ్రామ ని ఉచితంగా అగ్రహారం గోవిందు ఆ టో పెదుతున్నారని అదేవిధంగా అన్న దాన కార్యక్రమం కే.రామలింగప్ప,బత్తి న మల్లి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారని గ్రామస్థులు తెలియజేశారు

## బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షురాలు మటశ్రీ శాంత కుమారి కి సన్మానం

రాష్ట్ర ఏపిఎంసి చైర్మన్ ల ఉపాధ్యక్షురాలు మచ్చలి మంగ



కొయ్యూరు అల్లూరి జిల్లా జనవరి 24 (అఖండ భూమి న్యూస్): జిల్లా కేంద్రమైన పాడేరులో జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షురాలు మటశ్రీ శాంతకుమారి ని రాష్ట్ర ఏపిఎంసి చైర్మన్ ల ఉపాధ్యక్షురాలు మచ్చలి మంగా మర్యాదపూర్వకంగా కలిసి దుస్సాలువతో సన్మానించారు ఈ సందర్భంగా మచ్చలిమంగ మాట్లాడుతూ స్వర్గీయ యువకులు గాంధీ శిష్యులారూ గుర్తింపి భారతీయ జనతా పార్టీలో అనతి కాలంలోనే నన్ను గుర్తించి జిల్లా కేంద్రమైన పాడేరు ఏఎంసీ చైర్మన్ పదవిని అప్పగించడం జరిగిందన్నారు. కు టమి ప్రభుత్వము తన సేవలను గుర్తించి కీలకమైన రాష్ట్ర వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షురాలుగా నియమించడం జరిగిందన్నారు ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం తరుపున చైర్మన్ లందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. రానున్న కాలంలో గిరిజన రైతాంగానికి మేలు చేసే విధంగా కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు రాణి కొయ్యూరు మండల బిజెపి పార్టీ గౌరవ అధ్యక్షులు అప్పలరాజు ఉపాధ్యక్షులు చిన్న రాజు యువమోర్చా అధ్యక్షులు దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# మాధవ నగరం లో సామాజిక తనిఖీ గ్రామ సభ

పాల్గొన్న గ్రామ సర్పంచ్ సోముల చిన్న తల్లి



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల మాధవ నగరం గ్రామంలో సామాజిక తనిఖీల్లో భాగంగా శనివారం గ్రామ సర్పంచ్ సోముల చిన్న తల్లి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా గ్రామపంచాయతీలో 2024 25 ఆర్థిక సంవత్సరం సంబంధించిన ఉపాధి హామీ పథకం క్రింద 35 పనులను గుర్తించి వాటికి 68 లక్షల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగిందని వాటి గురించి గ్రామసభ ఏర్పాటు చేసి లబ్ధిదారులకు పథకం యొక్క వివరములు వివరించినారు గతంలో చేసిన పనులకి నిధులు వారికి అందినది లేనిది సామాజిక తనిఖీల ద్వారా వెల్లడించడం జరుగుతుందని ఈ గ్రామ సభ ముఖ్య ఉద్దేశమని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తెలుగుదేశం పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు శివలంక మల్లేశ్వర రావు జనసేన పార్టీ మాధవనగరం గ్రామ అధ్యక్షులు గుడివాడ కృష్ణ భారతీయ జనతా పార్టీ మాధవనగరం గ్రామ అధ్యక్షులు కూనిశెట్టి భారతి గ్రామపంచాయతీ కార్యదర్శి కూటమి నాయకులు కొనిశెట్టి జోగ్రాజు గంటా శ్రీనివాసరావు గునిశెట్టి దివాణం గ్రామ ప్రజలు మహిళలు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించిన కూటమి నాయకులు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల జిల్లేడు పూడి గ్రామపంచాయతీ లో శనివారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ లో భాగంగా సచివాలయ సిబ్బందితో కలిసి గ్రామ సర్పంచ్ లాలం రమణ బిజెపి నాతవరం మండల అధ్యక్షులు సబి కుమార్ స్వామి చెత్తను పూడ్చి స్వచ్ఛ సంకల్పం బండ్లపై చెత్త నుండి సంపత్ కేంద్రానికి తరలించడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో ఎక్కడబడితే అక్కడ చెత్త వేయకుండా గ్రామపంచాయతీ బండ్లు వచ్చు సమయానికి చెత్తను అందజేయాలని దీనివలన గ్రామాలు శుభ్రంగా ఉంటే ప్రతి ఒక్కరు ఆరోగ్యకరంగా ఉంటారని వారు అన్నారు నెలలో మూడో శనివారం ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొని గ్రామంలో గల చెత్త ను పూర్చి శుభ్రంగా ఉంచడానికి ప్రయత్నం చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శి గ్రామ ప్రజలు కూటమి నాయకులు పాల్గొన్నారు

# మల్యాల ఎత్తిపోతల పథకం నుండి కె.సి కెనాల్ కు నీటిని విడుదల చేసిన... మాండ్ర. శివానందరెడ్డి, (నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్)



**నందికొట్కూరు జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** తుంగభద్ర డ్యాం నుండి నీటి విడుదల ఆగిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్న రైతులు అభ్యర్థన మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా. చంద్రబాబు నాయుడు,యువనాయకులు లోకేష్ బాబు,నీటి పారుదల శాఖ మాత్యులు నిమ్మల రామానాయుడు,జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ ఆదేశాల మేరకు నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త. జయసూర్య,టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షురాలు, పాణ్యం ఎమ్మెల్యే చరితమ్మ, నంద్యాల జిల్లా కలెక్టర్ తో చర్చించి వారి ఆదేశానుసారం నందికొట్కూరు మండలం మల్యాల ఎత్తిపోతాలపథకం నుండి కె.సి కెనాల్ కు రెండు పంపుల ద్వారా 700 క్యూసెక్కుల నీటిని నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్ మాండ్ర. శివానందరెడ్డి నీటిని విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ లు,సొసైటీ చైర్మన్ లు, రైతు సంఘం నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, రైతులు, తదితరులు పాల్గొనడం జరిగినది.

# గిరిజన చైతన్య యాత్ర సభ



**కర్లపాలెం రిపోర్టర్ వినయ్ జనవరి 24 (అఖండ భూమి న్యూస్) :** ఎస్ టి ఎస్ సి వర్గాల సమస్య పరిష్కరణకు మాజీ ఎస్సీ ఎస్టి కమిషనర్ శంకర్ నాయక్ గారు కర్లపాలెం మండలంలోని యానాది సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అయినటువంటి యాకసిరి నరసింహారావు గారిని కలిసి సమస్యలను తెలుసుకున్నారు రేపు జరగబోయే ఎస్సీ ఎస్టీ ల సమస్యల పరిష్కరణ సభలకు హాజరు కావలసిందిగా ఆహ్వానించారు.

# జి రాం జీ పథకం వద్దు,మహాత్మ గాంధీ ఉపాధి చట్టం ముద్దు.

చట్టాన్ని మార్చడం వెనుక ఎన్డీఏ ప్రభు త్వం అంతరేమిటి.సిఐటియు మండల కార్యదర్శి ఎం రవిచంద్ర .





**పత్తికొండ జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** జి రాం జీ పథకం వద్దు గ్రామీణ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి చట్ట మే మాకు ముద్దు అంటూ శనివారం ప త్తికొండ పట్టణంలోని18 వార్డు 19 వా ర్డు కుమ్మరి వీధి,లక్ష్మీ టాక్స్ వెనక ఉన్న కాలనీలలో సిఐటియు మండల కార్య దర్శి ఎం.రవిచంద్ర అధ్యక్షతన ఉపాధి కూలీలకు కరపత్రాలు పంపిణీ కార్యక్ర మాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా సిఐ టియు మండల కార్యదర్శి ఎం.రవిచం ద్ర సిపిఎం మండల కమిటీ సభ్యులు సీ నియర్ నాయకులు దస్తగిరి మాట్లాడు తూ 2005 సంవత్సరంలో వామపక్షాల కృషి వల్ల ఎన్నో ఉద్యమాల వల్ల వచ్చిన మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి చట్టా న్ని ఎన్డీఏ ప్రభుత్వం ముజువాని ఓటు తో వి బి జి రాంజీ పేరున మార్చడం వె నుక ఆంతర్యం ఏమిటని చట్టం ఉండ టం వల్ల గ్రామీణ ప్రాంతంలో వలసలు వెళ్లకుండా నివారించడం వల్ల కేంద్ర ప్ర భుత్వంపై పడుతున్న భారాన్ని చేతులు దులుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వంపై 40% మోపడం ఏదో ఒక రోజు రాష్ట్ర ప్రభుత్వం కూడా 40% భారాన్ని మోయ లేక ఈ పథకాన్ని పూర్తిగా ఎత్తివేయాల న్న దురుద్దేశంతోనే ఇలాంటి ఎత్తుగడ లు కొనసాగిస్తున్నాయని దీనిని గ్రామీణ ప్రాంతంలో కరువు పనికి పోయే ప్రతి ఒ క్క వ్యక్తి యువకులు నిరుద్యోగులు ఫి బ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో స్వచ్ఛందంగా పాల్గొని వారి యొక్క నిర సనను తెలపాలని వారు పిలుపుని చ్చారు.సిఐటియు రాష్ట్ర పిలుపు మేర కు కరపత్రాలు పంపిణీ చేశారు.ఈ కా ర్యక్రమంలో రైతు సంఘం నాయకులు పెద్దహుల్తి,రాజుల ,కారప్ప,డివైఎఫ? నాయకులు జయప్రకాశ్ రెడ్డి, హుల్తిన్న, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామా పరిశుభ్రత గురించి వివరించిన ఎంపీడీవో

సచివాలయం సిబ్బందికి సర్వేలపై అవగాహన కల్పించిన ఎంపీడీవో

అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన మరియదాస్




**పుల్లల చెరువు జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** పుల్లల చెరువు మండలంలోని రాచకొండ గ్రామపంచాయతీలో శానిటేషన్ విజిట్ చేసి యు ఫ్ స్ సర్వే గురించి ప్రజలకు అవగాహన కలిగించి, సచివాలయంలోని ఉద్యోగులకు అందరికీ అటెండెన్స్ మీద మరియు అన్ని సర్వేలపై స్ట్రిక్ట్ ఇన్స్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా రాచకొండ గ్రామపంచాయతీలో ఏ ఎస్ ఏ ఎస్ ప్రోగ్రాం లో భాగంగా ఏ ఎస్ ఏ ఎస్ ప్రతిజ్ఞ చేసి ర్యాలీ లో ప్రజలకు తడి చెత్త పొడి చెత్త వేరు చేసి క్లాప్ మిత్రులకు అందజేయాలని ప్రజలకు అవగాహన కలిగించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మరియదాసు మాట్లాడుతూ మన ఇంటిని మనమే శుభ్రం చేసుకోవాలని తడి చెత్త పొడి చెత్త వేరు వేరు చేసి మన ఆరోగ్యానికి మనమే భద్రత తీసుకోవాలని సూచించారు. మన ఇళ్లతోపాటు పరిసర ప్రాంతాలని కూడా పరిశుభ్రంగా చూసుకోవాలని దెబ్బలు డ్రైనేజీలు కాలువలు శుభ్రంగా ఉంచుకునే బాధ్యత మనందరికీ ఉందని ప్రజలకి సూచించారు. అదేవిధంగా అంగన్వాడి సెంటర్ ను విజిట్ చేసి పిల్లల ఎత్తు బరువు ని, అటెండెన్స్ రిజిస్టర్ ని,మెనూ గురించిన వివరాలు అడిగి తెలుసుకునడం జరిగింది. డైలీ పిల్లలకి నిను ఉపకారము పాలు, గుడ్డు, ప్రతిరోజు రుచికరమైన అల్పాహారాన్ని అందించాలని అంగన్వాడీ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ ప్రోగ్రాం లో ఎంపీడీవో పిడిఓ, సచివాలయ సిబ్బంది, ఎం ర్ సి.అంగన్వాడి కార్యకర్తలు, క్లాప్ మిత్రులు, మరియు ప్రజలు పాల్గొనడం జరిగింది.

# పిజిఆర్ ఎస్ అర్జీలకు తప్పుడు నివేదికలు పరిష్కారం లేకుండానే మూసివేతలపై ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆగ్రహం



**రంపచోడవరం, జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా రంపచోడవరం మండలం లో ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రవేశపెట్టిన పిజిఆర్?ఎస్ (ప్రజా గృహవేదన పరిష్కార వ్యవస్థ) కార్యక్రమం లక్ష్యం నెరవేరడం లేదని, సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించకుండా తప్పుడు నివేదికలు సమర్పించి అర్జీలను మూసివేస్తున్నారని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం రంపచోడవరం మండల కేంద్రంలో నిర్వహించిన ఆదివాసి సంక్షేమ పరిషత్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మండల స్థాయి కార్యాలయాల నుంచి ఐటీడీఏ, జిల్లా కలెక్టర్ కార్యాలయాల వరకు నిర్వహిస్తున్న పిజిఆర్?ఎస్ కార్యక్రమాల్లో సుమారు 90 శాతం అర్జీలు వాస్తవ సమస్యలు పరిష్కారం కాకుండానే 'పరిష్కరించాం' అంటూ తప్పుడు నివేదికలతో మూసివేయబడుతున్నాయని ఆరోపించారు. ముఖ్యంగా పోలీస్, రెవెన్యూ, పంచాయితీ, ఆరోగ్యం, మైనింగ్ శాఖల్లో ఈ నిర్లక్ష్యం అత్యధికంగా ఉందని ఆయన పేర్కొన్నారు. దిరిసెనపల్లి గ్రామానికి చెందిన బల్లెం గంగాభవాని కుటుంబాన్ని నవంబర్ 19న గ్రామ వెలివేతకు గురిచేసిన సంఘటనను ఉదాహరణగా ప్రస్తావించారు. బాధితులు ఐటీడీఏ, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పిజిఆర్?ఎస్ ద్వారా ఆరు సార్లు అర్జీలు సమర్పించినప్పటికీ, వీడియో ఆధారాలు ఉన్నా కూడా పోలీస్ దర్యాప్తు అధికారులు "గ్రామ వెలివేత జరగలేదు" అంటూ తప్పుడు నివేదికలు సమర్పించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తదుపరి అర్జీలను స్వీకరించాల్సిన అవసరం లేదంటూ జిల్లా ఎస్పీకి నివేదిక ఇవ్వడం ప్రజల న్యాయ హక్కులను హరించడమేనని ఆయన విమర్శించారు. అలాగే రంపచోడవరం మండలం నర్సాపురం, గంగవరం మండలం ఓజుబంద గ్రామాల్లో కొనసాగుతున్న నల్లరాయి క్వారీల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పంటపొలాలు నష్టపోతున్నాయని, ఇళ్లకు పగుళ్లు వస్తున్నాయని తెలిపారు. నెలల తరబడి పిజిఆర్?ఎస్ అర్జీలు పెట్టుకున్నా, మైనింగ్ శాఖ అధికారులు క్షేత్రస్థాయి విచారణ చేయకుండా "సమస్యలే లేవు" అంటూ తప్పుడు నివేదికలు ఇస్తూ మైనింగ్ మాఫియాకు కొమ్ముకాస్తున్నారని మండిపడ్డారు. న్యాయస్థానాలు, ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం అక్రమ కట్టడాలు తొలగించాలని ఎన్నిసార్లు రెవెన్యూ, పంచాయితీ కార్యాలయాల్లో అర్జీలు పెట్టుకున్నా ఎటువంటి ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఐటీడీఏ, జిల్లా కలెక్టర్ పిజిఆర్?ఎస్?లో ఫిర్యాదులు చేసినా, అక్రమ కట్టడాలు గుర్తించినప్పటికీ "కూల్చివేత ప్రక్రియలో ఉంది" అంటూ సంవత్సరాల తరబడి తప్పుడు నివేదికలు ఇస్తూ అర్జీలను మూసివేస్తున్నారని ఆరోపించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో సరైన వైద్యం అందక మాతా--శిశు మరణాలు జరుగుతున్నా, వాటిపై ఆధారాలతో సహా పిజిఆర్?ఎస్?లో అర్జీలు పెట్టుకున్నప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి పురోగతి లేదని తెలిపారు. అధికారులు కిందిస్థాయిలో బాధ్యతాయుతంగా పనిచేయకపోవడం వల్లే జాతీయ ఎస్టీ కమిషన్, మానవ హక్కుల కమిషన్, లోకాయుక్తల నుంచి ఉన్నతాధికారులకు నోటీసులు వస్తున్నాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్లు, సబ్ కలెక్టర్లు, ఐటీడీఏ అధికారులు మేల్కొని పిజిఆర్?ఎస్ అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిజమైన పరిష్కారం చూపాలని కుంజ శ్రీను డిమాండ్ చేశారు. నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై ఆధారాలతో సహా రాష్ట్ర ముఖ్యమంత్రి వద్దకు త్వరలోనే ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. కిందిస్థాయి అధికారుల తప్పిదాలకు చివరికి ఉన్నతాధికారులే బాధ్యత వహించాల్సి వస్తుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు చోడి ప్రదీప్ కుమార్ దొర, పీట ప్రసాద్, కంగాల అబ్బాయి దొర, బల్లెం గంగాభవాని, కారు అరుణకుమారి, బొరగ గంగరాజు దొర, పోడియం అరుణకుమారి, చోడి దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

# బాలికలే భవిష్యత్తు దీపికలు జాతీయ బాలికల దినోత్సవంలో ఎమ్మెల్యే శిరీషాదేవి




**రంపచోడవరం, జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా రంపచోడవరం మండలం లో శనివారం బాలికల భవిష్యత్తుకు కూటమి ప్రభుత్వం పూర్తి స్థాయిలో భరోసా కల్పిస్తోందని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర గిరిజన సంక్షేమ కమిటీ అధ్యక్షురాలు మిరియాల శిరీషాదేవి తెలిపారు. బాలికల అభివృద్ధి, భద్రత, విద్య విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని ఆమె పేర్కొన్నారు. శనివారం రంపచోడవరంలో మండల విద్యాశాఖాధికారి నరసింహారావు అధ్యక్షతన జాతీయ బాలికల దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే శిరీషాదేవి మాట్లాడుతూ, భవిష్యత్తులో అన్ని రంగాల్లో బాలికలే ముందుంటారని విశ్వాసం వ్యక్తం చేశారు. బాలికలను చదువులోనే కాకుండా జీవన నైపుణ్యాలు, ఆత్మరక్షణ పద్ధతుల్లోనూ నిపుణులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. బాలికలకు మంచి విలువలతో కూడిన విద్యా విధానాలు, ఆత్మరక్షణకు అవసరమైన కరాటే వంటి నైపుణ్యాల ద్వారా చైతన్యం కల్పిస్తున్నామని తెలిపారు. సమాజంలో బాలికల హక్కులు, భద్రత, సమాన అవకాశాలపై అవగాహన కల్పించడం అత్యంత అవసరమని అన్నారు. విద్య, భద్రత హక్కులతో పాటు మంచి జీవనశైలి అలవర్చుకోవాలని బాలికలకు సూచించారు. బాలికలు పట్టుదలతో చదువుకుని ఉజ్వల భవిష్యత్తును సాధించాలన్నారు. ఇందుకు ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలను పూర్తిగా వినియోగించుకోవాలని కోరారు. సమాజంలో బాలికలకు సమాన హక్కులు, సమాన అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని, ఆ దిశగా తాను కూడా తన వంతు బాధ్యతగా ముందుండి పనిచేస్తానని స్పష్టం చేశారు. అనంతరం ఎమ్మెల్యే శిరీషాదేవి, సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి స్మరణ రాజుతో కలిసి బాలికలతో కలిసి ర్యాలీలో పాల్గొని, బాలికల హక్కులు, సాధికారతపై నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన కమిషన్ సభ్యురాలు గొర్లె సునీత, రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ సుభాని, మండల పార్టీ అధ్యక్షుడు పెంటపాటి అనంతమోహన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు సలాది బాపిరాజు, అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు అడబాల బాపిరాజు, నియోజకవర్గ గిరిజన విభాగం అధ్యక్షుడు పండా చెల్లన్న దొర, క్లస్టర్ ఇన్?చార్జి కారం సింహాచలం, జనసేన ప్రతినిధి పాపోలు శ్రీనివాసరావు, రంపచోడవరం సర్పంచ్ మంగా బొజ్జయ్య, సిద్ధా వెంకన్న దొర, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చోటు, షరీఫ్, మాజీ సర్పంచ్ నిరంజనీ దేవి, రమణ, సూరిబాబు, గణపతి, మండల విద్యాశాఖాధికారి నరసింహారావు, మండల అభివృద్ధి అధికారులు బీవీవీ ప్రసాద్, ఎస్. సాల్మన్ రాజ్, కిషోర్, మహిళా శిశు అభివృద్ధి శాఖ ప్రాజెక్టు అధికారి శాంతకుమారి, పర్యవేక్షకులు రవళి, చంద్రమ్మ, వెలుగు సహాయ ప్రాజెక్టు అధికారి శ్రీరాములు, పలు ప్రభుత్వ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# ఆకలిని చూసి కదిలిన మనసు

# మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం మణికంఠ సేవ





**రంపచోడవరంనియోజకవర్గం, జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా గంగవరం మండలం సేవ అనేది ప్రచారం కోసం కాదు దానం అనేది ప్రదర్శన కోసం కాదు అది మనసు నుంచి పుట్టినప్పుడు మాత్రమే సమాజానికి అర్థమవుతుంది. గంగవరం మండలం మొల్లేరు గ్రామానికి చెందిన పసుపులేటి మణికంఠ (స్వామి) చేసిన ఒక చిన్న కానీ గొప్ప పని, మానవత్వం ఇంకా బ్రతికే ఉందని నిరూపించింది. మణికంఠొ పసుపులేటి శ్రీను కుమారుడు. శ్రీ మణికంఠ గ్యారేజ్, శశి జనరల్ స్టోర్ నిర్వహిస్తూ స్వశ్రమతో జీవనం సాగిస్తున్న యువకుడు. ఈ రోజుల్లో సేవ పేరుతో హడావుడి, పోస్టర్లు, సోషల్ మీడియాలో ప్రచారం సాధారణమైపోయిన వేళొ మణికంఠ మాత్రం పూర్తిగా భిన్నమైన మార్గాన్ని ఎంచుకున్నాడు. ఎవరికీ చెప్పకుండా, ఎలాంటి ఆర్భాటం లేకుండా, సొంత ఖర్చులతో వంట చేసి, సుమారు 60 కిలోమీటర్లు ప్రయాణించి రాజమండ్రిలోని అనాథలకు భోజనం అందించాడు. ఇది కేవలం అన్నం పెట్టడం కాదు ఇది ఆకలిని గుర్తించిన మనసు ఇది అవసరాన్ని అర్థం చేసుకున్న హృదయం డబ్బుతో కొలవలేని విలువ ఇది. పోస్టర్లతో చెప్పలేని గొప్పతనం ఇది. కేవలం మనసుతో మాత్రమే అర్థమయ్యే మానవత్వం ఇది. మన దగ్గర ఎంత ఉన్నా, ఇతరుల ఆకలిని గుర్తించడం చాలా గొప్ప సంపద. ఆకలితో ఉన్నవారిని చూసి మనసు కదలడమే నిజమైన సంస్కారం. అలా కదిలిన మనసే దేవుడి నిజమైన ఆశీర్వాదం. ఇలాంటి మంచి మనసులు సమాజానికి ఎంతో అవసరం. మణికంఠ వంటి యువకుల చేతుల్లో ఇంకా ఎన్నో సేవాకార్యాలు జరగాలని గ్రామస్తులు, శ్రేయోభిలాషులు మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు. ఆ దేవుడు ఎప్పుడూ ఆయనకు, ఆయన కుటుంబానికి రక్షణగా నిలబడి, ఆరోగ్యం, అభివృద్ధి, గౌరవాన్ని ప్రసాదించాలని ఆశిస్తున్నారు. అన్నం పెట్టిన చేతికి నమస్కారం ఆకలి తీర్చిన మనసుకు మా సలాం

# ఎమర్జెన్సీ అంబులెన్స్ లపై దృష్టి పెట్టాలని! ఎమ్మెల్యే




**పుల్లల చెరువు జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం మండలం లో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించినటువంటి సర్వసభ్య సమావేశనికి ముఖ్య అతిథిగా ఎర్రగొండపాలెం నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే తాటిపత్రి చంద్రశేఖర్ పాల్గొనడం జరిగినది . సర్వసభ్య సమావేశంలో భాగంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ త్రిపురాంతకం మండలంలో ఒక మనిషికి ఎమర్జెన్సీగా హాస్పిటల్ కి తరలించాలంటే సరైన అంబులెన్స్ లేక బాధపడుతున్న ప్రజలను చూస్తే బాధాకరం ఉందంటూ ఎమ్మెల్యే కూటమి ప్రభుత్వం మీద ఆగ్రహం వ్యక్తం చేశారు. మా నాయకత్వంలో గురువుల మెడికల్ క్యాంపు పెట్టించాను కోటమీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాక మెడికల్ క్యాంపులు ఎగిరిపోయే! ఎమర్జెన్సీగా తీసుకెళ్లాంబులెన్సు ఎగిరిపోయి! ప్రజల పక్షాన నిర్లక్ష్యం వహిస్తున్న కూటమి ప్రభుత్వం . మా ప్రభుత్వంలో వీధి వీధి బ్లీచింగ్ పౌడర్ చల్లాం ఇప్పుడు చూద్దాం అన్నావ్ గాని బీచ్ మీ చెల్లె నాధుడే లేకుండా మారారు. స్వచ్ఛ భారత్ స్వచ్ఛ సంక్రాంతి అని పెట్టారు నియోజకవర్గంలో ఒక మండలాన్ని కూడా స్వచ్ఛంగా చూపించిన దాకానే లేవు! కూటమి ప్రభుత్వం ఇలా పరిపాలిస్తూ ప్రజల పక్షాన నిర్లక్ష్యం వహిస్తూ ప్రజల భద్రతను కూడా తెలుసుకోలేకపోతున్నాడం విషాద గాధమని నాని సమావేశంలో ఆగ్రహం వ్యక్తం చేశారు . ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఈ విషయాన్ని దృష్టించి అర్జెంట్ గా ప్రతి పాదన పంపించండి. గ్రామ లలో మెడికల్ క్యాంపులు పెట్టండి.. సీరియస్ ఆరోగ్య సమస్యల ఉన్నవారికి నెలకి 5000 రూపాయలు ఇచ్చింది.ఇప్పుడు ఆ డబ్బులు పోయే ఆరోగ్యశ్రీ పోయే..క్యాంపులు ఎగిరిపోయే..తల్లిబిడ్డ వాహనాలు పోయే.. అంబులెన్స్ లు పోయే.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజలకు మంచి జరిగిద్దని ప్రజలు భ్రమపడి ప్రభుత్వాన్ని గెలిపించుకుంటే చేయాల్సిన పని వదిలేసి ప్రజలను ఇబ్బంది పెడుతూ అడిగిన వారిని వారిని బెదిరించుకుంటూ పోతున్న అబద్ధపు కూటమి పాలనని ఎమ్మెల్యే నిర్ధారించారు.

# పెండేకల్లులో ఉరు సందర్భంగా కబడ్డీ పోటీలు. కబడ్డీ పోటీలను ప్రారంభించిన తుగ్గలి నాగేంద్ర దంపతులు



**తుగ్గలి జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని పెండేకల్ గ్రామం నందు కాసిం స్వామి ఉరుసు సందర్భంగా ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి మహిళా కబడ్డీ పోటీలు జరిగాయి. ఈ పోటీలను స్థానిక టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ బర్మా వీరేష్ ఆధ్వర్యంలో ఫ్లడ్ లైట్ల వెలుతురు మధ్య నిర్వహించారు. క్రీడా పోటీల కు ముఖ్య అతిథులుగా తుగ్గలి నాగేంద్ర దంపతులు హాజరై కబడ్డీ పోటీలను ప్రారంభించారు. పోటీలను వీక్షించేందుకు ప్రేక్షకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

# శ్రీశైల దేవస్థానం లో సాంస్కృతిక కార్యక్రమాలు





**శ్రీశైలం జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా సృజన రంజని కూచిపూడి కళాక్షేత్రం, హైదరాబాద్ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించబడుతున్నది. ఈ కార్యక్రమములో జయగణనాయక, తాండవనృత్యం, లింగాష్టకం, నమశ్శివాయతే తదితర గీతాలకు శర్మద, పూర్వి, దివ్య, చైత్ర తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ఆయా రోజులలో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి

# నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ఎరిక్షన్ బాబు

10 లక్షల నిధులతో సిమెంట్ రోడ్డు నిర్మాణం





**యర్రగొండపాలెం, జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం మండలం అయ్యాంబోట్లపల్లి గ్రామంలో పల్లె పండుగ 2.0 కార్యక్రమంలో భాగంగా 10 లక్షల నిధులతో సిమెంట్ రోడ్డు నిర్మాణ కార్యక్రమానికి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు శంకుస్థాపన చేసారు.ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం ఎఎంసి చైర్మన్ చేకూరి సుబ్బారావు,మండల టీడీపీ అధ్యక్షులు చిట్యాల వెంగల్ రెడ్డి,బిజెపి పార్టీ సూర్య నారాయణ,పట్టణ అధ్యక్షులు పేరుమళ్ళ. మల్లి ఖార్జున, సుబ్రహ్మణ్యం,తోట. మహేష్ నాయుడు,అయ్యాంబోట్లపల్లి గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు,కూటమి నాయకులు పాల్గొన్నారు.

అఖండ భూమి

ఆదివారం 25-01-2026

# గిరిజన శ్రేయస్సుకే అంకితమైన నాయకుడు

# రాష్ట్ర గిరిజన కమిషన్ చైర్మన్ సోళ్ల బొజ్జి రెడ్డి






**రంపచోడవరంనియోజకవర్గం, జనవరి 24;(అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా రంపచోడవరం మండలం రాష్ట్ర గిరిజన కమిషన్ చైర్మన్ సోళ్ల బొజ్జి రెడ్డి గిరిజన జాతి ఐక్యత, సమగ్ర అభివృద్ధి, సంక్షేమ పురోగతిని లక్ష్యంగా చేసుకుని నిరంతరం సేవలందిస్తున్న అంకితభావి. గిరిజనుల హక్కులు, వారి జీవనోన్నతి కోసం తీసుకునే ప్రతి నిర్ణయంలోనూ స్పష్టమైన దృక్పథం, బాధ్యతాయుతమైన నాయకత్వం కనిపిస్తుందని గిరిజన సంఘాలు ప్రశంసిస్తున్నాయి. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలను పరిరక్షించడంలో ముందుండే ఆయన, నేటి యువతను సరైన దిశలో నడిపించే మార్గదర్శకుడిగా నిలుస్తున్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా అభివృద్ధిని స్వీకరిస్తూనే, గిరిజనుల ఆత్మగౌరవం, స్వతంత్ర గుర్తింపును కాపాడాలనే సంకల్పంతో పనిచేస్తున్న వ్యక్తిత్వం ఆయనది. రాత్రి--పగలు అనే తేడా లేకుండా గిరిజన జాతి సమస్యలపై స్పందిస్తూ, బాధితుల గోడును స్వయంగా వినేందుకు ఆయన చూపుతున్న ఆసక్తి మానవతావాదానికి నిదర్శనంగా నిలుస్తోంది. నిస్వార్థ సేవ, అంకితభావం, నిజాయితీకి ప్రతీకగా ఆయన పేరు గిరిజన ప్రాంతాల్లో విస్తృతంగా వినిపిస్తోంది. అధికారిక బాధ్యతలకు మాత్రమే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో గిరిజనుల జీవన పరిస్థితులను అవగాహన చేసుకుని, సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపాలనే తపనతో ఆయన పని చేస్తున్నారని స్థానిక నాయకులు అభిప్రాయపడుతున్నారు. గిరిజన సంక్షేమమే తన ఏకైక లక్ష్యంగా పెట్టుకుని, ఆ దిశగా నిరంతరం కృషి చేయడమే సోళ్ల బొజ్జి రెడ్డి జీవన తత్వమని వారు పేర్కొంటున్నారు. గిరిజన జాతి అభివృద్ధి కోసం ఆయన చేస్తున్న సేవలు రాబోయే తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని, గిరిజనుల హక్కుల పరిరక్షణలో ఆయన పాత్ర చిరస్మరణీయమని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# గిరిజన రైతుల ఆర్థికాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి జాఫ్రా నూర్పిడి యంత్రాల పంపిణీ

**రంపచోడవరం, జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం గిరిజన రైతుల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర గిరిజన సంక్షేమ కమిటీ అధ్యక్షురాలు మిరియాల శిరీషాదేవి పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అందుతున్న రాయితీలు, రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. మారేడుమిల్లి మండలంలోని వెలుగు కార్యాలయంలో వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ అధికారి కిషోర్ అధ్యక్షతన జాఫ్రా రైతులకు నూర్పిడి యంత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు వెలుగు కార్యాలయ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వన్ ధన్ వికాస కేంద్రాల ద్వారా గిరిజన రైతులకు అనేక ప్రయోజనాలు అందుతున్నాయని తెలిపారు. గిరిజన మహిళా రైతులకు ఉపయోగపడేలా జాఫ్రా పంట నుంచి గింజలను వేరు చేసే నూర్పిడి యంత్రాలను వన్ ధన్ వికాస కేంద్రాల నిధులతో ఐదు లక్షల ముప్పై ఐదు వేల రూపాయల వ్యయంతో రెండు యంత్రాలు కొనుగోలు చేసినట్లు వివరించారు. ఈ యంత్రాలను మారేడుమిల్లి మండలంలోని కుట్రవాడ, గుజ్జుమామిడి వలస గ్రామపంచాయతీలకు కేటాయించినట్లు తెలిపారు. రైతులు ఈ యంత్రాలను సమర్థవంతంగా వినియోగించడంతో పాటు అవసరమైనప్పుడు మరమ్మత్తులు చేసుకునే విధంగా స్వయంగా ముందుండాలని సూచించారు. ఈ యంత్రాలు జాఫ్రా పంటతో పాటు వరి, మొక్కజొన్న, మినుములు, పెసలు వంటి పంటల నూర్పిడికీ ఉపయోగపడతాయని తెలిపారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా గ్రామస్థాయిలోనే ఉత్పత్తులను విక్రయించి మెరుగైన ఆదాయం పొందవచ్చని సూచించారు. ఈ రెండు గ్రామపంచాయతీల పరిధిలో సుమారు ఆరు వందల మంది గిరిజన మహిళా రైతులకు ఈ యంత్రాల ద్వారా లబ్ధి చేకూరుతుందని తెలిపారు.







### అంగన్వాడీ కేంద్రాలకు విద్యా కిట్ల పంపిణీ

పూర్వ ప్రాథమిక విద్యలో సమగ్ర శిశు అభివృద్ధి సేవల పాత్ర అత్యంత కీలకమని ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. మారేడుమిల్లిలో అంగన్వాడీ కేంద్రాల చిన్నారులకు పాఠశాల ముందస్తు విద్యా కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం మహిళా, శిశు అభివృద్ధి శాఖ ప్రాజెక్టు అధికారి ఎల్. శాంతకుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే సేవలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం చిన్నారులకు ఆట వస్తువులు, విద్యా సామగ్రితో కూడిన కిట్లను ఆమె చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ సుభాని, జిల్లా పరిషత్ సభ్యుడు గొర్లె బాలాజీ బాబు, మండల పరిషత్ అధ్యక్షురాలు సార్ల లలిత కుమారి, మండల పార్టీ అధ్యక్షుడు గురుకు శేషు కుమార్, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు దుర్గా ప్రసాద్, తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కర్రీ సన్యాసిరెడ్డి, గ్రామ సర్పంచులు కొండా జాకబ్, సార్ల రమాదేవి, వీరవల్లి జార్జిబాబు, కారం లక్ష్మి, సీనియర్ నాయకులు భీశెట్టి అప్పాజీ, మండల పరిషత్ సభ్యులు కొరగని సువర్ణ రాజు, సాధల గున్నమ్మ, భీశెట్టి సత్య, మాజీ సర్పంచ్ సాధల సోమిరెడ్డి, మాజీ మండల పరిషత్ అధ్యక్షురాలు లక్ష్మి, మండల పార్టీ ఉపాధ్యక్షులు కెచ్చేల గంగమ్మ, సార్ల రామిరెడ్డి, సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ పరిపాలన అధికారి రమణ, వెలుగు సహాయ ప్రాజెక్టు డైరెక్టర్ దేగలయ్య, మండల అభివృద్ధి అధికారి కిషోర్, మహిళా శిశు అభివృద్ధి శాఖ ప్రాజెక్టు అధికారి ఎల్. శాంతకుమారి, పర్యవేక్షకులు పి. చంద్రమ్మ, రవళితో పాటు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలికల విద్యే సమాజ అభివృద్ధికి పునాది.మండల విద్యాశాఖాధికారి ఆంజనేయులు.




**యర్రగొండపాలెం, జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలోని తిరుమలగిరి కాలనీ పాఠశాలలో బాలికాదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు ఎంఈఓ పి ఆంజనేయులు తెలిపారు.జాతీయ బాలికాదినోత్స వాన్ని పురస్కరించుకొని బాలికల విద్య,ఆరోగ్యంభద్రతకు సమాజం సమిష్టిగా కృషి చేయాలని మండల విద్యాశాఖాధికారి ఆంజనేయులు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,బాలికల విద్యే సమాజ అభివృద్ధికి పునాది అని,ప్రతి బాలికకు సమాన విద్యావకాశాలు కల్పించి వారి హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ విద్యా సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని బాలికలను విద్యలో ముందుండేలా ప్రోత్సహించాలని ఉపాధ్యాయులకు సూచించారు.బాలికలపై వివక్ష,బాల్యవివాహాలు వంటి సామాజిక సమస్యల నివారణకు అందరూ అవగాహన కలిగి ఉండాలని కృషి చేయాలని అన్నారు.జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా అన్ని పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు,ఉపన్యాసాలు,నినాదాల కార్యక్రమాలు నిర్వహించరని తెలిపారు. 'బాలికలను చదివిద్దాం – సమాజాన్ని ముందుకు నడిపిద్దాం' అనే నినాదంతో ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఎంఈఓ కోరారు.అనంతరం విద్యార్థులకు పూలు,పండ్లు ఇచ్చి వారికి శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మల్లీశ్వరి ఉపాధ్యాయురాలు బాలగంగమ్మ,సిఆర్పి కోటి, దుర్గారావు మరియు విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

# ఇంటికి దీపం ఆడపిల్ల ...

ఎంఈఓ భాస్కర్ రావు



**పుల్లల చెరువు జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** ఇంటికి దీపం ఆడపిల్ల అని ఎంఈఓ భాస్కర్ రావు అన్నారు.. శనివారం జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా స్థానిక జిల్లా కేజీబీవీ పాఠశాలలో విద్యార్థినుల?తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ భాస్కరరావు మాట్లాడుతూ సమాజం పట్ల అవగాహన కల్పించారు. వివిధ రంగాల్లో అభివృద్ధి చెందిన మహిళల గురించి వివ?రించారు. భవిష్యత్?లో ఎదురయ్యే సవాళ్లను ఏ విధంగా ఎదుర్కోవాలో, పౌష్టికాహార లోపంతో ఎదుర్కొనే సమస్యలు, ఎలాంటి పౌష్టికాహారం తీసుకోవాలో వెల్ల?డించారు. విద్యార్థినిలకు వ్యాస ర?చ?న పోటీలు నిర్వహించి విజేత?ల?కు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 ఇందిరా ప్రసాద్, అంగన్వాడి సూపర్వైజర్ సుజాత,ఉపాధ్యనీయులు, అంగన్వాడి కార్యకర్తలు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## అవినీతి ఎంపిడిఓ ఆధ్వర్యంలో పనిచెయ్యలేను. గుమ్మా ఎల్లయ్య

తన ఎంపిటీసి రెండవస్థానం పదవికి రాజీనామా.



**యర్రగొండపాలెం జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం మండల సర్వసభ్య సమావేశంలో టీడిపి రెండవస్థాన ఎంపిటీసి అయిన గుమ్మా ఎల్లయ్య తన పదవికి రాజీనామా చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పార్టీకోసం కష్టపడ్డ వారికి పార్టీలో విలువ లేదని,తెలుగుదేశం పార్టీ తరుపున ఎంపీటీసీ అభ్యర్థి అయినా తనకే పార్టీలో పనులు జరగడం లేదని,గోకులం షెడ్లు కేటాయింపుల్లో అవినీతి తారాస్థాయికి చేరిందని 10,000 వేల రూపాయలు లంచం ఇస్తే తప్ప కేటాయింపులు చేయటం లేదని,బీసీ కులాల వారికీ బీసీ కూలాల ప్రజా ప్రతినిధులకు కనీస గౌరవం లేకుండా పోయిందని తీవ్రంగా మండిపడ్డారు.ఇలాంటి ప్రభుత్వంలో భాగస్వామిగా ఉండలేనని,అవినీతిపరుడైన ఎంపీడీఓ ఆధ్వర్యంలో పనిచేయలేనని అసహనం వ్యక్తం చేస్తూ తన రాజీనామా పత్రాన్ని ఎంపిడిఓ కు సమర్పించారు.

## హడావుడి మధ్య సాదాసీదా క్షణాలు చిరు వ్యాపారులతో మమేకమైన ఎమ్మెల్యే శిరీష దేవి



**రంపచోడవరం, జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా రంపచోడవరం మండలం లో శనివారం నిత్యం ప్రభుత్వ కార్యక్రమాలు, ప్రజా సమస్యలతో బిజీగా ఉండే రంపచోడవరం ఎమ్మెల్యే శిరీష దేవి శనివారం కాసేపు హడావుడి నుంచి విరామం తీసుకుని సాదాసీదాగా గడిపారు. రంపచోడవరం పట్టణంలో పలు ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనే క్రమంలో ఆమెకు లభించిన చిన్న విరామాన్ని ప్రజలతో మమేకమయ్యేలా వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని జిసిసి సూపర్ బజారును సందర్శించిన ఎమ్మెల్యే, అక్కడ నిత్యావసర సరుకులు కొనుగోలు చేశారు. అనంతరం గిరిజనులు పండించే సంప్రదాయ పంట అయిన తేగలను చిరు వ్యాపారుల వద్ద కొనుగోలు చేసి, వారి జీవన విధానంపై ఆసక్తిగా మాట్లాడారు. స్థానిక వ్యాపారులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. తదుపరి సమీపంలోని బడ్డీకొట్టులోకి వెళ్లిన ఎమ్మెల్యే, సాధారణ ప్రజలతో కలిసి టీ తాగుతూ కొద్దిసేపు ముచ్చటించారు. ప్రజాప్రతినిధి అయినప్పటికీ ఎలాంటి హంగు ఆర్భాటం లేకుండా సాదాసీదాగా వ్యవహరించడం చూసిన స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేను సమీపంగా చూసిన చుట్టుపక్కల వారు ఆమెతో సరదాగా మాట్లాడి, ఫోటోలు తీసుకునేందుకు ఆసక్తి చూపారు. ప్రజల మధ్యే ఉండి వారి మాటలు వినడమే తనకు ఇష్టమని ఎమ్మెల్యే శిరీష దేవి ఈ సందర్భంగా తెలిపారు. ప్రజా సేవలో నిమగ్నమైన నాయకురాలు అయినప్పటికీ, ఇలాంటి చిన్న క్షణాల్లో ప్రజలతో మమేకమవడం ఆమెకు ప్రత్యేకతగా మారిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## ప్లాస్టిక్ వ్యర్థాల నిర్మూలనకు "స్వచ్ఛ రతం" కార్యక్రమాన్ని ప్రారంభించిన కోట్ల



**డోన్ ప్రతినిధి గణేష్, జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** డోన్ మండలంలోని ఉడుములపాడు గ్రామంలో స్వర్ణాంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ వ్యర్థాల సమర్థ నిర్వహణకు కీలకమైన చర్య ప్రారంభమైంది. ప్రతి ఇంటి నుంచి ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించేందుకు ఏర్పాటు చేసిన నూతన "స్వచ్ఛ రథం" వాహనాన్ని డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "తుక్కు ఇవ్వండి సరకులు తీసుకోండి" అనే నినాదంతో ఈ స్వచ్ఛ రథం ఇంటింటికీ వెళ్లి ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరిస్తుంది. ప్రజలు తమ ఇంట్లో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను అందిస్తే, వాటి బదులుగా నిత్యావసర సరుకులను రథం సిబ్బంది అందజేస్తారు. సేకరించిన వ్యర్థాలను రీసైక్లింగ్?కు పంపడం ద్వారా పర్యావరణ సంరక్షణకు ఈ కార్యక్రమం దోహదపడనుందని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల పర్యావరణానికి కలిగే దుష్ప్రభావాలను తగ్గించాలంటే ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని, స్వచ్ఛత కార్యక్రమాల్లో ప్రజల చురుకైన భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలంటే వ్యర్థాల సరైన నిర్వహణ తప్పనిసరిగా అమలు చేయాలని ఎమ్మెల్యే గారు తెలిపారు . ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో శుభ్రత మరింత మెరుగుపడటమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు కూడా గణనీయమైన తోడ్పాటు లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వెంకన్న కొండపై భక్తిశ్రద్ధలతో లక్ష తులసి పూజ





**గోకవరం, జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం తంటికొండ గ్రామం బ్రహ్మోత్సవాల్లో భాగంగా గోకవరం మండలంలోని తంటికొండ వెంకటగిరి పై వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో లక్ష తులసి పూజను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచారణల మధ్య ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది. ఆలయ చైర్మన్ బద్దిరెడ్డి అచ్చన్న దొర, సువర్ణ తులసి దంపతులు చేతుల మీదుగా లక్ష తులసి పూజతో పాటు, వివిధ పవిత్ర నదుల జలాలతో స్వామివారికి అభిషేక కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండపై గోపూజలు కూడా ఘనంగా చేపట్టారు. ఉదయం తెల్లవారుజాము నుంచే స్వామివారికి విశేష పూజలు ప్రారంభమయ్యాయి. విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, చతుర్దశ కలశారాధన, పంచామృత మండపారాధన, కుంభ పూజ, మూర్తి ఆవాహన వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామికి అభిషేకం, కుంకుమార్చన, నిత్యోపాసన, మహాశాంతి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర హోమం, మంత్రపుష్ప పూజలను భక్తులు భక్తిశ్రద్ధలతో దర్శించారు. ఈ కార్యక్రమాలన్నింటిని ఆలయ కార్యనిర్వహణ అధికారి చల్లా ఉదయ బాబు నాయుడు పర్యవేక్షించారు. ఆలయ గుమస్తా చిన్ని, ఆలయ కమిటీ అభివృద్ధి డైరెక్టర్లు బొట్ట రామకృష్ణ, చింతల నాగు, చప్పిడి పెంటరాజు, సుంకర వీరమణి చంటి, మల్లా అమ్మాజీ రమణ, ఏగి దుర్గాదేవి, సాంబశివరావు తదితరులు ఏర్పాట్లలో పాల్గొన్నారు. లక్ష తులసి పూజ అనంతరం భక్తులందరికీ తీర్థప్రసాదాలు పంపిణీ చేయడంతో పాటు, విస్తృత స్థాయిలో అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి దర్శనం చేసుకుని పుణ్యఫలం పొందారు.

## అండర్ -17 అండర్ - 14 విభాగంలో ఎంపిక కాబడిన విద్యార్థిని విద్యార్థులు

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే లక్ష్మీనారాయణ



**(రేపల్లె నియోజకవర్గ ఇంచార్జ్: సిహెచ్ రాంబాబు. జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** విద్యార్థినీ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించడం ద్వారా అనతి కాలంలో ఉన్నత శిఖరాలకు చేరుకోగలుగుతారని చెరుకుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే లక్ష్మీనారాయణ అన్నారు. పాఠశాల నుండి అండర్ -17 కుందుళ్ళ పోటీ విభాగంలో ఎంపిక కాబడి జాతీయస్థాయిలో ఈనెల 16 నుండి 18వ తేదీ వరకు మహారాష్ట్ర షిరిడీలో నిర్వహించిన పోటీల్లో ద్వితీయ బహుమతి సాధించిన తొమ్మిదవ తరగతి విద్యార్థిని, విద్యార్థి ఎం తపస్వి ,పి లీల మోహన్ కృష్ణ లను ఆయన అభినందించారు. అదేవిధంగా అండర్ - 14 విభాగంలో రాష్ట్ర స్థాయిలో బహుమతి సాధించిన ఎం యోగ వర్షిత, టీ రాహుల్ను ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు వీరిని దుశ్యాలు వాళ్లతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ లు పి లాజర్ - టి నవీన్లు మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభకు కృషిచేసిన పాఠశాల క్రీడా ఉపాధ్యాయుడు కాటూరి శ్రీనివాసరావు అభినందిస్తూ విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుల సేవలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా భావి భారత పౌరులుగా ఎదగ గలుగుతారని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ టి శ్రీనివాసరావు, అధ్యాపక సిబ్బంది , అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏఎంసీ చైర్మన్ లకు ప్రోటోకాల్ కల్పించాలని పి ఓ కు వినతి

ఏఎంసి చైర్మన్ ల రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మచ్చలు మంగా



**కొయ్యూరు అల్లూరి జిల్లా జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వ కార్యక్రమాల్లో ఏఎంసీ చైర్మన్ లకు ప్రోటోకాల్ పాటించాలని పాడేరు ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీ పూజ కు వినతి పత్రం అందివ్వడం జరిగిందని రాష్ట్ర ఎఎంసి చైర్మన్ ఉపాధ్యక్షురాలు మచ్చలు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మచ్చలి మంగ మాట్లాడుతూ పాడేరు కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో రాష్ట్ర ఏఎంసీ చైర్మన్ కమిటీలో రూపొందించిన విజ్ఞప్తులను అందివ్వడం జరిగిందని ఆమె తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్ళేందుకు ప్రోటోకాల్ పాటించినట్లయితే అవకాశం ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా కు టమి ప్రభుత్వంలో ఎస్ టి ఎస్ టి బి సి మైనార్టీ వర్గాలకు చెందిన ఓటమి నాయకులకు ఏఎంసి చైర్మన్గా ప్రభుత్వము అవకాశం కల్పించిందన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో చైర్మన్ భాగస్వామ్యులు చేయడంపై అధికారులకు తగిన సూచనలు చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షురాలు మటశీ శాంతకుమారి, మహిళా మోర్చా అధ్యక్షురాలు రాణి జిల్లా కార్యదర్శి సత్యవతి చల్ల రామకృష్ణ కొయ్యూరు మండల గౌరవ అధ్యక్షులు అప్పలరాజు లక్కీ భాస్కర్ చిన్ని రాజు యువమోర్చా అధ్యక్షులు దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## భక్తిశ్రద్ధల తో ఘనంగా జరిగిన శవాసప్ప స్వామి ఉరుసు



**తుగ్గలి, జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని చెన్నంపల్లి గ్రామంలో శనివారం శవాసప్ప ఉరుసు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. గ్రామ చివరిలోనే కోట వద్ద ఉన్న శవాసప్ప స్వామి దర్గాను భక్తులు దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. దర్గా నిర్వాహకులు భక్తులకు అన్నప్రసాదాలను అందించారు. అలాగే మాజీ జడ్పీ చైర్మన్ బత్తిన వెంకట రాముడు,రాష్ట్ర ప్రభుత్వ గిరిజన మండల సలహాదారుడు వెంకటపతి, మాజీ జెడ్పిటిసి జగన్నాథ్ రెడ్డి, జడ్పీ కోఆప్షన్ సభ్యులు నబిరసులు, మాజీ ఎంపీపీ కొమ్ము వెంకటేశు, మార్కెట్ డైరెక్టర్ మా భాష, ఏపీఎస్పీ ఎస్సై ఆలీ భాష ,సాగునీటి సంఘం అధ్యక్షులు గోపాల్ రెడ్డి, సర్పంచ్ సలహాదారుడు పి. దేవేంద్ర, టిడిపి నాయకులు లక్ష్మీనారాయణ చౌదరి, రాజేంద్ర గౌడ్, రామయ్య, అక్బర్ బాషా, కోటేష్ గౌడ్, వైసీపీ నాయకులు వెంకటరామిరెడ్డి, జనార్ధన్ రెడ్డి, పులికొండ చౌదరి, రంజాన్, సుభాన్ ,సుంకన్న తదితరులు దర్గాను దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. దర్గాకు వచ్చిన భక్తులకు ఆలయ నిర్వహకుడు హుస్సేన్ పీరా మౌలిక వసతులను సమకూర్చారు. ఈ సంద ర్భంగా జొన్నగిరి పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

## భూదరాళ్ళ నుండీ కిండంగి వరకు తారురోడ్డు నిర్మించాలని వినతి.

బూదరాళ్ల పంచాయతీ యువ నాయకుడు సాగిన సంజీవ్



**కొయ్యూరు, అల్లూరి జిల్లా జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** అత్యంత మారుమూల నున్న భూదరాళ్ళ నుండీ వయా దొడవగొయ్యి మీదుగా కిండంగి వరకు తారురోడ్డు మంజూరు చేయాలని కోరుతూ భూదరాళ్ళ పంచాయితీ సర్పంచ్ సాగిన సంజీవ్ ఆయా గ్రామాలకు చెందిన గిరిజనులు కొయ్యూరు మండల పి.ఆర్ ఇంజినీరింగ్ అధికారిణి శ్రీవిద్య కు వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శనివారం భూదరాళ్ళ సర్పంచ్ సంజీవ్ మరియూ కిండంగి వరకు (సుమారు 6కిలోమీటర్లు) మేర కనీసం ఆయా రోడ్డులో నడిచివెళ్లేందుకు అవకాశం లేదని కోరుతూ ఆయా గ్రామాల ప్రజలు వినతి పత్రాన్ని అందజేశారు. గత రెండు దశాబ్దాలుగా ఆయా గ్రామాలకు రోడ్డు సౌకార్యం కల్పించాలని ప్రజాప్రతినిధులకు, అధికార్లు కు మొరపెడుతూనే ఉన్నట్టు తెలిపారు. వర్షాకాలం వచ్చిందంటే ఆయా గ్రామాల గిరిజనులు కనీసం నిత్యావసర సరుకులు తెచ్చుకునేందుకు వెళ్ళే పరిస్థితి లేదని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ మరియు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిణి తమ కిండంగి పై గ్రామాలకు వెళ్లేందుకు తారు రోడ్డు మార్గం కల్పించాలని వారాంత విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన పి ఆర్ జె ఈ ఈ శ్రీవిద్య సంబధిత శాఖ ఉన్నతాధికార్లు దృష్టికి తెలియజేస్తానని అన్నట్టు సర్పంచ్ సంజీవి తెలిపారు.

## 25,000 రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డ ఉడుములపాడు జతీశీ లాలప్ప





**డోన్ ప్రతినిధి గణేష్, జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** డోన్ పట్టణంలోని స్థానిక కంబాలపాడు సర్కిల్ లో 25,000 రూపాయలు లంచం తీసుకుంటుండగా జతీశీ లాలప్పను పట్టుకున్న ఏసీబీ అధికారులు. రైతు నాగేంద్ర తన తల్లి పేరున జగదుర్తి పరిధిలో ఉన్న 14 సెంట్లు భూమిని తన పేరున మార్చుకునేందుకు మీసేవ లో ముట్యుయేషన్ కోరుకు అప్లై చేయగా,మ్యుటేషన్ శీని చేయడానికి 25,000 లంచం అడగగా, నాగేంద్ర ఫిర్యాదు మేరకు ఏసీబీ అధికారులు మధ్యవర్తి రమణ డబ్బులు ఇస్తుండుగా జతీశీ లాలప్పను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని ,కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు...

## యర్రవరం శ్రీ సూర్య కాలేజీలో ఐసీడీఎస్ ఆద్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవం..



**ఏలేశ్వరం (అఖండభూమి న్యూస్ జనవరి 24):** జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగాప్రత్తిపాడు ఐసిడిఎస్ ప్రాజెక్టు సీడీపీవో పద్మావతి సూచనలుతో అవగాహన ర్యాలీ చేపట్టారు. ఏలేశ్వరం మండలం కొత్త యర్రవరం గ్రామంలో ఐసిడిఎస్ సిబ్బంది ఆధ్వర్యంలో శ్రీ సూర్య కాలేజీ వద్ద జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా విద్యార్థులతోబాలికలను రక్షిధాం, బాలికలను చదివిధాం అంటూ నినాదాలు తో అవగాహన ర్యాలీ చేపట్టారు. అనంతరం కళాశాల విద్యార్థులతో ప్రతిజ్ఞ చేపట్టారు, పాఠశాల ప్రాంగణంలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిబ్బంది యస్ ఎల్ వి నాగలక్ష్మి, పి అనతలక్ష్మీ, జ్యోతి, బుజ్జమ్మ, అమ్మాజీ, తదితరులు పాల్గొన్నారు...

## క్రిష్ణగిరిలో జాయింట్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు





**క్రిష్ణగిరి జనవరి 24 ( అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రమైన క్రిష్ణగిరిలో జిల్లా జాయింట్ కలెక్టర్ నూరూల్ ఖమర్ శనివారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ప్రధమంగా మండల కేంద్రంలోని గ్రామ సచివాలయంలో జాయింట్ కలెక్టర్ రికార్డులను ఉద్యోగుల హాజరును పరిశీలించారు. సచివాలయంలో పనిచేసే ఉద్యోగులు అందరూ సమయపాలన పాటించాలని ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని పలు సూచనలు సూచించారు. అదేవిధంగా గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో ఎంతమంది చిన్నారులు ఉన్నారు వారికి ఎటువంటి ఆహారం అందిస్తున్నారు తదితర అంశాలను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాజేష్, ఎంపీడీవో మోహన్ కుమార్, రాష్ట్ర ఉపర సంఘం డైరెక్టర్ ఎల్ వి ప్రసాద్, టిడిపి మండల అధ్యక్షులు దామోదర్ నాయుడు, టిడిపి నాయకులు చంద్ర, సజ్జాద్ భాష, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్ ను ఆకస్మికంగా తనికి చేసిన మున్సిపల్ కమిషనర్

పి .శ్రీ హరిబాబు



**చిలకలూరిపేట జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** పేదలకు రూ. 5లకే నాణ్యమైన భోజనం అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా అన్నా క్యాంటీనల నిర్వహణ చేపడుతుందని మున్సిపల్ కమిషనర్ పీ శ్రీహరిబాబు అన్నారు,పట్టణంలోని నరసరావు పేట రోడ్డులో ఉన్నా అన్నా క్యాంటీన్?ను మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరిబాబు శనివారం ఉదయం ఆకస్మిక తనిఖీకి వచ్చి మెనూ ప్రకారం ఆహార పదార్థాలు అందుబాటులో ఉన్నాయో లేదో పరిశీలించారు, తదుపరి క్యాంటీన్ పరిసరాలను క్షుణంగా తనికి చేసి ఆహార పదార్థాల సుబ్రతా మరియు ప్లేట్ల శుభ్రతలను తాగునీటి శుభ్రతను మంచినీటి బబుల్స్ ను వాటి నాణ్యతను పరిశీలించి, పేదలకు ప్రభుత్వం అందిస్తున్న 5 రూపాయలేక నాణ్యమైన భోజనం అందించే దాంట్లో పరిశుభ్రతా మార్గదర్శకాల పాటించడం,ఆహార సురక్షితతా నియమాల అమలు విషయాల్లో జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.మంచినీటి బాటిల్?లోని నీటి నాణ్యత, లేబుల్ వివరాలు, కాలం చెల్లుబాటు వంటి అంశాలను ప్రత్యేకంగా తనిఖీ చేశారు.ఆహార సేవల్లోపారదర్శకత, ప్రజల ఆరోగ్య భద్రతను కాపాడటానికి కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ స్పష్టం చేశారు. అన్న క్యాంటీన్ల నాణ్యత ప్రమాణాలపై నిరంతర తనిఖీలు చేపడతామని తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, క్యాంటీన్ సిబ్బంది ఉన్నారు.

## క్యారమ్స్ స్పోర్ట్స్ ను ఏపీఈ డబ్ల్యూఐడిసిరాష్ట్ర డైరెక్టర్.. గంజాయి.నాగముని ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు



**నందికొట్కూరు జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** కర్నూలు జిల్లా న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో స్పోర్ట్స్ లో భాగంగా క్యారమ్స్ ను ఏపీఈడబ్ల్యు ఐ డి సి రాష్ట్ర డైరెక్టర్ గంజాయి. నాగముని ముఖ్య అతిథిగా పాల్గొని ఘనంగా ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత స్పోర్ట్స్ లో ముందు ఉండాలని మన కూటమి ప్రభుత్వం యువత కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని వాటిని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన శిఖరాలకు అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ సెక్రెటరీ సుధాకర్ మరియు న్యాయవాదులు రవికుమార్,రాము,దానా రెడ్డి,రాజేష్ కుమార్, మరి కొంతమంది న్యాయవాదులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి నిర్మూలనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ శ్రీ డి. నరసింహ కిషోర్ ఐ.పి.ఎస్

జిల్లా వ్యాప్తంగా 201 కేసులలో 23 పోలీస్ స్టేషన్ లో పరిధిలో సీజ్ చేయబడిన "12570.056( సుమారు 12వేల 5వందల 70 కేజీలు) కేజీల " గంజాయి, జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ వారి ఆదేశానుసారం, ప్రొసీజర్ ప్రకారం ధ్వంసం.





**రాజమహేంద్రవరం; జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ... ఈరోజు అనగా ది. 24.01.2026 తేదీన తూర్పుగోదావరి జిల్లాలోని 23 పోలీస్ స్టేషన్ల పరిధిలో గత నాలుగు సంవత్సరాల నుండి నమోదైన 201 గంజాయి కేసులలో సీజ్ చేయబడిన "12570.056 కేజీల" గంజాయిని జిల్లా డ్రగ్స్ డిస్పోజల్ చైర్మన్ శ్రీ డి. నరసింహా కిషోర్ ఐ.పి.ఎస్., గారు మరియు అడిషనల్ ఎస్పీ, డీఎస్పీ (నార్త్ జోన్) సభ్యులు పరిశీలించి, నిర్వీర్యానికి అనుకూలంగా ఉన్నట్లుగా నిర్ధారించి, విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం మండలం, కాపుల ఉప్పాడ గ్రామం పరిధిలోని సర్వే నంబర్లు 410 డ 415 లో ఉన్న జిందాల్ అర్బన్ వేస్ట్ మేనేజ్మెంట్ లిమిటెడ్ సంస్థలో, జిందాల్ ప్లాంట్ వారి సహకారంతో, నిబంధనలకు అనుగుణంగా అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుని చట్టప్రకారం ప్రణాళిక బద్ధంగా రెవెన్యూ అధికారులు మధ్యవర్తులుగా ఉండి, వారి సమక్షంలో గంజాయిని నిర్వీర్యం చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ గారు తెలియజేశారు. తూర్పుగోదావరి జిల్లాలో ఇప్పటివరకు కొన్ని మాదకద్రవ్య దుర్వినియోగ హాట్?స్పాట్?లు గుర్తించామని, ఈ ప్రదేశాలలో కఠినమైన నిఘా ఏర్పాటు చేశామని, అదే విధంగా నగర శివారులోని నిరుపయోగంగా, పాడు పడిన స్థితిలో ఉన్న భవనాలను, నిర్మాణాలను కూల్చివేయాలని మున్సిపల్ అధికారులను కోరడం జరిగిందని, లైటింగ్ లేని ప్రదేశాల్లో లైటింగ్ ఏర్పాటు చేయాలని, కొన్ని సున్నిత ప్రాంతాల్లో జజుఒ కెమెరాలు కూడా ఏర్పాటు చేయవలసినదిగా సంబంధిత ఎస్. హెచ్.ఓ లకు సూచించామన్నారు. జిల్లాలో గంజాయిని సమూలంగా నిర్మూలించేందుకు అన్ని రకాల పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు. దీనిలో భాగంగా గంజాయి అలవాటు పడిన 17 మంది నేరస్తులపై ౖాఌ చీణూ ాజు అమలుకు అనుమతులు రాగా, 14 మందిని జైలుకు పంపించడం జరిగింది అన్నారు. జిల్లాలోని అన్ని విద్యా సంస్థలలో యాంటీ డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. బహిరంగ ప్రదేశాలు, ఐసోలేషన్ ప్రదేశాలు మరియు ఇతర ప్రాంతాలలో డ్రోన్ నిఘా ఏర్పాటు చేశామని తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా 5 సబ్ డివిజన్ల పరిధిలో గంజాయి నిర్మూలనకు, ఒక్కో సబ్ డివిజనకు ఒక ఎస్సై మరియు నలుగురు సిబ్బంది ఉండే విధంగా ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, గంజాయి నిర్మూలనకు పటిష్ట చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.జిల్లాలో ఎక్కడ గంజాయి ఆనవాళ్లు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్ కు గాని లేదా డయల్ 112 గాని సమాచారం అందివ్వాలని విజ్ఞప్తి చేశారు.ఈ డ్రగ్ డిస్పోజల్ కార్యక్రమానికి తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ గారితో పాటుగా జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ సభ్యులు డి.ఎస్.పి (నార్త్ జోన్) శ్రీ వై. శ్రీకాంత్ గారు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## కూటమి పాలనలో రాజమండ్రి సురక్షితం

- గోరక్షణపేట రోడ్డు పటిష్టంగా ఉండేలా నిర్మిస్తున్నాం
- టీడీపీ నాయకులు మజ్జి రాంబాబు... వర్రే శ్రీనివాసరావు





**రాజమహేంద్రవరం జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** నగర అభివృద్ధి పై కానీ, ఇతర విషయాల్లో కానీ మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ కనీస అవగాహన లేకుండా వ్యాఖ్యలు చేస్తున్నారని నగర టీడీపీ అధ్యక్షులు మజ్జి రాంబాబు, శ్రీ గౌతమీ జీవకారుణ్య సంఘం చైర్మన్ వర్రే శ్రీనివాసరావు తీవ్రంగా ఆక్షేపించారు. స్థానిక గోరక్షణపేటలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. గోరక్షణపేటరోడ్డులో భూగర్భ పైపులైన్ పనులు పక్కాగా పూర్తి చేశాక ఆ రోడ్డు నిర్మాణం పూర్తవుతుందని దీనిపై వైసీపీ నగర అధ్యక్షుడు మార్గాని భరత్ అవగాహన లేకుండా విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. సుమారు 250 నుంచి 300 మీటర్ల లోతున 15 ఏళ్ళ క్రితం వేసిన భూగర్భ పైపులైన్ లీకేజీ వల్ల పూడ్చుకువచ్చి పక్కాగా రోడ్డు వేయాల్సి ఉందని, రూ.3 కోట్లతో ఆ పనులు జరుగుతున్నాయని వారు చెప్పారు. స్వతంత్ర ఆసుపత్రి నుంచి కంబాలచెరువు, దేవీచౌక్, అజాద్ చౌక్, ముగ్గపేట, గోరక్షణపేట, శీలం నూకరాజు లే అవుట్, షెల్టాన్ హోటల్ మీదుగా ఈ పైపులైన్ పనులు జరుగుతున్నాయని వారు వివరించారు. హడావిడిగా రోడ్డు పూర్తి చేస్తే మళ్ళీ దిగిపోతుందని, ఏదైనా ప్రమాదం జరగవచ్చని అందుకే ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అధికారులతో చర్చించి సుదీర్ఘకాలం నిలిచేలా ఈ పనులు చేయిస్తున్నారని మజ్జి రాంబాబు, వర్రే శ్రీనివాసరావు వివరించారు. దశలవారీగా పనులు జరుగుతుంటే పబ్లిసిటీ స్టార్ మార్గాని భరత్ పదిమంది పటాలాన్ని వేసుకునివచ్చి ఇక్కడ ఏదో అన్యాయం జరిగిపోతోందన్నట్టుగా హడావిడి చేస్తూ సేవ్ రాజమండ్రి అంటూ ఏదో చేస్తానని చెప్పడం హాస్యాస్పదమని వారు ఎద్దేవా చేశారు. కూటమి పాలనలో రాజమండ్రి సురక్షితంగా ఉందని, కనీసం 7 వార్డుల్లో కూడా బలం లేని వైసీపీని కాపాడుకునేందుకు భరత్ సేవ్ వైసీపీ కార్యక్రమం చేసుకోవాలని వారు హితవు పలికారు. ఇకనైనా భరత్ అవగాహన లేకుండా విమర్శలు చేయడం మానుకోవాలని హితవుపలికారు. మార్గాని భరత్ పబ్లిసిటీ యావతో ఆదిరెడ్డి కుటుంబాన్ని అప్రతిష్టపాలు చేయాలని చూస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ కందుకూరి రాజ్యలక్ష్మి, కళాశాల సంబంధించిన చర, స్థిర ఆస్తులతో విద్యా శాఖకి ఇవ్వాలి





**రాజమహేంద్రవరం; జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** శ్రీ కందుకూరి రాజ్యలక్ష్మి కళాశాల హాస్టల్, గ్రౌండ్, తరగతి గదులు కళాశాలకె చెందుతాయి. రాజమండ్రిలో ఉన్నటువంటి శ్రీ కందుకూరి రాజ్యలక్ష్మి కళాశాల హాస్టల్, గ్రౌండ్, తరగతి గదులు విద్యాశాఖకి అప్పగించాలని 700 మంది విద్యార్థులతో కళాశాల నుంచి ర్యాలీగా ఆర్.జె.సి ఆఫీస్ వద్దకు వెళ్లి ఆందోళన చేయటం జరిగింది. విద్యార్థులందరూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు మా హాస్టల్, ఆట స్థలం, తరగతి గదులు మాకు ఇవ్వాలని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ఆర్.జె.సి గారు వచ్చి సమాధానం ఇచ్చేంత వరకూ కదలమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎమ్. గంగా సూరిబాబు, తూర్పుగోదావరి జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు వై. భాస్కర్, ఎన్. రాజా మాట్లాడుతూ కళాశాలలో ఉన్నటు వంటి స్టూడెంట్ మేనేజ్మెంట్ హాస్టల్ ని హితకారిని సమాజం కరెస్పాండెంట్ అక్రమంగా హాస్టల్లోకి చొరబడి హాస్టల్ మెనేజ్మెంట్ ని భయపెట్టి హాస్టల్ ని లాక్కున్నారని అన్నారు. జీవో నెం. 28 ప్రకారం మొత్తం కళాశాల ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తుందని అవేమి పట్టించుకోకుండా దౌర్జన్యంగా అక్కడ ఉన్న కరెస్పాండెంట్ హాస్టల్ ని స్వాధీనం చేసుకున్నారని. దీనికి మద్దతుగా సిటీ ఎమ్.ఎల్.ఎ నిలిచి కందుకూరి ఆశయాలకు తూట్లు పొడుస్తున్నారని అన్నారు. అలాగే ఇప్పుడు బయట గ్రౌండ్ లో గణతంత్ర దినోత్సవం కూడా జరుపుకోవద్దని చెప్పటం ఏంటి అని ప్రశ్నించారు. కళాశాల విద్యాశాఖ ఆధీనంలోకి వచ్చాక ఎవరి దగ్గరో విద్యార్థులు అనుమతులు ఎందుకు తెచ్చుకుంటారని ప్రశ్నించారు. కళాశాల ఆట స్థలం కళాశాలకే చెందుతుందని అన్నారు. కావున తక్షణమే కందుకూరి రాజ్యలక్ష్మి కళాశాల మొత్తం కళాశాల స్థిర, చర ఆస్తులతో పాటు ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని. తక్షణమే హాస్టల్ ని స్వాధీనం చేసుకొని త్వర తగితిన చర, స్థిర ఆస్తులతో ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని అన్నారు. ఆర్.జె.సి ఆఫీస్ నుంచి జాయింట్ కమిషనర్ రమేష్ బాబు గారు వచ్చి మీరే గ్రౌండ్ లో గణతంత్ర దినోత్సవం జరుపుకోండి అని, హాస్టల్ సంబంధించి కమిషనర్ గారి దృష్టికి తీసుకెళ్లి ఏంటి అనేది తెలియజేస్తాము అని హామీ ఇచ్చారు. విద్యార్థులు ఎస్.ఎఫ్.ఐ నాయకులు కలిసి వాళ్ళ డిమాండ్స్ అన్ని లెటర్ రాసి వినతిపత్రం అందజేశారు. జాయింట్ కమిషనర్ హామీ ఇవ్వడం తో విద్యార్థులు వినతిపత్రం అందజేసి సమస్యలను తొందరగా తేల్చాలని చెప్పి ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ తూర్పుగోదావరి జిల్లా కమిటీ సభ్యులు కె. జ్యోతిర్మయి, కనక, సౌమ్య, లహరి, సాహితి, శివ బాలాజీ, నాగ చైతన్య, కార్తిక్, హేమంత్, కళాశాల విద్యార్థులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉమెన్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

400 మంది రోగులకు ఉచిత వైద్య సేవలు.





**ఆలమూరు, జనవరి 24(అఖండ భూమి న్యూస్):** మండలంలోని పినపళ్ళ గ్రామంలో కాకినాడ సత్యం స్టడీ సర్కిల్ డైరెక్టర్ బూసి విద్యాసాగర్ నిర్వహణలో ఆయన భార్య ఝాన్సీ రాణి జ్ఞాపకార్థం ఉమెన్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్,అడ్వకేట్ ఆలమూరు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ బూసి విద్యా ప్రసన్న వెర్రియ్య దంపతులు శనివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ వైద్య శిబిరంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఈదల సత్తిబాబు,గ్రామ సర్పంచ్ సంగీత సుభాష్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. శ్రీ రమా డెంటల్ క్లినిక్ ,గౌతమి నేత్రలయ కంటి వైద్యశాల, నారాయణ రెడ్డి వైద్యశాల,మట్లహన్స్ దయాబెటిస్ ఆస్పత్రి సిబ్బంది పాల్గొని బి.పి, షుగర్,గుండె, కంటి సంబంధించిన వైద్య పరిక్షలు నిర్వహించి వైద్య సేవలను అందజేశారు. సుమారు 400 మంది రోగులు వైద్య సేవలను సద్వినియోగం చేసుకోగా వైద్యులు ఉచితముగా శస్త్రచికిత్సలు నిర్వహించి ఉచితముగా మందులు పంపిణీ చేశారు. ఈ మేరకు వైద్య సేవలు అందించిన బూసి విద్యాసాగర్ ను, మండల నాయకులు,గ్రామస్తులు ఘనంగా సత్కరించి అభినందించారు. అలాగే ఉమెన్ డెవలప్మెంట్ ట్రస్ట్ సభ్యులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వక్కపట్ల లచ్చిబాబు,ఈదల నల్ల బాబు,రామానుజుల శేషగిరిరావు, మానేపల్లి శ్రీనివాస్,ఎంపీడీఓ ఏ రాజు, కొత్తూరి సాయి,ఎంపీటీసీ పెద్దిరెడ్డి పట్టాభి రామయ్య,ఉప సర్పంచ్ యనమదల రాణి శ్రీనివాస్,షేక్ అన్సారి, తోట వెంకటేశ్వర్లు,గ్రామస్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గుంటూరు బైబిలు మిషన్ 88వ మహోత్సవములు



**రాజమహేంద్రవరం; జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** రెవ ప్రశాంత్ కుమార్ బైబిలు మిషన్ సెక్రట్రీ ఆద్వర్యంలో జేగురుపాడు స్థానిక బైబిలు మిషన్ సంఘకాపరి రెవ.మహిమరాజు, శాంత కుమారిలు గ్రామస్థులు నుండి సమాకూర్చిన బియ్యం కూరగాయలు సుమారు ఒకటి న్నర టన్నులు సేకరించి పంపించుట జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రామసర్పంచ్ యాదల సతీష్ చంద్రస్టాలిన్ జెండా ఊపి లారీని గుంటూరు పంపించినారు

## అధ్వాన్న స్థితిలో ఉన్న రాజమండ్రి సిటీ 14 వ వార్డ్

గోరక్షణ పేట రహదారి అధ్వాన్న స్థితి - వెంటనే పూర్తి చేయాలని మార్గాని భరత్ ఆధ్వర్యంలో నిరసన ...

సేవ్ రాజమండ్రి నినాదం తో ముందరకు వెళ్లేలా ఆలోచన - భరత్

వార్డ్ నాయకులు కార్యకర్తలతో సమావేశం...




**రాజమండ్రి సిటీ; జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** 14 వ వార్డ్ పర్యటన, గోరక్షణ పేట వద్ద అధ్వాన్న స్థితిలో ఉన్న రహదారి వద్ద నిరసన కార్యక్రమంలో వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి రాజమండ్రి మాజీ ఎంపీ మార్గాని భరత్... గోరక్షణ పేట వద్ద గల రహదారి అధ్వాన్న స్థితిలో ఉండి అటు ప్రయాణించే వారు పడుతున్న ఇబ్బందులు తెలుసుకుని నిరసన కార్యక్రమం చేపట్టిన భరత్... సిటీ పార్టీ శ్రేణులు, వార్డు నాయకులతో గోరక్షణ పేట వద్ద రహదారి పరిస్థితి చూసి తక్షణమే రహదారి పనులు పూర్తి చేయాలని కోరారు, రహదారి నిర్మాణం త్వరలో పూర్తి చేయాలని స్థానిక ప్రజలతో ఫ్లెక్సీ మీద సంతకాల సేకరణ చేపట్టిన భరత్... కూటమి ప్రభుత్వం హయాంలో యంత్రాంగం కూడా ప్రజల కష్టాలను, ఇబ్బందులను పట్టించుకోవడం లేదని దానికి నిలువెత్తు నిదర్శనం ఈ రోడ్ స్థితి, త్వరతిగతిన ఈ రహదారి పనులు పూర్తి చేయని పక్షంలో పార్టీ సభ్యులతో మరియు ప్రజలతో దీక్షకు పూనుకుంటామని భరత్ తెలిపారు... భవిష్యత్తులో సిటీ ప్రజల సమస్యలు మరి ఇబ్బందులు మీద సేవ్ రాజమండ్రి అన్న నినాదంతో ముందుకు వెళ్తామని, ప్రజా వ్యతిరేక కార్యక్రమంలో జగనన్న పార్టీ తరపున నేను నా పార్టీ శ్రేణులు ఎప్పుడూ ప్రజలకు అనునిత్యం తోడుగా ఉంటామని తెలిపారు..

## పశువుల పెంపకం దారులకు ఉచిత వైద్య శిబిరాలు



**( రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జ్: సిహెచ్ రాంబాబు. జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని గూడవల్లి గ్రామంలో ప్రభుత్వం ఉచిత పశువైద్య శిబిరాలు ద్వారా అందిస్తున్న సేవలను పశువుల పెంపకం దారులు సద్వినియోగం చేసుకోవాలని గూడవల్లి పశు వైద్యశాల అధికారిని బి జ్యోత్స్న అన్నారు. శనివారం మండలంలోని కనగాల గ్రామంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. శిబిరం ద్వారా నట్టల నివారణ మందును పంపిణీ చేశారు. గొర్రెలకు, మేకలకు టీకాలు వేయించారు . ఉచితంగా కృత్రిమ గర్భ ధార ఇంజక్షన్లు చేయించారు. పశువులకు కాలానికి అనుగుణంగా వచ్చే వ్యాధులను వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు రైతులకు ఆమె వివరించారు. ప్రభుత్వం ఉచితంగా నిర్వహిస్తున్న ఇటువంటి పశు వైద్య శిబిరాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని స్థానిక నాయకులు ఉయ్యూరు వెంకట శివ రామకృష్ణ అన్నారు. శిబిరంలో చైతన్య శంకర్ ,పశువైద్య సిబ్బంది, రైతులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## కావూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాలు

**అంగన్వాడి సూపర్వైజర్ డి స్వరూపారాణి**



**(రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జ్: సిహెచ్ రాంబాబు. జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** నేటి సమాజంలో బాలికలు అవగాహనతో విద్య నేర్చుకుంటూ , సత్ప్రవర్తనతో నడుచుకోవాలని అంగన్వాడి సూపర్వైజర్ డి స్వరూపారాణి అన్నారు. జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా మండలంలోని కావూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమాలకు పాఠశాల హెచ?ం విజయలక్ష్మి, వనజాక్షిలు అధ్యక్షత వహించారు. విద్యార్థినిలు చదువు పట్ల, సమాజంలో పరిస్థితులు పట్ల తల్లిదండ్రుల సూచనలు పాటిస్తూ సత్ప్రవర్తనతో నడుచుకోవాలని వారు సూచించారు. ముఖ్యంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని చదువుకు ఉపయోగకరంగా వినియోగించుకోవాలని అనవసర ,అనర్థాలకు దారి తీసే విధంగా వాటిని ఉపయోగించరాదని హెచ?ం విద్యార్థినులకు సూచించారు. అదేవిధంగా బాల్యవివాహాల పట్ల జరిగే అనర్థాల పై అవగాహన కలిగి ఉండాలని సంబంధిత పలు సూచనలను అంగన్వాడి సూపర్వైజర్ విద్యార్థులకు వివరించారు. బాల్య వివాహాలపై విద్యార్థినిలకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. ఫస్ట్ బహుమతి పి తిరుమలశ్రీ సెకండ్ బహుమతి డి కల్పన థరుడు బహుమతి యిషాని సాయి కి అందజేశారు అనంతరం స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినిలు వనజాక్షి ,గాయత్రి,రామ్మోహన్ రావు, రాధాకృష్ణ అంగనవాడి టీచర్లు శిరీష, వెంకటేశ్వరమ్మ, చైతన్య, ధానమ్మ ,నాగలక్ష్మి, నాగమణి ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిబిఎన్ రఫీ నీ సత్కరించి జ్ఞాపికను అందచేసిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి,

**డీ.ఎస్.పీ. ఫోండేషన్ సభ్యులు**



**చిలకలూరిపేట జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** మాజీమంత్రి శాసనసభ సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సారథ్యంలో ఎన్టీఆర్ వర్ధంతి నాడు ప్రారంభమైన జాతీయ స్థాయి ఎడ్ల బల ప్రదర్శన పోటీలు 6రోజుల పాటు అంగరంగ వైభవంగా కనులవిందుగా జాతరాలను తలపించేలా జరిగిన ఎడ్ల బల ప్రదర్శన పోటీలు తెలుగుదేశం పార్టీ భావి నాయకుడు నారా లోకేష్ జన్మదినోత్సవం నాడు గెలుపొందిన ఎడ్ల రైతులకు బహుమతుల ప్రదానోత్సవం తో పాటుగా ఈ కార్యక్రమానికి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ మన సంస్కృతి సంప్రదాయాలు కళ్ళకు కట్టినట్లుగా తెలియజేసే విధంగా సోషల్ మీడియా లో విస్తృతంగా ప్రచారం కల్పించిన ఐ టీడీపీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి షేక్ మహమ్మద్ రఫీ (సి.బి. ఎన్.రఫీ) కు ఐటిడిపి సభ్యులందరికీ ప్రత్తిపాటి పుల్లారావు,డి.ఎస్ పి. ఎన్.అర్. ఐ.జయరాం, ప్రతి పాటి ఫౌండేషన్ సభ్యులు, ఎడ్ల బల ప్రదర్శన నిర్వాహకులు తదితర ముఖ్య అతిథులు విచ్చేసిన చేతుల మీదుగా ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు

## దేవాలయ నూతన రాతి ముఖ మండపం నిర్మాణ శిలా పూజ



**గుంతకల్లు ప్రతినిధి కసాపురం సురేష్ జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** అనంతపురం జిల్లా గుంతకల్లు మండలం కసాపురం గ్రామంలో వెలసిన శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానం శ్రీమన్ చల్లా అంజన్ ప్రసాద్ హైదరాబాద్ వాస్తవులు దేవాలయ నూతన రాతి ముఖ మండపం నిర్మాణంలో భాగంగా శనివారం రోజున శిలా పూజ నిర్వహించడమైనది ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీ మేడిపల్లి విజయరాజు, దేవాలయ అనువంశిక ధర్మకర్త శ్రీమతి కే సుగుణమ్మ గారు, ప్రధాన అర్చకులు వేద పండితులు అధికారులు గ్రామ ప్రజలు భక్తాదులు ఈ పూజలో పాల్గొన్నారు

## ఆంధ్ర లాయర్స్ అసోసియేషన్ (ఆలా) ఉపాధ్యక్షులుగా సీనియర్ న్యాయవాది " ఉన్నవ నాగరాజు "



**రాజమహేంద్రవరం; జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** న్యాయవాదులు భద్రత – భవిష్యత్ కోసం అవిశ్రాంతంగా శ్రమిస్తున్న "ఆలా" సంస్థకు సీనియర్ న్యాయవాది ఏపి హై కోర్టు స్టేండింగ్ కౌన్సిల్ (ఎండోమెంట్స్) శ్రీ ఉన్నవ నాగరాజు వారిని " ఆలా " అధ్యక్షులు శ్రీ రాజారామ్ ఎమ్. వి.వారి ఆదేశాల మేరకు "ఆలా" ప్రధాన కార్యదర్శి మేడా శ్రీనివాస్ నియమించారు . శ్రీ రాజారామ్ గెలుపుకు న్యాయవాదులు అందరు కృషి చేసి న్యాయవాదుల భద్రతకు , భవిష్యత్ కు అండగా నిలవాలని శ్రీ ఉన్నవ నాగరాజు పేర్కొన్నారు . వరస సంఖ్య : 73 కు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి అత్యధిక మెజార్టీతో శ్రీ రాజారామ్ ను గెలిపించ గలరని శ్రీ నాగరాజు కోరారు .. ఈ మేరకు "ఆలా" ఉపాధ్యక్షులు గా నియమితులైన ఉన్నవ నాగరాజు గారికి ఆంధ్ర లాయర్స్ అసోసియేషన్ (ఆలా) సభ్యులు ప్రత్యేక అభినందనలు తెలిపారు . --మేడా శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి , ఆంధ్ర లాయర్స్ అసోసియేషన్ (ఆలా)

## స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి





**చిలకలూరిపేట జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలో వేంచేసియున్న శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం నందు మాఘమాస శుద్ధ పంచమి నుంచి మాఘమాస శుద్ధ ఏకాదశి వరకు ఆలయ అర్చకులు పూసులూరి వెంకట రామకృష్ణ ఆచార్యులు పర్యవేక్షణలో, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆర్యవైశ్య కళ్యాణ మందిర సంఘం కమిటీ ఆధ్వర్యంలో జరుగుచున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేడు నిర్వహించిన శేషవాహన సేవ గ్రామోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని, స్వామి వారి గ్రామోత్సవం ప్రారంభించిన అనంతరం ఆలయ కమిటీ వారు ఏర్పాటుచేసిన ప్రత్యేక పూజల్లో పాల్గొని, స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించిన మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని మున్సిపల్ కౌన్సిలర్లు,వివిధ హోదాలలో పార్టీ నాయకులు

## డ్రగ్స్ మరియు ఆల్కహాల్ గురించి అప్పర్ ప్రైమరీ స్కూల్ నందు అవగాహన కార్యక్రమం

**ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీ మార్టురి శ్రీరామ్ ప్రసాద్**



**( రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జ్: సిహెచ్ రాంబాబు. జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** ప్రజల ఆరోగ్య రక్షణే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మక0గా ప్రారంభించారు.అందులో భాగం గా ఈరోజు నగరం మండలంలోని అల్లపర్రు పంచాయితీ లో గల కట్టవ గ్రామంలో లోని అప్పర్ ప్రైమరీ స్కూల్ నందు సమావేశం ఏర్పాటు చేసి ప్రజలందరికి డ్రగ్స్ మరియు ఆల్కహాల్ గురించి అవగాహనా కల్పించారు.ఈ సందర్భంగా నగరం ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీ మార్టురి శ్రీ రామ్ ప్రసాద్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల యొక్క అక్రమ రవాణా మరియు దుర్వినియోగం ,వాటి వాడకం వలన కలిగే దుష్పరిణామాల గురించి వివరించారు మరియు డ్రగ్స్ యొక్క అమ్మకం ,కొనుగోలు,రవాణా గురించిన సమాచారం మీకు తెలిసిన యెడల కంట్రోల్ రూమ్ నెం.14405 కి కానీ , నగరం ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వారి నెం. 9490455599 కి కానీ తెలియపరచాలని అయన తెలిపారు.సమాచారం ఇచ్చినవారి వివరములు గోప్యంగా ఉశీచబడతాయని అయన తెలిపారు. అదే విదంగా ఆ గ్రామ వీఆర్వో ఎం వినూష, స్కూల్ హెడ్ మాస్టర్ రహ్మతుల్లా బేగ్ గారి సమక్షములో అందరి చేత డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడానికి అందరం మా వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశం లో మహిళా పోలీస్ హిమ బిందు, సచివాలయం సిబ్బంది, గ్రామ పెద్దలు,గ్రామస్తులు మరియు నగరం ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రసా బసాగా కొనసాగిన సర్వసభ్య సమావేశం

**రాజకీయాలకతీతంగా మండలాన్ని అభివృద్ధి చేద్దాం**

**ఎంపిటిసి పదవికి గుమ్మా యల్లయ్య రాజీనామా**





**యర్రగొండపాలెం జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** మార్కాపురం జిల్లా యర్రగొండపాలెం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దొంతా కిరణ్ గౌడ్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశానికి హాజరైన యర్రగొండపాలెం 2 టీడీపీ ఎంపిటిసి గుమ్మా యల్లయ్య ఎంపీడీవో బండారు శ్రీనివాసరావు వ్యవహారశైలిపై మండిపడ్డారు.ఎంపీటీసీ అనే గౌరవం కూడా ఇవ్వకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. పనుల విషయంలో ఓసిలకు చేస్తున్నారు బీసీలకు అన్యాయం చేస్తున్నారని కుల వివక్షత చూపిస్తున్నారని మండిపడ్డారు.ఆయన పదవికి రాజీనామా చేస్తున్నట్లు రాజీనామా పత్రం ఎంపీడీవోకి అందజేశారు. దీనితో సర్వసభ్య సమావేశం రసా బసాగా మారింది. సమావేశానికి హాజరైన కొందరు అధికారులు మాట్లాడారు.ఈ సందర్భంగా ఎంపీపీ దొంత కిరణ్ గౌడ్ మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా మండల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని చెప్పారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించడానికి, గ్రామ పంచాయతీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రజా ప్రతినిధులు కృషి చేయాలన్నారు. మండలాన్ని అన్నివిధాల అభివృద్ధి చేయడమే మనందరి లక్ష్యమన్నారు.ప్రజా ప్రతినిధులు తమ పదవీ కాలంలో గ్రామాల్లో చేసిన అభివృద్ధితోనే వారికి గుర్తింపు వస్తుందన్నారు. అలాగే ఈ సమావేశానికి కొందరు అధికారులు హాజరు కాకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు.ఇలా రెండోసారి జరగకుండా చూసుకోవాలని ఎంపీడీవోని కోరారు.యర్రగొండపాలెం ఎంపిటిసి 2 గుమ్మా యల్లయ్య ఎంపీటీసీ రాజీనామా పత్రాన్ని సీఈఓకు పంపిస్తానని యర్రగొండపాలెం ఎంపీడీఓ శ్రీనివాసరావు తెలిపారు.ఈ సమావేశంలో జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్,ఎంపీడీఓ బండారు శ్రీనివాసులు, విద్యుత్ శాఖ ఏఈ పిల్లి కిషోర్,ఉపాధిహామీ ఏపీఓలు శైలజ,నాగేశ్వరరావు, మండల విద్యాశాఖ అధికారులు ఆంజనేయులు,మల్లు నాయక్, ఉండల అరవింద్ ఇన్స్పెక్టర్ షేక్ సర్దార్ భాషా,పిఆర్ ఏఈ రవీంద్రారెడ్డి,హెచ? ఆదిరెడ్డి,ఏవో నీరజ సర్పంచ్లు అరుణాబాయి, సుజాత,పద్మ,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయం



**అభివృద్ధి అంటేనే కూటమి ప్రభుత్వం**

**టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు**



**యర్రగొండపాలెం జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** గత ఐదేళ్ల వైసీపీ అరాచక పాలనలో కుంటుపడిన అభివృద్ధిని తిరిగి పట్టాలెక్కించేందుకు టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ప్రభుత్వం కంకణం కట్టుకుంది. నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు సారథ్యంలో శనివారం యర్రగొండపాలెం మండలం అయ్యంబోట్లపల్లి గ్రామంలో 10 లక్షలతో నూతన సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన ఆయన శంకుస్థాపన చేశారు.గత ప్రభుత్వ నిర్లక్ష్యం కూటమి ప్రభుత్వ సంకల్పం ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రోడ్లు గుంతలమయంగా మారి,కనీస మౌలిక సదుపాయాలు లేక ప్రజలు నరకయాతన అనుభవించారు. పూర్తికాన్ని వెలుగొండ ప్రాజెక్టును జాతికింతం చేశానంటూ మాయమాటలు చెప్పే నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని చెప్పారు. పరిపాలన అంటే నారా చంద్రబాబు నాయుడుకి సాధ్యమని రాష్ట్ర ప్రజల శ్రేయస్ కోసం వారి అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పల్లెల ప్రగతిపై ప్రత్యేక దృష్టి సారించారు. అయ్యంబోట్లపల్లి గ్రామంలో అభివృద్ధికి అడుగులు రూ. 10లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు కొబ్బరికాయ కొట్టి ఎరిక్షన్ బాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల వెంగలరెడ్డి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం వచ్చిన కొద్ది రోజుల్లోనే అభివృద్ధి పనులు పరుగులు తీస్తుండటం శుభపరిణామమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు ,యర్రగొండపాలెం మండల టీడీపీ అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి, పట్టణాధ్యక్షుడు పెరుమళ్ళ మల్లికార్జున,మాజీ ఎంపీపీ,సర్పంచ్ మూడావత్ మంత్రు నాయక్ , సొసైటీ చైర్మన్ యాపర్తి వీరయ్య,వేగినాటి ఆత్మానంద శ్రీనివాస్,తోట మహేష్ నాయుడు,పాలడుగు వెంకట కోటయ్య,గోళ్ళ సుబ్బారావు,ప్రసాద్,చిదేళ్ల నాగేశ్వరరావు,నక్కా రాములు,తోట ఆనంద్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన కస్తూరిబా పాఠశాల విద్యార్థిని



**క్రిష్ణగిరి జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రంలోని క్రిష్ణగిరి కస్తూరిబా బాలికల గురుకుల పాఠశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న విశాలాక్షి అనే విద్యార్థిని అండర్ 19 రగ్బీ పోటీలో జాతీయస్థాయికి ఎంపికైదని ప్రిన్సిపాల్ చైతన్య స్రవంతి తెలిపారు. మండలంలోని మన్నెకుంట గ్రామానికి చెందిన మల్లికార్జున అనిత దంపతుల కుమార్తె విశాలాక్షి స్థానిక కస్తూర్బా పాఠశాలలో నుండి విద్యనభ్యసిస్తూ 2022వ సంవత్సరం నుండి పలు ఆటల పోటీల్లో పాల్గొని బహుమతులు సాధించింది. గత ఎడాది కర్నూలు నగరంలో జరిగిన రగ్బీ పోటీల్లో పాల్గొని 3వ స్థానంలో నిలచి జాతీయ పోటీలకు ఎంపికైన ప్రిన్సిపాల్ చైతన్య స్రవంతి తెలిపారు. ఈ నెల 27 వ తేది నుండి దేశ రాజధాని ఢిల్లీ లో జరిగే అండర్ 19 పోటీల్లో ఉత్తమ ప్రదర్శన కనపరిచి దేశానికి, రాష్ట్రానికి, గ్రామానికి, తల్లిదండ్రులకు,ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ప్రిన్సిపల్ తెలిపారు.

## మహిళలు,చిన్నపిల్లలపై జరుగు అసాం ఘిక కార్యకలాపాలపై అవగాహన సద స్సు.డీఎస్పీ.వెంకట్రామయ్య





**పత్తికొండ జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** మహిళలు చిన్నారులు పై జరుగుతున్నఅసాంఘిక కార్యకలాపాలపై అ వగాహన సదస్సు పట్టణంలోని కస్తూరి బా బాలికల వసతి గృహంలో పత్తికొండ డిఎస్పి.వెంకటరామయ్య ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలపై మ రియు చిన్నపిల్లలపై జరుగు అసాంఘిక కార్యక్రమాలు రోజు రోజుకు పెరిగి పోతు న్నాయని వాటిని చాక చక్యంగా ఎదు ర్కోవాలని బాలికలకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అర్బన్ సీఐ. జయన్న కస్తూరిబా గాంధీ పాఠశాల ప్రిన్సిపల్. పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది అర్బన్ ఎస? రాందాసు,మరియు పోలీస్ సి బ్బందితో అవగాహన సదస్సు నిర్వ హించారు

## దోస్త్ అడ్మిషన్స్ ప్రక్రియ ప్రచారం చేస్తున్న ఉపాధ్యాయులు



**కాగజ్ నగర్ జనవరి 24 (అఖండభూమి న్యూస్):** కొమురంభీం జిల్లా కాగజ్ నగర్ లోనిగవర్నమెంట్ డిగ్రీ కళాశాల కాగ జ్ నగర్ దోస్త్ అడ్మిషన్స్ ప్రక్రియ లో భాగంగా ముందస్తుగా ప్రచారం నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు. ఈ రోజు దోస్త్ ముందస్తు అడ్మిషన్ ప్రక్రియ లో భాగంగా గవర్నమెంట్ డిగ్రీ కళాశాల కాగ జ్ నగర్ ఉపాధ్యాయులు కళాశాల కోఆర్డినేటర్ దుర్గం జనార్ధన్ గారి ఆధ్వర్యంలో ఆసిఫాబాద్ పట్టణంలోని ట్రైబల్ వెల్ఫేర్ గర్ల్స్ జూనియర్ కళాశాల, సోషల్ వెల్ఫేర్ జూనియర్ కాలేజీ మరియు తెలంగాణ పి టి జి జూనియర్ కళాశాలలో అడ్మిషన్ల కొరకు ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు దత్తాత్రేయ, మహాలక్ష్మయ్య, అపూర్వ మరియు సానియా పాల్గొన్నారు.

## తిరుమలపూర్ లో గ్రామంలో ఘనంగా గ్రామసభ

**గ్రామ అభివృద్ధికి అందరూ సహకరించాలి**

**అభివృద్ధిలో అందరూ భాగస్వాములే**

**సర్పంచ్ బంగారి సంతోష వెంకటేష్**



**మహబూబ్ నగర్. జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** రాజాపూర్ మండలం తిరుమలపూర్ గ్రామంలో శనివారం సర్పంచ్ బంగారి సంతోష వెంకటేష్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కారం, అండర్ డ్రైనేజీ వ్యవస్థ, సిసి రోడ్ల నిర్మాణం, విద్యుత్ స్తంభాల ఏర్పాటుతో పాటు పారిశుద్ధ్యానికి మొదటి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం వార్డు సభ్యులు, గ్రామస్తులు ఐకమత్యంతో సహకరించాలని కోరారు.గ్రామ ప్రజలకు తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భరత్ కుమార్, డిప్యూటీ సర్పంచ్ రామచందర్, వార్డు సభ్యులు చుక్క మంజుల, యండి రహిమత్, దాచాని శ్రీనివాసరెడ్డి, కేతావత్ సంతోష్, గుడ్ల వెంకటమ్మ, కాకర్ల ప్రకాష్, గుర్రంకాడి చెన్నయ్య, గుడ్ల స్వరూప, కేతవత్ అరుణ, వివిధ పార్టీల నాయకులు, ఆశా వర్కర్లు, అంగన్?వాడీ సిబ్బంది, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ శ్రేణులు ముందుకు సాగాలి సుదర్శన్ రెడ్డి

**పురపాలక ఎన్నికల సన్నద్ధతపై నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క**



**ఆసిఫాబాద్ జనవరి 24 (అఖండభూమి న్యూస్):** కొమురంభీం జిల్లా, ఆసిఫాబాద్ రానున్న మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు సమిష్టిగా పనిచేయాలని మున్సిపల్ ఎన్నికల ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జి సుదర్శన్ రెడ్డి కుమురం భీం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కంది శ్రీనివాస రెడ్డి ప్రజాసేవాభవన్?లో పురపాలక ఎన్నికల సన్నద్ధతపై నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క, ఎమ్మెల్సీ దండే విట్టల్, ఆసిఫాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ అజ్మీరా శ్యాంనాయక్, మాజీ డీసీసీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వ ప్రసాద్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి వార్డులో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని, ప్రజా సమస్యలను ప్రధాన అజెండాగా తీసుకుని ఎన్నికల్లోకి వెళ్లాలని సూచించారు. మున్సిపల్ ఎన్నికల్లో గెలుపు సాధించేందుకు క్రమబద్ధమైన కార్యాచరణ, సమన్వయంతో కూడిన ప్రణాళిక అవసరమని పేర్కొన్నారు.అలాగే పార్టీ అభ్యర్థుల ఎంపిక, గెలుపు అవకాశాలు ఉన్న అభ్యర్థులను బరిలో దింపడం, స్థానిక నాయకుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవడం వంటి అంశాలపై కూడా సమావేశంలో విస్తృతంగా చర్చ జరిగింది.ఈ సమావేశంలో ఆసిఫాబాద్, కాగజ్?నగర్ మున్సిపాలిటీలకు చెందిన పలువురు సీనియర్ నేతలు పాల్గొని తమ సూచనలు, అభిప్రాయాలను వెల్లడించారు. పార్టీ విజయం కోసం అందరూ ఐక్యంగా పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు.

## సైన్స్ ఫెయిర్ తో సృజనాత్మకత, 'అరైవ్ అలైవ్'తో భద్రత

**ఫాతిమా విద్యాలయంలో పేరెంట్స్--టీచర్స్ మీటింగ్?లో విద్యార్థులు, తల్లిదండ్రులకు దిశానిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపిఎస్.**



**మహబూబ్ నగర్. జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** ఫాతిమా విద్యాలయం నందు పేరెంట్స్--టీచర్స్ మీటింగ్ మరియు సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ డి.జానకి ఐపిఎస్ విచ్చేయగా, విద్యాలయం తరఫున ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు, ప్రసంగాలను తిలకించి విద్యార్థులను అభినందించారు. సైన్స్ ఫెయిర్ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలను పరిశీలిస్తూ, వాటి గురించి విద్యార్థులను అడిగి తెలుసుకుని వారి ప్రతిభను ప్రశంసించారు. తదనంతరం పేరెంట్స్--టీచర్స్ మీటింగ్ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో పాఠశాలల్లో అధ్యాపకులు, ఇంట్లో తల్లిదండ్రులు సమానంగా కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. అధ్యాపకులు బోధించిన విషయాలను తల్లిదండ్రులు ఇంట్లో పిల్లలతో చర్చించి, వారి ప్రవర్తన, అభివృద్ధిని ఎప్పటికప్పుడు అధ్యాపకుల ద్వారా తెలుసుకుని, దానికి అనుగుణంగా పిల్లలను తీర్చిదిద్దాలని సూచించారు. సైన్స్ ఫెయిర్?లో విద్యార్థులు పాల్గొనడం వల్ల వారిలో సృజనాత్మకత, పరిశోధనా దృక్పథం పెరుగుతుందని, ఇలాంటి కార్యక్రమాల ద్వారానే రాబోయే తరానికి మంచి శాస్త్రవేత్తలు రూపుదిద్దుకుంటారని విద్యార్థులను ఉద్దేశించి జిల్లా ఎస్పీ ప్రోత్సాహకరంగా మాట్లాడారు. అనంతరం "అరైవ్ అలైవ్" కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. రోడ్డుపై ప్రయాణించే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్, సీట్?బెల్ట్ ధరించాలని సూచించారు. త్రిబుల్ రైడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, అధిక వేగంతో వాహనాలు నడపడం, రాంగ్ రూట్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర అలవాట్లు ప్రాణాలకు ముప్పుగా మారుతాయని హెచ్చరించారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా విలువైన ప్రాణాలు కోల్పోయే పరిస్థితికి దారితీస్తుందని విద్యార్థులకు అవగాహన కల్పించారు, అనంతరం రోడ్డు భద్రతకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేసి ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈవో లక్ష్మణ్ నాయక్, ఫాతిమా విద్యాలయ ప్రిన్సిపాల్ రాజమ్మ, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## హనుమాన్ గడ్డ తండా గ్రామపంచాయతీని అభివృద్ధి చేయడమే నా ముందున్న లక్ష్యం

**గ్రామ సర్పంచ్ విస్లావత్ మాణికమ్మ**



**కోయిలకొండ జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** కోయిలకొండ మండలం హనుమాన్ గడ్డ తండా గ్రామపంచాయతీని అభివృద్ధి చేయడమే నా ముందు నా లక్ష్యం అని గ్రామ సర్పంచ్ విస్లా వత్ మాణిక్యమ్మ తేల్చి చెప్పారు. శనివారం గ్రామపంచాయతీ నందు మొట్టమొదటిసారిగా గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ సభకు మాజీ ఎంపిటిసి మహేందర్ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై గ్రామ సభను ఉద్దేశించి మాట్లాడారు. నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి ఆశీస్సులతో గ్రామానికి అధిక నిధులు తెచ్చి గ్రామస్తులు అందరి సహకారంతో గ్రామపంచాయతీని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి జిల్లాలోని ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతానని ఆయన అన్నారు. పంచాయతీలో నీ ప్రజలంతా ఐక్యంగా ఉండి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఆయన సూచించారు. గ్రామ సభలో పలువురి సూచనలను తీసుకున్నారు. గ్రామపంచాయతీలో నిర్వహించిన తొలి గ్రామ సభకు గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రాజు నాయక్, అంగన్వాడి టీచర్లు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, గ్రామ పంచాయతీకి సంబంధించిన వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## దశదినకర్మ లో పాల్గొన్న మల్లేశం



**ఇబ్రహీంపట్నం జనవరి 24. (అఖండభూమి న్యూస్):** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని శేరిగూడకు చెందిన క్యామ బీరప్ప దశదిన కర్మలో భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం బిఆర?స్ పార్టీ ఇంచార్జి, కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు క్యామ మల్లేశం పాల్గొని బీరప్ప చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో బీరప్ప కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాలలో ప్రవేశాలకు ఆహ్వానం



**ఆలేరు జనవరి 24. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాలలో దరఖాస్తుల కోసం 2026, 27 విద్యా సంవత్సరానికి ఐదవ తరగతి, ఇంటర్ ప్రథమ సంవత్సరానికి అర్హులైన విద్యార్థుల నుండి దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఇంచార్జి ప్రిన్సిపల్ కవిత ఇంద్రపల్లి చెప్పారు. జనవరి 16 నుండి ఆన్లైన్ లో దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ, బైపీసీ గ్రూపులలో 40 చొప్పున మొత్తం 80 సీట్లు ఖాళీగా ఉన్నట్లు వివరించారు. పాఠశాలలో ఐదవ తరగతికి 80 సీట్లు ఖాళీగా ఉండగా బ్యాక్లాగ్ సీట్లు 6, 7, 8వ సంవత్సరానికి మైనార్టీ విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. యాదాద్రి భువనగిరి జిల్లా విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరింత సమాచారం కోసం 7995057988 నంబర్ను సంప్రదించాలని చెప్పారు.

## మున్సిపల్ ఎన్నికల సమరంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు సంచలన నిర్ణయం



**హైదరాబాద్ జనవరి 24. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో తెలంగాణ జాగృతి సంస్థకు సంబంధించిన నాయకులు, కార్యకర్తలు ఎన్నికల బరిలో నిలవడానికి ఒక ప్రత్యామ్నాయ మార్గాన్ని ఎంచుకున్నారు. ఇప్పటివరకు తెలంగాణ జాగృతికి ప్రత్యేక పార్టీ కామన్ సింబల్ కేటాయింపు జరగకపోవడంతో పోటీపై స్పష్టత లేకుండా ఉన్న పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే తెలంగాణ జాగృతి నాయకులు, కార్యకర్తల దృష్టిని భవిష్యత్తులో పెట్టుకుని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఆ నిర్ణయం ప్రకారం రానున్న మున్సిపల్ ఎన్నికలలో తెలంగాణ జాగృతి తరఫున పోటీ చేసే అభ్యర్థులు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కి చెందిన సింహం గుర్తుపై పోటీ చేయనున్నట్లు తెలిపింది. సంవత్సరాలుగా తెలంగాణ ఉద్యమంతో అనుబంధం కలిగి, జాగృతి వేదికపై పని చేస్తున్న కార్యకర్తలకు అవకాశాలు దక్కాలని ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు జాగృతి వర్గాలు తెలిపాయి. కామన్ సింబల్ లేకపోవడం వల్ల కార్యకర్తలు ఎన్నికల పోటీకి దూరమయ్యే పరిస్థితి రాకుండా చూడడమే ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా వారు చెప్పారు. ఈ నిర్ణయంతో మున్సిపల్ ఎన్నికల బరిలో వాద స్వరం కొనసాగుతుందని అన్నారు. స్థానిక ప్రజా సమస్యలపై పోరాటం మరింత బలంగా ఉంటుందని రాజకీయ వర్గాలు అనుకుంటున్నాయి. సింహం గుర్తు ద్వారా పోటీ చేయడం వల్ల ఉద్యమ ఆలోచనకు భంగం కలిగించదని, ఇది తాత్కాలిక ఏర్పాటుగా భావిస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం. మున్సిపల్ ఎన్నికలలో ఈ పరిణామం స్థానిక రాజకీయాల్లో ఎలాంటి ప్రభావం చూపుతుందో వేచి చూడాల్సిందే....

## నీల బాలయ్యను సన్మానించిన కాంగ్రెస్ శ్రేణులు



**రాజపేట జనవరి 24. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని నరసాపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుగా నీల బాలయ్య ను శనివారం నాడు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాలతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

## అఖండ హిందూ సేన ఆధ్వర్యంలో భోజనం ప్యాకెట్ల పంపిణీ



**భద్రాచలం,జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం,సారపాక గ్రామంలో ప్రాంతాలలో శనివారం అక్కడ హిందూ సేన ఆధ్వర్యంలో బిక్షాటన చేసుకునే సాధువులకు వికలాంగులకు అనాధలకు వృద్ధులకు శ్రీరాముని సేవలో భాగంగా స్వామి వారి భక్తుల సహాయంతో భోజనం ప్యాకెట్లను ఆయా ప్రాంతాలలో పంపిణీ చేయడం జరిగింది.ఇలాంటి అన్నదాన సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు అఖండ హిందూ సేన సభ్యులను,శ్రీరాముని భక్తులను పలువురు అభినందిస్తున్నారు.అంతేకాక మున్ముందు ఇలాంటి సేవ కార్యక్రమాలను కొనసాగిస్తూ అఖండ హిందూ సేన మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని కోరుకుంటున్నారు.హిందూ సేన సభ్యులు కలకాలం చల్లగా ఉండి సేవా కార్యక్రమాలను కొనసాగించాలని భక్తులు,ప్రజలు కోరుతున్నారు.వికలాంగులు,వృద్ధులు,అనాధలు,సాధువులమైన మమ్మల్ని గుర్తించి పట్టెడంత అన్నదానం చేసిన అఖండ హిందూ సేన చల్లగా ఉండాలని దీవిస్తూ సేన సభ్యులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.అన్నదాన కార్యక్రమంలో వెలిశెట్టి పిచ్చియ్య నాయుడు, డాక్టర్ గోవిందరెడ్డి వెలిశెట్టి రామారావు,అఖండ హిందూ సేన సభ్యులు,మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## సెక్యూరిటీ కౌన్సిల్ గుర్తింపు కార్డులను అందుకున్న శ్రీ భాషిత సుందర్-కాంతి గంగారెడ్డి

-తెలంగాణ డిజిపి శివధర్ రెడ్డి చేతుల మీదుగా..

-జిల్లాలో జరిగే నేరాలను అరికట్టాలి..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, శుక్రవారం నిజామాబాద్ లోని మెడికల్ కాలేజీ ఆడిటోరియంలో జరిగిన సెక్యూరిటీ కౌన్సిల్ ప్రారంభోత్సవానికి వచ్చిన తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ పోలీస్ శివధర్ రెడ్డి శ్రీ భాషిత పాఠశాల చైర్మన్ పొలపల్లి సుందర్, కాంతి స్కూల్ చైర్మన్ కాంతి గంగారెడ్డి లకు నిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్(ఎన్ ఎస్ సీ) లో సభ్యత్వం మరియు గుర్తింపు కార్డులను అందజేశారు. అనంతరం డిజిపి మాట్లాడుతూ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ లో భాగంగా జిల్లాలోని ప్రతిష్టకరమైన మేధావులు, విద్యావంతులు, వ్యాపారవేత్తలు, డాక్టర్లు, ఇంజనీర్లు మరియు సామాజిక వేత్తలను కలుపుకొని ఈ కౌన్సిల్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సభ్యులు పోలీసు యంత్రాంగం తో కలిసి జిల్లాలో జరిగే సైబర్ నేరాలు, మహిళలు-బాలికలపై జరుగుతున్న నేరాలు, ట్రాఫిక్ నియంత్రణ మరియు ప్రజలకు కలిగించే అసౌకర్యాలను అడ్డుకునేందుకు ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ కౌన్సిల్ ను స్థాపించబడిందని ఆయన తెలిపారు. కౌన్సిల్ లోని ప్రతి సభ్యుడు తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి, ఒక నవ సమాజానికి తోడ్పాటును అందించాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం కౌన్సిల్ సభ్యులందరితో ప్రమాణస్వీకారం చేయించి గుర్తింపు కార్డులను అందజేశారు. ఆర్మూర్ పట్టణం నుండి పోలీస్ ఉన్నతాధికారులు తామిద్దరిని నమ్మి ఇంతటి బృహత్ బాధ్యతలను అప్పగించినందుకు, వారి ఆశయాలకు అనుగుణంగా బాధ్యతలను నిర్వహిస్తామని శ్రీ భాషిత స్కూల్ సుందర్, కాంతి స్కూల్ గంగారెడ్డిలు హామీ ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు.

# పేద విద్యార్థుల ఐఐఐటీ కల నిజం చేసేందుకే ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

అర్హత పరీక్ష ద్వారా 150 మంది విద్యార్థుల ఎంపిక

నెల రోజుల పాటు రెసిడెన్షియల్ విధానంలో శిక్షణ




**మహబూబ్ నగర్. జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ ఆర్థిక పరిమితుల కారణంగా ఐఐటీ వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో ప్రవేశం పొందలేకపోతున్న ప్రతిభావంతులైన విద్యార్థులకు నాణ్యమైన శిక్షణ అందించాలనే లక్ష్యంతో, పూర్తిగా ఉచితంగా స్వంత నిధులతో నెల రోజుల పాటు మహబూబ్?నగర్ నగరంలోని బోయపల్లిలో ఉన్న ్ుజ భవనంలో రెసిడెన్షియల్ విధానంలో ప్రత్యేక శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తున్నట్లు మహబూబ్?నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మహబూబ్?నగర్ నగరంలోని బోయపల్లిలో ఉన్న ్ుజ భవనంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలు మరియు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో అపారమైన ప్రతిభ ఉన్నప్పటికీ సరైన మార్గనిర్దేశం, శిక్షణ లభించక అనేక మంది వెనుకబడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.600 కోట్లతో నిర్మించనున్న ఐఐటీ కళాశాల నిర్మాణానికి ఈ నెల 16వ తేదీన భూమిపూజ నిర్వహించి, ముందుగా రూ.200 కోట్లు మంజూరు చేసినట్లు ఆయన గుర్తు చేశారు. మన మహబూబ్?నగర్ జిల్లా లో ఉన్న ఐఐటి కళాశాల లో గత సంవత్సరం ఉమ్మడి మహబూబ్?నగర్ జిల్లా నుంచి ఐఐటీలో 5 శాతం మంది విద్యార్థులు కూడా అడ్మిషన్ పొందలేకపోయారని, కనీసం ఈ ఏడాది అయినా 15 నుంచి 20 శాతం మంది విద్యార్థులు ఐఐటీలో సీట్లు సాధించాలనే లక్ష్యంతో.మహబూబ్?నగర్ ఫస్ట్ మరియు వందేమాతరం ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించామని ఆయన తెలిపారు. ఉత్తర తెలంగాణ తో పోలిస్తే , మనం చాలా వెనకబడి ఉన్నామని, ఇప్పుడు మన మహబూబ్ నగర్ బిడ్డ ముఖ్యమంత్రి స్థానంలో ఉన్నారు కాబట్టి మనం కూడా ఎదగడానికి అవకాశం ఉందని ఆయన చెప్పారు. ఐఐటీ ఉన్న ప్రాంతానికి చెందిన విద్యార్థులే అధిక సంఖ్యలో అడ్మిషన్లు పొందాలనే ఉద్దేశంతో ఈ నెల 10వ తేదీన నగరంలోని మాడ్రన్ స్కూల్?లో మెరిట్ (అర్హత) పరీక్ష నిర్వహించామని చెప్పారు. ఈ పరీక్షకు మహబూబ్?నగర్ జిల్లా పరిధిలోని 17 మండలాల నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 750 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. వీరిలో మెరిట్ ఆధారంగా 150 మంది విద్యార్థులను ఎంపిక చేయగా, మహబూబ్?నగర్ నియోజకవర్గం నుంచి 75 మంది, జడ్చర్ల మరియు దేవరకద్ర నియోజకవర్గాల నుంచి మరో 75 మంది విద్యార్థులను ఎంపిక చేసినట్లు వెల్లడించారు. ఈ శిక్షణ నిమిత్తం చీూజ అనుమతులు తీసుకొని, జిల్లా విద్యాశాఖ అధికారులతో చర్చించి నెల రోజుల పాటు నాణ్యమైన శిక్షణ ఇవ్వాలని నిర్ణయించామని తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ఈ నెల 27వ తేదీ నుంచి అనుభవజ్ఞులైన అధ్యాపకుల బృందం ద్వారా ఐఐటీ ప్రవేశానికి అవసరమైన విధంగా లోతైన శిక్షణ అందించనున్నట్లు చెప్పారు. ఈ శిక్షణ పూర్తిగా రెసిడెన్షియల్ విధానంలో నిర్వహించబడుతుందని, వసతి, భోజనం, అధ్యయన వసతులు అన్నీ ఉచితంగానే కల్పిస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూడా ఐఐటీ వంటి సంస్థల్లో చదవగలరనే నమ్మకాన్ని కల్పించడమే తన లక్ష్యమని, ఒకసారి అవకాశం లభిస్తే వారు తమ ప్రతిభతో దేశస్థాయిలో రాణిస్తారని ఎమ్మెల్యే గారు అన్నారు. గత రెండేళ్లుగా విద్యావిధానంలో మార్పు తీసుకురావడానికి కృషి చేస్తున్నామని, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా దీనిపై చర్చ జరుగుతోందని తెలిపారు. పిల్లల భవిష్యత్తు కోసం పార్టీలకు అతీతంగా కలిసి పనిచేస్తున్నామని మహబూబ్?నగర్?ను ఎడ్యుకేషనల్ హబ్?గా తీర్చిదిద్దాలనే సంకల్పంతో పనిచేస్తున్నామని, ఇటీవల జరిగిన ముఖ్యమంత్రి సభ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఒక స్పష్టమైన సంకేతం ఇచ్చామని అన్నారు. గత పదేళ్లలో మహబూబ్?నగర్?లో విద్య కోసం తగిన నిధులు ఖర్చు చేయలేదని విమర్శించారు. అయితే గత రెండు సంవత్సరాలుగా ప్రతి కళాశాలకు నిధులు మంజూరు చేయించామని తెలిపారు. అందులో భాగంగా ఎంవిఎస్ డిగ్రీ కళాశాలకు రూ.30 కోట్లు, బాలుర జూనియర్ కళాశాల అదనపు తరగతి గదుల నిర్మాణానికి రూ.2 కోట్లు, ఒకేషనల్ జూనియర్ కళాశాల కోసం ఆధునిక క్యాంపస్, ఎంవిఎస్ బాలుర జూనియర్ కళాశాలకు రూ.7కోట్ల 95 లక్షలు, ఎన్టీఆర్ బాలికల జూనియర్ కళాశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి రూ.6 కోట్ల.86 లక్షలు మంజూరు చేయించామని వివరించారు. రాజకీయ నాయకులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే అద్భుతమైన ఫలితాలు సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ వలసల జిల్లాను చదువుల జిల్లాగా మార్చేందుకు కృషి చేస్తున్న ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అకాడమిక్ ప్రోగ్రాం తో పాటు ఐఐటీలో సీటు సాధించే విధంగా అధ్యాపకులు విద్యార్థులను తీర్చిదిద్దుతారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పర్సన్ ఇన్?చార్జి గోనెల శ్రీనివాసులు, మహబూబ్?నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, వందేమాతరం ఫౌండేషన్ కోఆర్డినేటర్ రవీందర్ రెడ్డి, సోము భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా బాలికల భద్రతపై అవగాహన కార్యక్రమం






మహబూబ్?నగర్ జిల్లా పోలీసు -- "ప్రజా భద్రత పోలీసు బాధ్యత"

జిల్లా ఎస్.పి. డి. జానకి, IPS ఆదేశాల మేరకు

**గండీడ్. జనవరి 24 అఖండ భూమి న్యూస్ :** మహ్మదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గండీడ్ మండలం కస్తూర్బా గాంధీ విద్యాలయంలో జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని బాలికల భద్రతపై సామాజిక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సురక్ష పోలీసు కళాబృందం, షీ టీం, ాాుఖ టీంల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మహ్మదాబాద్ ఎస్?ఐ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు చదువుపై సంపూర్ణ దృష్టి పెట్టి క్రమశిక్షణతో జీవిస్తేనే మంచి భవిష్యత్తు సాధ్యమవుతుందని అన్నారు. టీనేజ్ వయసులో అనవసర ఆకర్షణలు, మోహ వ్యామోహాలకు లోనై విలువైన జీవితాన్ని, బంగారు భవిష్యత్తును చేజేతులా నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. చదువుకోవాల్సిన వయసులో చదువుపైనే దృష్టి పెట్టాలని, బాల్య వివాహాల వల్ల బాలికల జీవితం దుర్భరంగా మారుతుందని తెలిపారు. అలాంటి ఘటనలు ఎక్కడైనా గమనిస్తే వెంటనే 1098 చైల్డ్ హెల్ప్?లైన్కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్, పోక్సో చట్టం--2012, సైబర్ భద్రతపై అవగాహన కల్పించారు. సోషల్ మీడియా ద్వారా అపరిచితుల ఫ్రెండ్ రిక్వెస్టులు, వీడియో కాల్స్, ఫోటోలు షేర్ చేయడంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ఆన్?లైన్ వేధింపులు లేదా బెదిరింపులు ఎదురైతే వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు తెలియజేయాలని సూచించారు. బాలికలు ఆత్మవిశ్వాసంతో మాట్లాడటం, అవసరమైన సందర్భాల్లో స్పష్టంగా "నో" అని చెప్పడం, ఒంటరిగా ఉన్నప్పుడు అనుమానాస్పద పరిస్థితుల్లో సహాయం కోరడం ఎంతో ముఖ్యమని తెలిపారు. మహిళలు, బాలికలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా డయల్ 100 లేదా షీ టీం నంబర్ 8712659365ను నిర్భయంగా సంప్రదించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గండీడ్ తహసీల్దార్ మల్లికార్జునరావు, ఎంపీడీవో మంజులత, ఎస్?ఐ సుజాత, విద్యాలయ ఎస్?ఓ శ్రీమతి శివలీల, ఉపాధ్యాయులు, విద్యార్థినులు, షీ టీం, ాాుఖ టీం సభ్యులు మరియు పోలీసు కళాబృందం సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మున్సిపల్ ఎన్నికలలో లబ్ధి కోసమే మున్సిపాలిటీ పరిధిలోని చేనేత కార్మికులకు రుణమాఫీ చెక్కుల పంపిణీ

మాటలే తప్ప చేతలు లేని ప్రజా ప్రభుత్వం....

చేనేత కార్మికులందరికీ వెంటనే రుణమాఫీ వర్తింప చేయాలి...

చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకట నర్సు డిమాండ్...



**మోత్కూర్ జనవరి 24. (అఖండభూమి న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా చేనేత కార్మికులందరికీ రుణ విముక్తి చేస్తామని దాదాపు 18 హామీ ఇచ్చి, ఇన్ని రోజులు కాదయాపన చేసిన ప్రభుత్వం, ప్రస్తుత మున్సిపల్ ఎన్నికలలో లబ్ధి కోసమే మున్సిపాలిటీ పరిధిలోని చేనేత కార్మికులకు చేనేత రుణ విముక్తి పథకం వర్తింప చేశారని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకట నర్సు ఆరోపించారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేనేత కార్మికులందరికీ చేనేత రుణమాఫీని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి స్వయంగా రాష్ట్రంలోని చేనేత కార్మికులందర్నీ రుణ విముక్తి చేస్తానని చెప్పడంతో పాటు 33 కోట్ల రూపాయల జీవో సైతం ఇస్తున్నట్లు సభ వేదిక నుండి దాదాపు 18 నెలల క్రితం ప్రకటించారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని అమలు చేయాలని అనేకసార్లు సంబంధిత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, చేనేత, జౌళి శాఖ కమిషనర్ను కలిసి చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో అనేకసార్లు వినతి పత్రాలు సమర్పించినప్పటికీ పరిష్కారం కాకపోవడంతో నవంబర్ 20న పెద్ద ఎత్తున చేనేత కార్మికులు కమిషనర్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమం నిర్వహించడంతో దిగివచ్చిన ప్రభుత్వం 33 కోట్ల రూపాయలను ఆర్థిక శాఖకు విడుదల చేసిందని తెలిపారు. తిరిగి కాలయాపన చేస్తున్నంతో భూదాన్ పోచంపల్లి మండల కేంద్రంలో చేనేత కార్మికులు నిరసన దీక్షలు చేయడంతో స్పందించిన ప్రభుత్వం మరో 16 కోట్ల 27 లక్షలకు విడుదల చేస్తూ, జీవోను విడుదల చేసిందని తెలిపారు. రుణ మాఫీ అమలు అవుతుందని కార్మికులు సంతోషంలో ఉన్న పరిస్థితులలో ఎన్నికల లబ్ధికోసం ప్రభుత్వం కేవలం మున్సిపాలిటీ పరిధిలోని కార్మికులకే రుణమాఫీ వర్తింపచేసి, చేతులు దులుపుకోవాలని చూడడం సమంజసం కాదని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం చేనేత కార్మికులందరికీ వెంటనే రుణమాఫీ వర్తింపచేయాలనే డిమాండ్ చేశారు. లేకుంటే చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు....

## డి పి ఓ చేతుల మీదుగా సర్పంచ్ లకు 5 రోజుల శిక్షణ ధ్రువపత్రాల పంపిణి.





**ఆసిఫాబాద్ జనవరి 24 (అఖండ భూమి న్యూస్):** కొమురంభీం జిల్లా ఆసిఫాబాద్ లో గత 5 రోజులుగా కొనసాగుతున్న సర్పంచ్ ల శిక్షణ తరగతులు నేటితో పూర్తి కాగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు 5 రోజులుగా శిక్షణ తరగతులు పూర్తి చేసుకున్న సర్పంచ్ లకు బిక్షపతి గౌడ్ డీపీఓ జిల్లా పంచాయతీ అధికారి కుమురం భీం ఆసిఫాబాద్ చేతులమీదుగా శిక్షణ దృవ పత్రములను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ డివిజనల్ పంచాయతీ అధికారి హరిప్రసాద్ ,కౌటాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి కోట ప్రసాద్ ,బెజ్జూర్ మండల పంచాయితీ అధికారి శ్రీనివాస్ ,వాంకిడి మండల పంచాయితీ అధికారి ప్రశాంత్ కుమార్,చింతలమానెపల్లి మండల పంచాయతీ రాజ్ అధికారి సుధాకర్ రెడ్డి,కౌటాల, కాగజ్ నగర్,బెజ్జూర్,దహేగాం మండల పంచాయతీ రాజ్ అధికారులు మరియు ఆయా మండలాల సర్పంచ్ లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నారాయణపేట అసెంబ్లీ ప్రధాన కార్యదర్శిగా అఖిల్ నాయక్



**కోయిలకొండ . జనవరి 24 .(అఖండ భూమి న్యూస్.):** నారాయణపేట కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శిగా అఖిల్ నాయక్ నుఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కాటి చరణ్ రెడ్డి, ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి, డిసిసి మాజీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి ఆశీర్వాదంతో పదవి రావడం జరిగిందని ఆయన తెలియజేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తున్నని ఆయన తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గ్రామ గ్రామాలలో ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తాననిఆయన హామీ ఇచ్చారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విద్యాసాగర్ గౌడ్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యపాల్ రెడ్డి, పి శేఖర్ కృషి వల్ల పదవి వరించినందుకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు, యువజన కాంగ్రెస్ నాయకులకు ,మండల కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## పేకాట స్థావరంపై సిసిఎస్ పోలీసుల దాడి

-9 మంది పేకాట రాయుళ్ల అరెస్ట్..

-54వేల నగదు,3 కార్లు, పది సెల్ ఫోన్లు స్వాధీనం..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి: 24 (అఖండ భూమి న్యూస్)** ఆర్మూర్, పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇస్సాపల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు సీసీఎస్ ఎసిపి మస్తాన్ అలీ సూచనల మేరకు ఇన్స్పెక్టర్ సాయినాథ్, గోవింద్ సిబ్బందితో కలిసి పేకాట స్థావరంపై దాడి చేయగా 9 మంది పేకాట రాయుళ్లను అరెస్టు చేసి వారి వద్ద నుండి 54 వేల 70 రూపాయల నగదు, పది సెల్ ఫోన్లు, మూడు కార్లను స్వాధీనం చేసుకొని తదుపరి చర్యల నిమిత్తం ఆర్మూర్ ఎస్హెచ? కు అప్పగించినట్లు సీసీఎస్ పి ఆర్ ఓ ఒక ప్రకటనలో తెలిపారు.